
సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14 వెల: ₹ 5.50
సంపుటి: 17 సంచిక: 82
గురువారం 13-6-2024
SIMULTANEOUSLY PRINTED AT KARIMNAGAR | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL


'ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు తరాలు ఎవరినీ క్షమించవు'



'సూపర్‌-8'కు భారత్‌
అమెరికాపై 7 వికెట్లతో విజయం. రాణించిన అర్ష్‌దీప్, సూర్య - 12లో




సంస్కరణలు కొనసాగుతాయ్‌
వికసిత్‌ భారత్‌ దిశగా అడుగులు వేస్తామన్న నిర్మలా సీతారామన్‌ - 13లో




నేడు ఇటలీకి మోదీ
జీ7 శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. ఇందుకు ఆతిథ్యమిస్తున్న ఇటలీకి గురువారం బయల్దేరనున్నారు.
- వివరాలు 6లో



ఒడిశా సీఎంగా మాఝీ ప్రమాణం
నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గిరిజన బీజేపీ నేత మోహన్‌చరణ్‌ మాఝీ బుధవారం ఒడిశా సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు.
- వివరాలు 6లో



వయనాడ్‌? రాయ్‌బరేలీ?...
వయనాడ్, రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానాల్లో ఏది వదులుకోవాలో తేల్చుకోలేకపోతున్నానని కాంగ్రెస్‌ అగ్రనేత రాహుల్‌ చెప్పారు.
- వివరాలు 6లో



స్పీకర్‌ ఎవరో?!
బీజేపీ గతంలో టీడీపీకి స్పీకర్‌ పోస్టు ఇచ్చి భంగపడిన నేపథ్యంలో... ఈ పదవిని మిత్ర పక్షాలకు ఇస్తుందా అనేది ఆసక్తి రేపుతోంది.
- వివరాలు 6లో


విద్యాశాఖ ఉన్నతాధికారులతో కలిసి టెట్‌ ఫలితాలను విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

టెట్‌లో పెరిగిన ఉత్తీర్ణత 14లో


నల్లగొండ మండలం కతాల్‌గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బుధవారం కేరింతలు కొడుతూ పరుగున వస్తున్న విద్యార్థులు

ప్రభుత్వ స్కూళ్లన్నీ ఇంగ్లిష్‌ మీడియంలోకి.. 14లో


డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బుధవారం పల్లెవెలుగు బస్సెక్కారు. ఖమ్మం పాతబస్టాండ్‌ నుంచి జగన్నాథపురం వరకు టికెట్‌ తీసుకుని ప్రయాణించారు

మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం 10లో

'టైమ్‌బౌండ్‌' ఒత్తిడే!

కాళేశ్వరం బరాజ్‌లను వేగంగా పూర్తి చేయాలని గత ప్రభుత్వం ఒత్తిడి చేసింది
జస్టిస్‌ పినాకి చంద్రఘోష్‌ కమిషన్‌కు తెలిపిన నిర్మాణ సంస్థలు



- బుధవారం బీఆర్‌కేఆర్‌ భవన్‌లో విచారణ జరిపిన కమిషన్‌
- నిర్మాణ సంస్థల ప్రతినిధులు, హైడ్రాలజీ, డిజైన్స్‌ విభాగాల ఇంజనీర్లు హాజరు
- డిజైన్ల తయారీ, మార్పులు, నీటి లభ్యత తదితర అంశాలపై ప్రశ్నించిన కమిషన్‌
- సమాధానాలన్నీ అఫిడవిట్‌ రూపంలో అందజేయాలని అందరికీ ఆదేశం
- నేడు నిపుణుల కమిటీ సభ్యులను ప్రశ్నించేందుకు ఏర్పాట్లు
- విజిలెన్స్, కాగ్‌ అధికారులను కూడా ప్రశ్నిస్తాం: జస్టిస్‌ చంద్రఘోష్‌

సాక్షి, హైదరాబాద్‌: కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌ల నిర్మాణ పనులను నిర్దీత గడువు (టైమ్‌ బౌండ్‌) లోగా పూర్తి చేయాలని గత బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం ఒత్తిడి చేసిందని జస్టిస్‌ పినాకి చంద్రఘోష్‌ నేతృత్వంలోని విచారణ కమిషన్‌కు బరాజ్‌ల నిర్మాణ సంస్థలు తెలిపాయి. పనులు సత్వరంగా పూర్తి చేయాలంటూ పరుగులు పెట్టించిందని పేర్కొన్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి బరాజ్‌లను అప్పగించామని వివరించాయి. ఈ అంశాలను నెలాఖరు లోగా అఫిడవిట్‌ రూపంలో సమర్పించాలని నిర్మాణ సంస్థలను జస్టిస్‌ పినాకి చంద్రఘోష్‌ ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌ల నిర్మాణంపై న్యాయవిచారణలో భాగంగా బుధవారం బీఆర్‌కేఆర్‌ భవన్‌లోని కార్యాలయంలో నిర్మాణ సంస్థల ఉన్నతాధికారులను ఆయన ప్రశ్నించారు. మేడిగడ్డ బరాజ్‌ నిర్మాణ సంస్థ 'ఎల్‌అండ్‌టీ' తరపున ఉపాధ్యక్షులు ఎంవీ కృష్ణరాజు, సురేశ్‌కుమార్, సీనియర్‌ డీజీఎం రంజీష్‌ చౌహాన్, అన్నారం బరాజ్‌ నిర్మాణ సంస్థ 'అఫ్కాన్స్‌–విజేత జేవీ' తరపున హైడ్రో ప్రాజెక్టుల విభాగాధిపతి కె.మల్లికార్జునరావు, జీఎం శేఖర్‌దాస్, సుందిళ్ల బరాజ్‌ నిర్మాణ సంస్థ 'నవయుగ' తరఫున డైరెక్టర్‌ రామేశ్‌ యెద్దూరి, ప్రాజెక్టు మేనేజర్‌ కె.ఈశ్వర్‌రావు, జీఎం సి.మాధవ్‌ తదితరులు కమిషన్‌ ఎదుట హాజరై సమాధానాలు ఇచ్చారు.

డిజైన్లు, హైడ్రాలజీ విభాగం ఇంజనీర్లు కూడా..
బరాజ్‌ల డిజైన్లను రూపొందించిన నీటిపారుదల శాఖలోని సెంట్రల్‌ డిజైన్స్‌ ఆర్గనైజేషన్‌ (సీడీఓ)లో పనిచేస్తున్న చీఫ్‌ ఇంజనీర్లు టి.శ్రీనివాస్, వి.మోహన్‌కుమార్‌ సహా మొత్తం 13 మంది

మిగతా 10వ పేజీలో ▶

నేడు నిపుణుల కమిటీ సభ్యుల విచారణ
జస్టిస్‌ పినాకి చంద్రఘోష్‌ కమిషన్‌ గురువారం నీటిపారుదల శాఖలోని హైడ్రాలజీ విభాగం ఇంజనీర్లతోపాటు కమిషన్‌కు సహకరించేందుకు ఏర్పాటైన నిపుణుల కమిటీ సభ్యులను విచారించనుంది. నిపుణుల కమిటీలో ఎన్‌ఐటీ వరంగల్‌ రిటైర్డ్‌ ప్రొఫెసర్‌ సీబీ కామేశ్వర్‌రావు, రిటైర్డ్‌ సీఈ కె.సత్యనారాయణ, ఎన్‌ఐటీ వరంగల్‌ ప్రొఫెసర్‌ ఎన్‌.రమణమూర్తి, ఉస్మానియా వర్సిటీ సివిల్‌ ఇంజనీరింగ్‌ విభాగం హెచ్‌ఓడీ పి.రాజశేఖర్, రాష్ట్ర నీటిపారుదల శాఖ ఈఎన్సీ (జనరల్‌) జి.అనిల్‌కుమార్‌ ఉన్నారు. నిపుణుల కమిటీ ఇప్పటికే బరాజ్‌లకు చేసిన తనిఖీ నివేదికను కమిషన్‌కు సమర్పించింది.


ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి. చిత్రంలో ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు, రఘునాథరెడ్డి, మోపిదేవి వెంకటరమణ, గొల్ల బాబూరావు, గురుమూర్తి, తనూజరాణి

యథేచ్ఛగా హింసాకాండ.. ఇదేమి రాజ్యం?
వైఎస్సార్‌ సీపీ ఎంపీల ధ్వజం.. ఏపీలో అరాచక శక్తుల స్వైర విహారం
ఆటవిక పాలనకు బాబు నాంది... ప్రమాణ స్వీకారానికి ముందే దాడులకు ఉసిగొల్పారు

ప్రమాదంలో ప్రజాస్వామ్యం.. కేంద్రం తక్షణం జోక్యం చేసుకోవాలి

రాష్ట్రపతి, ప్రధాని, హోంమంత్రి, ఎన్‌హెచ్‌ఆర్సీ కార్యాలయాలకు లిఖితపూర్వకంగా ఎంపీల ఫిర్యాదు 3లో

రాష్ట్రమంతటా విస్తరించిన నైరుతి
- వారం రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న సాధారణ వర్షాలు
- రెండు జిల్లాల్లో మినహా అంతటా వర్షపాతం నమోదు
- ఇప్పటి వరకు కురవాల్సిన సగటు 3.8 సెం.మీ.., కురిసింది 6 సెం.మీ.
- ఈ నెల మూడో వారం నుంచి భారీ వర్షాలు

10లో

3 నెలల్లో లక్ష దరఖాస్తులు

ధరణి పోర్టల్‌కు అర్జీల వెల్లువ
- కాంగ్రెస్‌ అధికారంలోకి రాకముందు పెండింగ్‌లో 2.45 లక్షల దరఖాస్తులు
- మార్చిలో స్పెషల్‌ డ్రైవ్‌ పేరుతో 1.5 లక్షల అర్జీలకు పరిష్కారం
- లోక్‌సభ ఎన్నికల కోడ్‌ రావడంతో ఆగిపోయిన డ్రైవ్‌
- అప్పట్నుంచి ఇప్పటివరకు మరో లక్ష దరఖాస్తులు
- వీటిపై సమీక్షకు రేపు కలెక్టర్లతో సీసీఎల్‌ఏ వీడియో కాన్ఫరెన్స్‌



సాక్షి, హైదరాబాద్‌: తమ భూమికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధరణి పోర్టల్‌కు కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు వస్తున్నాయి. గత మూడు నెలల్లోనే లక్ష దరఖాస్తులు అందాయి. గతంలో పెండింగ్‌లో ఉన్న 2.45 లక్షల దరఖాస్తులను పరిష్కరించేందుకు ఈ ఏడాది మార్చిలో ప్రభుత్వం స్పెషల్‌ డ్రైవ్‌ నిర్వహించి లక్షల సంఖ్యలో దరఖాస్తులు పరిష్కరించినా, మళ్లీ ధరణి పోర్టల్‌లో దరఖాస్తుల సంఖ్య మొత్తం 2 లక్షలకు చేరినట్టు తెలుస్తోంది. ఈ ఏడాది మార్చి మూడో వారంలో ఎన్నికల కోడ్‌ అడ్డంకితో డ్రైవ్‌ ఆగిపోయినప్పటి నుంచి ఇటీవలి వరకు కొత్తగా లక్ష దరఖాస్తులు వచ్చాయని సమాచారం. ఈ నేపథ్యంలో ధరణి దరఖాస్తుల పరిష్కారం కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం భూపరిపాలన ప్రధాన కమిషనర్‌ (సీసీఎల్‌ఏ) నవీన్‌ మిత్తల్‌ వీడియో కాన్ఫరెన్స్‌ నిర్వహిస్తున్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ పురోగతిని పరిశీలించడంతో పాటు ఈ దరఖాస్తుల పరిష్కారం కోసం తహసీల్దార్లు, ఆర్డీవోలు, కలెక్టర్లకు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వం స్పష్టమైన

మిగతా 10వ పేజీలో ▶

న్యూస్‌రీల్‌

పత్తికి గరిష్ట ధర రూ.7,200

ఈ సీజన్‌లో పత్తి దిగుబడి వచ్చే నవంబర్‌–ఫిబ్రవరి మధ్య గరిష్టంగా క్వింటాకు రూ.7,200 వరకు ధర వస్తుందని వ్యవసాయ వర్సిటీ ప్రకటించింది. కనిష్టంగా రూ. 6,600 ఉంటుంది. వరి సాధారణ రకానికి నవంబర్‌–డిసెంబర్‌ మధ్య కాలంలో రూ. 2,203 నుంచి రూ. 2,350 ధర పలుకుతుంది.
- వివరాలు 5లో

పైనొక రైలు... కిందొక రైలు!

'పైన రైలు.. కింద రైలు'... ఇలాంటి బ్రిడ్జిల నిర్మాణంపై రైల్వేశాఖ దృష్టి సారించింది. సికింద్రాబాద్‌–కాజీపేట మార్గంలో పగిడిపల్లి స్టేషన్‌ సమీపంలో ఈ తరహా బ్రిడ్జి నిర్మించాలని నిర్ణయించింది.
- వివరాలు 14లో

'దోస్త్‌' రిపోర్టింగ్‌ గడువు పెంపు

సాక్షి, హైదరాబాద్‌: డిగ్రీలో ప్రవేశానికి దోస్త్‌ ద్వారా చేపట్టిన తొలి దశ సీట్లకు సెల్ఫ్‌ రిపోర్టు చేసే తేదీని ఈ నెల 12 నుంచి 15 వరకూ పొడిగించినట్టు ఉన్నత విద్యా మండలి ఓ ప్రకటనలో తెలిపింది. ఫేజ్‌–2 రిజిస్ట్రేషన్ల గడువును ఈ నెల 13 నుంచి 15కు, వెబ్‌ ఆప్షన్ల గడువును 14 నుంచి 15వ తేదీకి పొడిగించినట్టు వెల్లడించింది.

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Venkob CHICKEN
సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹ 70	ఫారం దగ్గర లైవ్ బర్డ్	133	బ్రాయిలర్ స్కిన్‌తో	225
	రిటైల్ లైవ్ బర్డ్	155	స్కిన్‌లెస్	256

Conditions Apply





కువైట్‌లో ఆరు అంతస్తుల భవనంలో భారీ అగ్నిప్రమాదం
49 మంది మృత్యువాత
- మృతుల్లో 42 మంది భారతీయులే!
- మరో 50 మందికి గాయాలు
- పనికోసం వచ్చి అగ్నికి ఆహుతి
- ఒకే భవనంలో 200 మందికిపైగా కార్మికుల నివాసం
- వారి వసతి కోసం భవనాన్ని అద్దెకు తీసుకున్న ఎన్‌బీటీసీ గ్రూప్‌
- బాధిత కుటుంబాలకు సానుభూతి ప్రకటించిన ప్రధాని మోదీ

6లో

కువైట్‌ మాంగాఫ్‌ ప్రాంతంలోని ఆరు అంతస్తుల భవనంలో చెలరేగుతున్న మంటలు

కొలువుదీరిన కొత్త మంత్రివర్గం
ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు
ఉదయం 11.33 గంటలకు ప్రమాణ స్వీకారం చేయించిన గవర్నర్‌ అబ్దుల్‌ నజీర్‌

మంత్రులుగా ప్రమాణం చేసిన పవన్‌ కల్యాణ్, లోకేశ్‌... మరో 22 మంది...

హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్‌ షా సహా పలువురు కేంద్ర మంత్రులు

చిరంజీవి, రజనీకాంత్‌ సహా పలువురు సినీ ప్రముఖులు హాజరు




ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, మంత్రిగా పవన్‌కల్యాణ్‌తో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న గవర్నర్‌ నజీర్‌. చిత్రంలో ప్రధాని మోదీ

సాక్షి, అమరావతి: ఏపీలో నూతన మంత్రివర్గం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, మంత్రులుగా మరో 24 మంది బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. గన్నవరం ఐటీ పార్కు వద్ద కేసరపల్లిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ముందుగా చంద్రబాబు సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం పవన్‌ కల్యాణ్, నారా లోకేశ్‌ సహా టీడీపీ, జనసేన, బీజేపీలకు చెందిన 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, పలువురు కేంద్రమంత్రులు, రజనీకాంత్, చిరంజీవి సహా పలువురు సినీ స్టార్లు, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రధాన వేదికపై

మిగతా 3వ పేజీలో ▶

సీనియర్లకు నిరాశే
గంటా, కళా, అయ్యన్న, గోరంట్ల, జ్యోతులకు మంత్రివర్గంలో దక్కని చోటు 3లో



అక్టోబర్‌ 21 నుంచి గ్రూప్‌-1 మెయిన్స్‌
షెడ్యూల్‌ ప్రకటించిన తెలంగాణ పబ్లిక్‌ సర్వీస్‌ కమిషన్‌
- వరుసగా వారం రోజుల పాటు హైదరాబాద్‌లో పరీక్షల నిర్వహణ
- ఒక్కో పరీక్షకు సమయం 3 గంటలు, మార్కులు 150
- ఒక్క పరీక్షకు గైర్హాజరైనా వెంటనే అనర్హత

సాక్షి, హైదరాబాద్‌: రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో 563 గ్రూప్‌–1 ఉద్యోగాల భర్తీకి సంబంధించి మెయిన్స్‌ పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ పబ్లిక్‌ సర్వీస్‌ కమిషన్‌ (టీజీపీఎస్సీ) ప్రకటించింది. అక్టోబర్‌ 21 నుంచి 27 వరకు వరుసగా పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఏడు పరీక్షలు వరుసగా హైదరాబాద్‌లో హెచ్‌ఎండీఏ పరిధిలో జరగనున్నాయి. ప్రతీ పరీక్షకు 3 గంటల సమయం ఉంటుందని, గరిష్ట మార్కులు 150 అని కమిషన్‌ వెల్లడించింది. జనరల్‌ ఇంగ్లిష్‌ పరీక్ష ప్రశ్నపత్రం మినహా మిగతావన్నీ ఇంగ్లిష్, తెలుగు, ఉర్దూ భాషల్లో ఉంటాయి. అభ్యర్థి ఇష్టానుసారంగా భాషను ఎంచుకుని జవాబులు రాయొచ్చు. కన్వెన్షనల్, డిస్క్రిప్టివ్

మిగతా 10వ పేజీలో ▶


45 YEARS OF EXCELLENCE
SRAMAYEVA JAYATHE
NARAYANA
EDUCATIONAL INSTITUTIONS
IIT-JEE అయినా, NEET అయినా, పోటీపరీక్ష ఏదైనా...
టాప్ ర్యాంకుల సర్వాంతర్యామి నారాయణ
JEE-ADV. 2024
Narayana Student Class 8th - 12th
AIR 3rd
BHOGALAPALLI SANDESH
HT No: 246136003
6th AIR
RAJDEEP MISHRA (DLP)
HT No: 241016176
Narayana Student Class 6th - 12th
AIR 11th
MATCHA BALAADITYA
HT No: 245005057
AIR 12th
RAGHAV SHARMA (DLP)
HT No: 242053073
AIR 16th
BISMIT SAHOO (DLP)
HT No: 242072080
Narayana Student Class 11th - 12th
AIR 17th
ARYAN PRAKASH
HT No: 241104226
Narayana Student Class 11th - 12th
AIR 20th
AMOGH AGRAWAL
HT No: 241050091
Below 20 All India Open Category Ranks 7 Ranks
Below 100 All India Open Category Ranks 31 Ranks
Below 500 All India Open Category Ranks 96 Ranks
Below 1000 All India Open Category Ranks 179 Ranks
Below 100 All India Category Ranks 127 Ranks
Below 1000 All India Category Ranks 873 Ranks
Total Selections 3816+
NEET-2024
NEET లో ఏకంగా 9 ఆలిండియా ఫస్ట్ ర్యాంకులు నారాయణ కైవసం !
720/720 Marks
1st AIR
SAM SHREYAS JOSEPH
App No.: 240410631844
720/720 Marks
1st AIR
K SANDEEP CHOWDARY
App No.: 240410223438
720/720 Marks
1st AIR
SHASHANK SHARMA
App No.: 240410226887
720/720 Marks
1st AIR DLP
ADITYA KUMAR PANDA
App No.: 240410186525
720/720 Marks
1st AIR DLP
RISHABH SHAH
App No.: 240411165956
720/720 Marks
1st AIR DLP
ISHA KOTHARI
App No.: 240410220941
720/720 Marks
1st AIR DLP
PRACHITA
App No.: 240410135119
720/720 Marks
1st AIR DLP
DARSH PAGHDAR
App No.: 240410987668
720/720 Marks
1st AIR DLP
KRISHNAMURTI P S
App No.: 240410572378
TELANGANA: IIT-JEE & NEET LONG TERM BRANCHES
HYDERABAD: MADHAPUR-THANDA (IIT: RES-BOYS) Ph: 9000202934, MADHAPUR - AYYAPPA SOCIETY (IIT: RES-GIRLS) Ph: 8179885599, PATI (IIT: RES-BOYS) Ph: 9912346860, MADHAPUR - AYYAPPA SOCIETY (NEET: RES-BOYS) Ph: 9912341118, MADHAPUR - AYYAPPA SOCIETY (NEET: RES-GIRLS) Ph: 9908459118, PATI (NEET: RES GIRLS) Ph: 8179902540, BANDLAGUDA (NEET: RES-GIRLS) Ph: 9912343880, KOTHAPET (NEET: RES-BOYS) Ph: 8179880537, NARAYANAGUDA (NEET: CO-ED) Ph: 9177044720, DILSUKHNAGAR (NEET: CO-ED) Ph: 9912396620, KUKATPALLY (NEET: CO-ED) Ph: 9912345077, SR NAGAR (NEET: CO-ED) Ph: 8179880514, TARNAKA (NEET: CO-ED) Ph: 7337336277, KARIMNAGAR: (NEET: CO-ED) Ph: 8179881182, KHAMMAM: (NEET: CO-ED) Ph: 8179880063, NIZAMABAD: (NEET: CO-ED) Ph: 8179984056, WARANGAL: (NEET: CO-ED) Ph: 9951793902.
Scan QR For Admissions
Trust Narayana to fulfil your IIT-JEE / NEET dreams, as #YourDreamsAreOurDreams
Toll Free: 1800 102 3344 | SUBSCRIBE /TheNarayanaGroup | www.narayanagroup.com

సీనియర్లకు నిరాశే

గంటా, కళా, అయ్యన్న, గోరంట్ల, జ్యోతులకు మంత్రివర్గంలో దక్కని చోటు

ప్రత్తిపాటి, సోమిరెడ్డి, కోట్ల, పరిటాలకు నో చాన్స్

- జూనియర్లు, కొత్త వారి వైపు మొగ్గుచూపిన చంద్రబాబు
- 24 మందిలో తొలిసారి మంత్రులుగా 17 మంది

సాక్షి, అమరావతి: తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతలకు చంద్రబాబు తీవ్ర నిరాశ కలిగించారు. రాష్ట్ర మంత్రివర్గంలో సీనియర్ నాయకులను కాదని కొత్త వారికి చోటు కల్పించారు. తొలి నుంచి పార్టీ కోసం పని చేసిన వారు, గతంలో మంత్రులుగా పని చేసి, పార్టీలో, జిల్లాల్లో కీలకంగా ఉన్న వారికి కాకుండా కొత్త వారికి అవకాశం ఇవ్వడంపై ఆ పార్టీలో పెద్ద చర్చే జరుగుతోంది. 24 మంది మంత్రుల్లో 17 మంది తొలిసారిగా మంత్రి పదవులు చేపడుతున్నారు. 2014–2019 మధ్య కాలంలో మంత్రులుగా పనిచేసి ఇప్పుడు గెలిచిన వారికీ అవకాశం ఇవ్వలేదు. అప్పట్లో మంత్రులుగా పనిచేసిన వారిలో అచ్చెన్నాయుడు, నారాయణ, లోకేశ్‌కు మాత్రమే మళ్లీ మంత్రి పదవులు వచ్చాయి. మిగతా వారికి పదవులు దక్కలేదు.

గంటా, అయ్యన్నకు దక్కని పదవులు

ఉమ్మడి విశాఖ జిల్లాలో సూపర్ సీనియర్లయిన అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు, బండారు సత్యన్నారాయణమూర్తిని పక్కనపెట్టి జూనియర్ అయిన వంగలపూడి అనితకు మంత్రి పదవి ఇచ్చారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో కళా వెంకట్రావు, అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజును కాదని తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన కొండపల్లి శ్రీనివాస్, మరోనేత సంధ్యారాణిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. శ్రీకాకుళం జిల్లాలో అచ్చెన్నాయుడికి మాత్రమే మంత్రి పదవి దక్కగా కూన రవికుమార్, కొండ్రు మురళీమోహన్‌లకు మొండిచేయి చూపారు.

తూర్పులో జనసేనకు ప్రాధాన్యం

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో జనసేనకు ప్రాధాన్యత లభించింది. ఆ జిల్లా నుంచి జనసేన తరఫున పవన్ కళ్యాణ్, కందుల దుర్గేష్ మంత్రులయ్యారు. టీడీపీ తరఫున తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన వాసంశెట్టి సుభాష్‌కి అనూహ్యంగా మంత్రి పదవి లభించింది. ఈ జిల్లాకే చెందిన సీనియర్లు జ్యోతుల నెహ్రూ, నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్యచౌదరిలకు మంత్రి పదవులు ఇవ్వకపోవడంపై టీడీపీలోనే ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ముందుగా అనుకున్నట్లుగానే నిమ్మల రామానాయుడికి కేబినెట్ బెర్త్ దక్కింది. ఈ జిల్లాలో సీనియర్ నేతలు చింతమనేని ప్రభాకర్, పితాని సత్యనారాయణ, రఘురామకృష్ణరాజుకు నిరాశే ఎదురైంది.

ఎన్నికలకు ముందు పార్టీలోకొచ్చి...

ఉమ్మడి కృష్ణా జిల్లాలో గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, శ్రీరాం తాతయ్య వంటి వారి కి కాకుండా ఎన్నికలకు ముందు టీడీపీలో చేరి నూజివీడు నుంచి గెలిచిన కె.పార్థసారథికి మంత్రి పదవి ఇవ్వడం గమనార్హం. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రత్తిపాటి పుల్లారావు, యరపతినేని శ్రీనివాసరావు, ధూళిపాళ్ల నరేంద్ర, కన్నా లక్ష్మీనారాయణ, నక్కా ఆనంద్‌బాబుకు నిరాశ తప్పలేదు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఏలూరి సాంబశివరావు, నెల్లూరు జిల్లాలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికీ అవకాశం రాలేదు.

సీమలో సీనియర్లకు మొండిచేయి

చిత్తూరు జిల్లా నుంచి ఒక్కరిక్కూడా మంత్రి పదవి దక్కలేదు. దీంతో ఈ జిల్లాకు చెందిన అమర్‌నాథ్ రెడ్డి, పులివర్తి నాని నిరాశకు లోనయ్యారు. కడప జిల్లా నుంచి రెడ్డప్పగారి మాధవి, వరదరాజుల రెడ్డి మంత్రి పదవులు ఆశించగా, మండిపల్లి రామప్రసాద్‌రెడ్డికి పదవి ఇచ్చారు. కర్నూలు జిల్లా నుంచి సీనియర్ నాయకుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డికి మొండిచేయి చూపారు. అనంతపురం జిల్లాలో పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులును పరిగణనలోకి తీసుకోకుండా కొత్తగా వచ్చిన సవితకు మంత్రి పదవి ఇచ్చారు.

సుజనా చౌదరికి ఎదురు దెబ్బ

చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు సుజనా చౌదరికి మంత్రివర్గంలో చోటు దక్కకపోవడం విశేషం. బీజేపీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన ఆయనకు మంత్రి పదవి ఖాయమని అందరూ భావించారు. గతంలో చంద్రబాబు కోటరీలో కీలక నేతగా ఉండి, కేంద్ర మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న ఆయన్ని చంద్రబాబు కాదనలేరనే చర్చ జరిగింది. కానీ బీజేపీలోని ప్రధానవర్గం, టీడీపీలోని మరోవర్గం ఆయన్ని వ్యతిరేకించడంతో మంత్రి పదవి దక్కలేదు.

ఉత్తరాంధ్రకు తగ్గిన ప్రాధాన్యం

మంత్రి పదవుల్లో ఉత్తరాంధ్రకు సరైన ప్రాధాన్యం లభించలేదనే అభిప్రాయం ఉంది. ఉత్తరాంధ్రలోని మూడు ఉమ్మడి జిల్లాలకు నాలుగు పదవులే దక్కాయి. ఆర్థిక రాజధానిగా భావించే విశాఖ జిల్లాకు ఒకే మంత్రి పదవి ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లాలోనూ ఒక్కరికే అవకాశం రాగా, విజయనగరం జిల్లాలో మాత్రం ఇద్దరికి అవకాశం లభించింది. ఉమ్మడి తూర్పు గోదావరి, గుంటూరు, కర్నూలు, అనంతపురం జిల్లాలకు మూడు చొప్పున మంత్రి పదవులు లభించాయి. విజయనగరం, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు రెండేసి చొప్పున పదవులు ఇచ్చారు.

జనసేనకు మూడే

జనసేన తరఫున నలుగురైదుగురికి మంత్రి పదవులు లభిస్తాయని ఆ పార్టీ నేతలు ఆశించారు. కానీ మూడు మాత్రమే దక్కాయి.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సగం కూడా దక్కలేదు

- వైఎస్ జగన్ మంత్రివర్గంలో వారికి 17 మంత్రి పదవులు
- బాబు కేబినెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 12 మంత్రి పదవులే
- సొంత సామాజిక వర్గానికే బాబు ప్రాధాన్యం.. రెడ్డి వర్గానికి నిరాశే..
- కమ్మకు 5, కాపులకు 4, రెడ్డి వర్గానికి కేవలం మూడే

మరిన్ని వివరాలకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి



మెగాస్టార్ చిరంజీవి, మంత్రి పవన్‌కళ్యాణ్‌తో కలిసి ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ

కొలువుదీరిన కొత్త మంత్రివర్గం

▶ మొదటి పేజీ తరువాయి

ప్రధాని మోదీ, గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు, చంద్రబాబు దంపతులు ఆసీనులయ్యారు. వేదికకు ఎడమ వైపు కేంద్ర మంత్రులు, రాజకీయ, సినీ ప్రముఖులు కూర్చోగా, కుడివైపు ప్రమాణస్వీకారం చేసిన మంత్రులు కూర్చున్నారు. చంద్రబాబుతో ఉదయం 11.33 గంటలకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించారు. అనంతరం చంద్రబాబును వేదికపైనే ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆలింగనం చేసుకుని అభినందనలు తెలిపారు. ఆ తర్వాత కేంద్ర మంత్రులు, సినీ ప్రముఖుల వద్దకెళ్లి చంద్రబాబు నమస్కారం చేశారు. చంద్రబాబు తర్వాత జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ప్రమాణం చేశారు. అనంతరం పవన్ ప్రధాని, చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలపడంతోపాటు తన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవికి పాదాభివందనం చేశారు. ఆ తర్వాత వరుసగా నారా లోకేశ్, కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, పొంగూరు నారాయణ, వంగలపూడి అనిత, సత్యకుమార్, నిమ్మల రామానాయుడు, ఎన్ఎండీ ఫరూక్, ఆనం రామనారాయణరెడ్డి, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, డి.బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, గుమ్మడి సంధ్యారాణి, బీసీ జనార్దన్‌రెడ్డి, టీజీ భరత్, ఎస్ సవిత, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి మంత్రులుగా ప్రమాణం చేశారు. చంద్రబాబు సహా 24 మంది దైవ సాక్షిగా ప్రమాణం చేయగా, ఎన్ఎండీ ఫరూక్ అల్లా సాక్షిగా ప్రమాణం చేశారు.

ప్రమాణ స్వీకారం చేసేటప్పుడు పదాలను ఉచ్చరించడంలో ముగ్గురు మంత్రులు తడబడ్డారు. వాసంశెట్టి సుభాష్ తడబాటుకు లోనై కొన్ని పదాలు పలకలేకపోయారు. కొండపల్లి శ్రీనివాస్, బీసీ జనార్ధన్‌రెడ్డి కూడా తడబాటుకు లోనయ్యారు. ప్రమాణస్వీకారం తర్వాత చంద్రబాబు మంత్రివర్గ సభ్యులతో ప్రధాని మోదీ గ్రూప్ ఫొటో దిగారు. ఆ తర్వాత చంద్రబాబు ఆయన్ను ప్రత్యేకంగా సన్మానించి వేంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు. అనంతరం పవన్ కళ్యాణ్ వేదికపై తన సోదరుడు ఉన్నారని చెప్పగా ప్రధాని మోదీ చిరంజీవి వద్దకు షేక్ హ్యాండ్ ఇచ్చి పలకరించారు. మోదీ, చిరంజీవి, పవన్ కళ్యాణ్ చేతులను పైకి లేపి సభికులకు అభివాదం చేయడం విశేషం. చంద్రబాబు రజనీకాంత్‌ను చూపించగా మోదీ ఆయనకు నమస్కరించి పలకరించారు. ప్రమాణం చేసిన తర్వాత పలువురు మంత్రులు తనకు పాదాభివందనం చేయబోతుండగా ప్రధాని వారించారు. కార్యక్రమం ముగిసిన వెంటనే ఆయన సమీపంలోని ఎయిర్‌పోర్టుకు వెళ్లి అక్కడి నుంచి ఒడిశాకు పయనమయ్యారు. కాగా, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు గురువారం బాధ్యతలు చేపట్టనున్నారు. వెలగపూడి సచివాలయంలో సాయంత్రం 4.41 గంటలకు సీఎం ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరిస్తారు.

హాజరైన ప్రముఖులు వీరే

ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, జితన్ రామ్ మంజి, చిరాగ్ పాశ్వాన్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, కేంద్ర సహాయ మంత్రులు జయంత్ చౌదరి, అనుప్రియా పాటిల్, రామ్‌దాస్ అథవాలే, రాజ్యసభ సభ్యుడు ప్రఫుల్ పటేల్, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై, తమిళనాడు మాజీ సీఎం పన్నీర్ సెల్వం తదితరులు కూడా హాజరయ్యారు.

యథేచ్ఛగా హింసాకాండ.. ఇదేమి రాజ్యం?

వైఎస్సార్‌సీపీ ఎంపీల ధ్వజం.. ఏపీలో అరాచక శక్తుల స్వైర విహారం

- రాష్ట్రపతి, ప్రధాని, హోంమంత్రి, ఎన్‌హెచ్ఆర్సీ కార్యాలయాలకు లిఖితపూర్వకంగా ఎంపీల ఫిర్యాదు

సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో కొద్ది రోజులుగా అరాచక శక్తులు సాగిస్తున్న హింసాకాండను చూస్తుంటే టీడీపీ కార్యకర్తలా? గూండాలా? అన్న ప్రశ్న తలెత్తుతోందని వైఎస్సార్‌సీపీ ఎంపీలు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులపై దాడులు చేయడంతోపాటు ఇళ్లు, ఆస్తుల విధ్వంసాలకు పాల్పడటం ఆటవిక చర్యగా అభివర్ణించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయక ముందే ఇలాంటి దారుణాలు జరిగాయంటే రాబోయే ఐదేళ్లు ఎలా ఉంటాయో ఊహించుకోవచ్చన్నారు. టీడీపీ గూండాల దాడులపై రాష్ట్రపతి, ప్రధాని, హోంమంత్రి, ఎన్‌హెచ్ఆర్సీ కార్యాలయాల్లో బుధవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందచేసిన అనంతరం వైఎస్సార్ సీపీ ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్‌రెడ్డి, మోపిదేవి వెంకటరమణారావు, బీద మస్తాన్‌రావు, రఘునాథరెడ్డి, బాబూరావు, తనూజరాణి, గురుమూర్తిలతో కలిసి పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయిరెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. టీడీపీ మూకల దాడులకు సంబంధించి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి ఏమన్నారంటే..

చంద్రబాబుది ఆటవిక పాలన

టీడీపీ అధినేత చంద్రబాబుది ఆటవిక పాలనకు నిదర్శనంగా నిలుస్తోంది. ఏపీలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిన విషయాన్ని ప్రజలు గుర్తిస్తున్నారు. టీడీపీ గూండాల అకృత్యాలను రాజ్యాంగ వ్యవస్థల దృష్టికి తీసుకెళ్లాం. రాష్ట్రంలో చట్టాలు, స్వేచ్ఛ, న్యాయ పాలన లేదు. అన్యాయం రాజ్యమేలుతోంది. ప్రమాణ స్వీకారం కంటే ముందే రాష్ట్రాన్ని అత్యంత భయానక వాతావరణంలోకి నెట్టారు. ఎన్నికల కోడ్ వచ్చిన నాటి నుంచి మొదలైన దాడులు ఫలితాల తర్వాత తీవ్రరూపం దాల్చాయి. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నేతలు, మద్దతుదారుల ప్రాణాలు, ఆస్తులను లక్ష్యంగా చేసుకొని టీడీపీ గూండాలు స్వైర విహారం చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ముందే దాడులకు పురిగొల్పి చంద్రబాబు బాధ్యత నుంచి తప్పించుకునే ఎత్తుగడ వేశారు. వీటిని అరికట్టాల్సిన పోలీసు వ్యవస్థ నీరుగారిపోయింది. హింసాకాండకు రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న బీజేపీ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. యూనివర్సిటీలు, వీసీలపై దాడులు తగవు. మీడియాపైనా అణచివేత ధోరణి ప్రదర్శిస్తున్నారు. టీవీ 9, ఎన్‌టీవీ, సాక్షి తదితర చానెళ్లను ఎంఎస్‌వోల నుంచి తొలగిస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. ఏపీలో రాజ్యాంగం కుప్పకూలిపోయింది. రాష్ట్రపతి, ప్రధాని, హోంమంత్రిని మరోసారి నేరుగా కలిసి రాష్ట్రంలో పరిస్థితులపై ఫిర్యాదు చేస్తాం.

రాష్ట్రం, దేశ ప్రయోజనాలే లక్ష్యం

పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బిల్లులకు సంబంధించి రాష్ట్రం, దేశ ప్రయోజనాలే పరమావధిగా వైఎస్సార్‌సీపీ వ్యవహరిస్తుందని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. గతంలోనూ అదే రీతిలో బిల్లులకు మద్దతు ఇచ్చామని మీడియా ప్రశ్నలకు సమాధానంగా పేర్కొన్నారు. ప్రస్తుతం ఉభయ సభల్లో టీడీపీకి 16 మంది ఎంపీలుండగా వైఎస్సార్ సీపీకి 15 మంది సభ్యులున్నారని చెప్పారు. రాజ్యసభలో బిల్లులు ఆమోదం పొందాలంటే ఎన్డీఏ ప్రభుత్వానికి వైఎస్సార్‌సీపీ అవసరం ఉంటుందన్నారు. ఎన్డీఏ కూటమా? ఇండియా కూటమా? అనేది కాకుండా రాష్ట్రం, దేశ ప్రయోజనాలే లక్ష్యంగా బిల్లులకు తమ మద్దతు ఉంటుందన్నారు. ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫైడ్ సివిల్ కోడ్)కి తాము మద్దతు ఇవ్వబోమన్నారు. ఒకే దేశం – ఒకే ఎన్నికలపై తమ పార్టీ అధినేత సూచనలు తీసుకొని ముందుకెళ్తామని విజయసాయిరెడ్డి తెలిపారు.

అటు ప్రమాణం.. ఇటు విధ్వంసం

- రెచ్చిపోయిన టీడీపీ శ్రేణులు.. ప్రభుత్వ భవనాల పేరు మార్పు
- యథేచ్ఛగా శిలాఫలకాల ధ్వంసం

మరిన్ని వివరాలకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి





మనల్ని మనం చూసుకోవడంలో ఒక భాగం, ధ్యానం ద్వారా మన శక్తి నిల్వలను రీఛార్జ్ చేసుకోవడం. ధ్యానం అనేది మనల్ని దాటివుండే శక్తితో మనల్ని అనుసంధానిస్తుంది.
– బ్రహ్మకుమారీలు

సాక్షి
గురువారం, 13 జూన్ 2024

మందలింపు మాటలు

పెంచి, పోషించిన పెద్దవాళ్ళకు పిల్లలను మందలించే హక్కు ఎప్పుడూ ఉంటుంది. రెక్కలొచ్చిన పిల్లలు పెద్దల మాట వింటారా, లేదా అన్నది మాత్రం వేరే విషయం. గడచిన పదేళ్ళుగా దేశాన్ని ఏలుతున్న బీజేపీకి సైద్ధాంతిక తల్లివేరు లాంటి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్) ప్రభుత్వ పెద్దలపై తాజాగా చేసిన వ్యాఖ్యలను చూసినప్పుడు ఆ పోలికే గుర్తుకువస్తోంది. ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సాగిన భీకర విద్వేష ప్రచారాన్ని ఆరెస్సెస్ అధినేత మోహన్ భాగవత్ సోమవారం ఘాటుగా విమర్శించారు. మత ప్రాతిపదికన సమాజంలో చీలికలు తీసుకువచ్చేలా మాట్లాడడాన్ని తప్పుపడుతూ అధికార, ప్రతిపక్షాలు రెంటికీ తలంటి పోశారు. ఎన్నికలనేవి పోటీయే తప్ప యుద్ధం కాదంటూ హితవు పలికారు. అలాగే, కల్లోలిత రాష్ట్రం మణిపూర్‌లోని పరిస్థితిని ప్రస్తావిస్తూ, ప్రాధాన్యతా అంశంగా ఆ సమస్యను పరిష్కరించాల్సిన అవసరాన్ని ఎత్తిచూపారు. గత వారం ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఆరెస్సెస్ ఛీఫ్ తొలిసారిగా చేసిన బహిరంగ వ్యాఖ్యలు ఇవే కావడం గమనార్హం. అదే సమయంలో ఆరెస్సెస్ అనుబంధ పత్రిక 'ఆర్గనైజర్' మితిమీరిన ఆత్మవిశ్వాసంతో ఎన్నికల ఫలితాలలో బోర్లాపడ్డందున బీజేపీ నేతలు ఇప్పటికైనా వాస్తవాలు గుర్తెరగాలని రాయడం విశేషం. ఈ వ్యాఖ్యలే ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమవుతున్నాయి.

భాగవత్ నేరుగా మోదీ పేరు ప్రస్తావించకున్నా, ఆ మాటలు ఎవరిని ఉద్దేశించి అన్నవో అర్థం చేసుకోవచ్చు. అలాగే, క్షేత్రస్థాయిలోని జనం మాట వినకుండా, గాలి బుడగలో ఆనందంగా గడిపేయడమే బీజేపీ స్వయంగా మెజారిటీ సాధించలేని దుఃస్థితికి కారణమంటూ 'ఆర్గనైజర్' వ్యాసంలో ఆరెస్సెస్ జీవితకాల సభ్యుడు రతన్ శారద పేర్కొన్నారు. జనంలో రాకుండా, సోషల్ మీడియాలో పోస్టులు పంచుకుంటూ, సమస్తం మోదీ పేరుతో జరిగిపోతుందని భావించారన్న ఆయన చురకలు బీజేపీకి పెద్దగా రుచించని ఘాటైన మాటలే! నిజానికి, తాజా ఎన్నికల్లో విజయానంతరం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట్లాడుతూ, తమ పార్టీ ఆరెస్సెస్‌ను మించి ఎదిగిందనీ, వ్యవహారాలు నడపడానికి దానిపై ఇక ఎంత మాత్రమూ ఆధారపడి లేమనీ అనడం ఆశ్చర్యకరం. బహుశా దానికి పరోక్షంగా ప్రతిస్పందనే భాగవత్ మాటలు, 'ఆర్గనైజర్'లో వ్యాసమూ అయినా కావచ్చు. మోదీ సైతం ఒకప్పుడు ఆరెస్సెస్ ప్రచారకుడిగా ప్రజాజీవితం ప్రారంభించిన వారే. ఆ భావ జాలంతో ఎదిగినవారే. ఆయన ఎదుగుదలలో, సైద్ధాంతిక అజెండాలో, గుజరాత్ ముఖ్యమంత్రిగా, ఆ పైన దేశ ప్రధానిగా ఆయన ముందుకు నడవడంలో ఆ మాతృసంస్థ పాత్రను విస్మరించలేం. రాజకీయ పార్టీ బీజేపీ అయినా, దానికి పునాది స్థాయిలో పట్టు నిలిపి, గుట్టుమట్లు తెలిపినది ఆరెస్సెస్ అనేదీ జగమెరిగిన సత్యమే. ఇప్పుడు పునాదిని మరిచి, పై మాటలు మాట్లాడడం హాస్యాస్పదం.

భాగవత్ చేసిన మణిపూర్ ప్రస్తావన కూడా సరైన సమయానికే వచ్చింది. ఎన్నికల కోసం దేశమంతటా కాళ్ళకు బలపం కట్టుకొని తిరిగిన ప్రధాని సందర్శించనిది మణిపూరే. ఏడాది గడిచినా చల్లారని మంటలతో ఆ రాష్ట్రంలో పరిస్థితి ఇప్పటికీ నివురుగప్పిన నిప్పులానే ఉంది. గత వారం జిరిబామ్‌లో జరిగిన హింసాకాండ, రాష్ట్ర ముఖ్యమంత్రి క్యాన్వాయ్‌పై తాజాగా జరిగిన దాడి అందుకు నిదర్శనాలు. పరస్పరం నమ్మకం కోల్పోయిన మెజారిటీ మెయితీలు, మైనారిటీ కుకీల మధ్య ఘర్షణను నివారించడానికి భారీ ఎత్తున భద్రతా బలగాలను దింపడం తప్ప, అసలైన రాజకీయ పరిష్కారం కోసం బీజేపీ ప్రయత్నించలేదన్నది నిష్ఠురసత్యం. ఒక వర్గానికి కొమ్ముకాస్తూ, తానే సమస్యగా మారినప్పటికీ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌ను ఆ పార్టీ కదపనే లేదు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో తమకు అఖండ విజయం సాధించి పెట్టిన బీరేన్‌ను స్థానికంగా పార్టీ పట్టు నిలిపే నేతగా అది భావిస్తూ ఉండివుండవచ్చు. కానీ, రాహుల్ 'భారత్ జోడో యాత్ర'కు ఇంఫాల్ నుంచి అనుమతి నిరాకరణ సహా రాష్ట్రంలో మారని పరిస్థితుల వల్ల మొన్నటి ఎన్నికల్లో రాష్ట్రంలోని రెండు లోక్‌సభా స్థానాలనూ కాంగ్రెస్‌కే కోల్పోవాల్సి వచ్చింది. అందుకే, ఇది బీజేపీ చెవి ఒగ్గి వినాల్సిన పాఠం.

ఇక, ఎన్నికల ప్రచార వేళ ఇష్టారాజ్యపు వ్యాఖ్యలతో సమాజంలో విభజన తెస్తే, భవిష్యత్తులో దేశాన్ని నడపడమెలా అన్న భాగవత్ ప్రశ్న సహేతుకమైనదే. కచ్చితంగా అన్ని పక్షాలూ ఆత్మపరిశీలన చేసుకోవాల్సినదే. కానీ, కొంతకాలంగా అదుపులేని మాటలు అనేకం అధికార పార్టీ నుంచి వస్తున్నా ఉపేక్షించడం, ఆరెస్సెస్ సంఘ్‌సేవక్‌లను పక్కనబెట్టి బీజేపీ సొంత కార్యకర్తలతో ఎన్నికల పోరు సాగించిన తర్వాత... అదీ పార్టీకి సొంత మెజారిటీ రానప్పుడే ఈపాటి వివేకం మేల్కొనడమే ఒకింత విడ్డూరం. బీజేపీ, ఆరెస్సెస్‌ల మధ్య సఖ్యత తగ్గిందన్న వాదనకు ఇది ఊతం. అయితే, గతంలో 1998, 2004ల్లో వాజ్‌పేయ్ ఎన్డీఏ ప్రభుత్వాలకు సారథ్యం వహించినప్పుడూ అనేక విధానాలపై రెంటి మధ్య భిన్నాభిప్రాయాలు నెలకొన్నమాట మర్చిపోలేం. మిత్రపక్షాలపై ఆధారపడి పాలన సాగించాల్సిన సంకీర్ణాల కాలంలో నలువైపుల నుంచి అభిప్రాయాలు రావడం సహజం. వాటిలో మంచిచెడులను గుర్తించి నడుచుకోవడం సుస్థిర సర్కారుకు తొలి మెట్టు. మైనారిటీలకు వ్యతిరేకంగా కమలనాథుల వ్యాఖ్యలను ఎన్నికల సంఘమే పెద్దగా పట్టించుకోకున్నా, మాతృసంస్థ ఆలస్యంగానైనా మేల్కొని సుద్దులు చెప్పడమే తటస్థులకు కాస్తంత ఊరట. గత పదేళ్ళలో మోదీ మేనియాలో నోరు విప్పే వీలు లేకుండాపోయిన పలువురు ఇకపై గొంతు సవరించుకుంటారు. సొంత ఇంటి భాగవత్ మొదలు ఎవరు మాట్లాడినా గాయపడ్డ బీజేపీకి పుండు మీద కారం రాసినట్టే ఉండవచ్చు. కానీ గాయం మానాలంటే... మందు చేదుగా, ఘాటుగా ఉందని అనడం సరికాదేమో!

గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, జ్యేష్ఠ మాసం, **తిథి:** శు.సప్తమి రా.8.51 వరకు, తదుపరి అష్టమి **నక్షత్రం:** పుబ్బ తె.4.46 వరకు(తెల్లవారితే శుక్రవారం), తదుపరి ఉత్తర, **వర్జ్యం:** ఉ.11.21 నుండి 1.08 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.9.49 నుండి 10.41 వరకు, తదుపరి ప.3.02 నుండి 3.54 వరకు, **అమృతఘడియలు:** రా.9.54 నుండి 11.40 వరకు.

సూర్యోదయం : 5.29
సూర్యాస్తమయం : 6.31
రాహుకాలం : ప.1.30 నుండి 3.00 వరకు
యమగండం : ఉ.6.00 నుండి 7.30 వరకు

ఆధునిక జాతీయవాదమే గెలిచింది!

ఏ జాతికైనా ఒక జాతీయవాదం ఉండాలనే మాటలో సందేహం లేదు. కానీ ఆ జాతీయవాదానికి ఆధారం ఏమిటన్నది ప్రశ్న. ఫ్యూడలిజం, రాచరికం కాలమేలినపుడు ఒక ప్రధాన భాష, నిర్దిష్టమైన భౌగోళిక సరిహద్దులు అందుకు పనికొచ్చాయి. జాతీయవాదానికి మతం ఆధారం కావాలనేది సంఘ్ పరివార్ సిద్ధాంతం. మత ఆధారిత జాతీయ వాదాన్ని భారతీయులు స్వాతంత్ర్యోద్యమ సమయంలో గానీ, 1947 నుంచి నేటి వరకు గానీ అమోదించలేదు. మోదీ తిరిగి అధికారానికి వచ్చి ఉండవచ్చుగాక. కానీ బీజేపీ సంపూర్ణమైన మెజారిటీ పొందలేకపోయింది. అంతిమంగా ప్రజలు తమకు కావలసింది ఆధునిక, ప్రజాస్వామిక, అభివృద్ధికర జాతీయవాదం తప్ప, మత ఆధారిత జాతీయవాదం కాదని తేల్చి చెప్పారు.

విశ్లేషణ



టంకశాల అశోక్

లోక్‌సభ ఫలితాలు చెప్పిన పాఠాలలో ముఖ్యమైనది ఒకటి చర్చకు రావటం లేదు. మత ఆధారిత జాతీయవాద నిర్మాణం జరగాలనే దృష్టి సరైనది కాదనీ, ప్రజాస్వామ్యాన్ని, అభివృద్ధిని ఆధారం చేసుకుంటూ జాతీయ వాద నిర్మాణం జరగాలనే ఆధునిక దృష్టి మాత్రమే సరైనదనీ ప్రజలు తీర్పు చెప్పారు. ఏ జాతికైనా ఒక జాతీయవాదం ఉండాలనే మాటలో సందేహం లేదు. అటువంటి జాతీయవాదానికి ఆధారం కావలసింది ఏమిటన్నది ప్రశ్న. మతం ఆధారం కావాలనేది సంఘ్ పరివార్‌కు వందేళ్ల క్రితం 1925లో ఆర్‌ఎస్‌ఎస్ ఏర్పడినప్పటినుంచి గల సిద్ధాంతం. అదే సిద్ధాంతాన్ని ఆ సంస్థ రాజకీయ విభాగాలైన జన సంఘ్, బీజేపీలు ప్రభుత్వాధికారం ద్వారా ముందుకు తీసుకుపోయే ప్రయత్నం చేశాయి. నరేంద్ర మోదీ మొదట గుజరాత్ ముఖ్యమంత్రిగా, తర్వాత ప్రధానిగా ఆ ప్రయత్నాలను ఉధృతంగా సాగించారు. ఈ క్రమంలో 2014, 2019 ఎన్నికలు గెలవటంతో, ఇక దేశ ప్రజలు మత ఆధారిత జాతీయవాదాన్ని బలపరుస్తున్నారనే భావన బీజేపీలో, సంఘ్ పరివార్‌లో బాగా ఏర్పడసాగింది. ఈ 2024లో కూడా (సంపూర్ణ మెజారిటీతో) గెలిచినట్లయితే ఇక తమ తరహా జాతీయ వాద సిద్ధాంతానికి ఎదురులేదని నమ్మేవారు. వాస్తవానికి అటువంటి అజెండాను ఈ ఎన్నికల తర్వాత మరింత బలంగా ముందుకు తీసుకుపోయేందుకు వారు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు కూడా. కానీ, ఎన్నికలలో ప్రజలు అందుకు విరుద్ధమైన తీర్పునిచ్చారు.

ప్రపంచంలో మధ్య యుగాల కాలంలో ఫ్యూడలిజం, రాచరికం, మత వ్యవస్థలు కాలమేలినపుడు, నెమ్మదిగా జాతిభావనలు కూడా వచ్చినప్పుడు, జాతీయవాదానికి ఆధారంగా మతం, ఒక ప్రధాన భాష, నిర్దిష్టమైన భౌగోళిక సరిహద్దులు తప్ప మరొకటి కనిపించలేదు వారికి. జాతులు కేంద్రంగా గల ఆయా రాజ్యాలలో వైవిధ్యత తక్కువ. ఫ్రెంచ్ విప్లవం, రెనైజాన్స్, పారిశ్రామిక విప్లవాల వంటివి గానీ, ఆధునికతకు అనుగుణమైన సామాజికాభివృద్ధి సిద్ధాంతాలు గానీ అప్పటికి లేవు. బ్రిటిష్ వలస పాలనలో ఉండిన భారతదేశం విషయానికి వస్తే, ఇక్కడ అత్యధిక ప్రజలు హిందూ అనే ఒక మతానికి చెందిన వారైనా, రాచరికాలు, ఫ్యూడల్ వ్యవస్థలే రాజ్యమేలుతుండినా, 1857 నాటి ప్రథమ భారత స్వాతంత్ర్యోద్యమం అనంతరం మరొక 15–20 సంవత్సరాలు గడిచేసరికి దేశంలో ఆధునిక భావనలు ప్రవేశించసాగాయి. అది ఎందుకు, ఏ విధంగా ఏ వర్గాలలో అనే వివరాలను పక్కన ఉంచితే, అటువంటి ఆధునిక, ప్రజాస్వామిక భావనల ప్రతిఫలితమే 1885లో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు. తర్వాత గాంధీజీ రంగ ప్రవేశంతో ఈ భావనలు మరింత ఆధునికం, ప్రజాస్వామికం అయ్యాయి. ఆ సరికి ప్రపంచ దేశాలు కూడా ఆధునిక, ప్రజాస్వామిక, అభివృద్ధి దశలోకి ప్రవేశించాయి. ఆ మొత్తం ధోరణులకు భిన్నంగా, మరికొన్ని సంవత్సరాలు గడిచే సరికి సావర్కార్, ఆర్‌ఎస్‌ఎస్‌లు మత ఆధారిత జాతీయ వాదనను ముందుకు తెచ్చారు.



యథాతథంగా మత ఆధారిత జాతీయ వాదాన్ని భారతీయులు స్వాతంత్ర్యోద్యమ సమయంలో గానీ, 1947 నుంచి నేటి వరకు గానీ ఏదశలోనూ అమోదించలేదు. మధ్యలో జరిగిందేమంటే, రాజ్యాంగంలో, చట్టాలలో చెప్పుకున్న తరహా పరిపాలన, అభివృద్ధి, ప్రజాస్వామిక విధివిధానాలలో కాంగ్రెస్ తదితర పార్టీలు పదే పదే విఫలమైనందువల్ల మాత్రమే బీజేపీ అనే మరొక పార్టీకి ఆ శూన్యంలోకి ప్రవేశించే అవకాశం లభించింది. ఆ విధంగా ప్రత్యామ్నాయ రూపంలో వచ్చిన పార్టీ సందర్భవశాత్తు ఒక మతతత్త్వ పార్టీ అయింది. తమ సిద్ధాంతం ప్రకారం మత ఆధారిత జాతీయవాదాన్ని నిర్మించేందుకు ప్రయత్నించింది. ఎన్నికలలో గెలిచే కొద్దీ, అటువంటి వాదానికే ప్రజామోదం లభిస్తున్నట్లు నమ్మసాగింది. కానీ, నిజానికి, అంతకన్న ముందటి పార్టీల వైఫల్యం వల్ల ఏర్పడిన శూన్యంలో తనది అతిథి పాత్ర మాత్రమే.

ఈ స్థితి గురించి అర్థం చేసుకోవలసిన విషయాలు కొన్నున్నాయి. ఒకవేళ బీజేపీ నాయకత్వం ఒక ప్రభుత్వంగా, తమ కన్న ముందటి ప్రభుత్వాలు విఫలమైన లోటుపాట్లను తీర్చి ప్రజలను సంతోషపెట్టగలిగి ఉంటే, అదే తమ ప్రాథమిక బాధ్యత అని గుర్తించి ఉంటే, హిందూత్వ భావనను అందుకు సమాంతరంగా ముందుకు తీసుకుపోయే ప్రయత్నం చేసి ఉంటే, ఆ లక్ష్యానిది రెండవ ప్రాధాన్యతే తప్ప మొదటి ప్రాధాన్యత కాదనుకుని ఆ ప్రకారం ముందుకు వెళ్లి ఉంటే, ఏమి జరిగేదో చెప్పలేము. వాజ్‌పేయి, అద్వానీల హయాం వరకు బహుశా అదే విధమైన వ్యూహంతో వ్యవహరించినట్లు ఇపుడు వెనకకు తిరిగి చూస్తే అనిపిస్తుంది. కానీ వారికీ, మోదీకీ స్పష్టమైన తేడాలున్నాయి. వారి వ్యక్తిత్వాలు రూపు తీసుకున్న పరిస్థితులు, గుజరాత్ కాలం నుంచి మోదీ వ్యక్తిత్వం రూపు తీసుకున్న పరిస్థితులు వేరు.

'హిందూ హృదయ సామ్రాట్' అనే బిరుదును గుజరాత్ ముఖ్యమంత్రిగా సంపాదించుకున్న మోదీ (ఆ బిరుదు తన కన్న ముందు బాల్ ఠాకరే, కేశూభాయ్ పటేల్‌లకు ఉండేది), దేశాన్ని ఒక మత ఆధారిత జాతీయవాద రాజ్యంగా మార్చివేసే బాధ్యతను ప్రధానమంత్రిగా తన భుజాలపై వేసుకున్నారు. అది కూడా వీలయినంత వేగంగా చతురోపాయాలను ప్రయోగించి అయినా సరే. వాజ్‌పేయి, అద్వానీ వంటి వారికి భిన్నంగా తన నేపథ్యం, వ్యక్తిత్వం, స్వభావం అటువంటివి. అందువల్ల పద్ధతులూ భిన్నమైనవే. ఆ ప్రకారం పదేళ్ళలో ఏమేమి జరిగాయో, చివరకు మొన్నటి ప్రచార సమయంలో ఏమి జరిగిందో తెలిసిందే గనుక ఇక్కడ జాబితాలు అక్కరలేదు. అంతిమంగా ప్రజలు తమకు కావలసింది ఆధునిక, ప్రజాస్వామిక, అభివృద్ధికర జాతీయ వాదం, అటువంటి వ్యవస్థలే తప్ప, మత ఆధారిత జాతీయవాదం కాదని తేల్చి చెప్పారు. మోదీ తిరిగి అధికారానికి వచ్చి ఉండవచ్చుగాక. కానీ సాక్షాత్తూ రామాలయమే గల ఫైజాబాద్ నియోజక వర్గంలో ఓటమి, అయోధ్య డివిజన్‌లోని మొత్తం ఐదు అసెంబ్లీ స్థానాలలో పరాజయం, కాశీపురాధీశుడినని నమ్మిన మోదీ మెజారిటీ సగానికి పైగా పడిపోవటం, హిందూత్వకు గుజరాత్ తర్వాతి ప్రయోగశాల అని చాటిన ఉత్తరప్రదేశ్‌లో సీట్లు సగానికి తగ్గిన పరాభవం చెప్తున్నదేమిటి? హిందూ మెజారిటీ దేశానికి కూడా కావలసింది ఆధునిక ప్రజాస్వామిక జాతీయవాదమే తప్ప, మతవాద ఆధారిత జాతీయవాదం కాదు. అంతెందుకు, ఈ 10వ తేదీన జరిగిన యూరోపియన్ యూనియన్ ఎన్నికల ఫలితాలను చూడండి. మితవాద పార్టీల బలం కొంత పెరిగిన మాట నిజం. కానీ ఆ పార్టీల అజెండాలో ఉన్నవి ఇతర అంశాలే తప్ప మతం కాదు.

మరొక విశేషాన్ని గమనించాలి. మోదీ నాయకత్వాన బీజేపీ బలం పెరుగుతుండిన దశలో కొందరు మేధావులు 'నిమ్న వర్గాల హిందూయిజం' (సబ్ ఆల్టర్న్ హిందూయిజం) అనే సూత్రీకరణలు చేశారు. ఆ వర్గాలు ఆ పార్టీకి ఓటు చేశాయి గనుక వారిలో హిందూత్వ వ్యాపిస్తున్నదని వారి మాట. ఇపుడు ఇందులోనే ఆ వర్గాలు వ్యతిరేకంగా ఓటు చేశాయి. ఇందుకు వారి వివరణ ఏమిటో చూడాలి. వారు గుర్తించవలసిందేమంటే, పైన చెప్పుకున్నట్లు, ఈ వర్గాలు గత ప్రభుత్వాల వైఫల్యం వల్ల కలిగిన జీవిత సమస్యలతో బీజేపీకి ఓటు చేశారు. ఆ పార్టీ విఫలమవుతున్నట్లు అర్థమై ఇపుడు దూరమవుతున్నారు. నిమ్న వర్గాల మత విశ్వాసాలు గానీ, జాతీయతా భావనలు గానీ ఏవిధంగా ఉంటాయో ఈ ఫలితాల వెలుగులో అర్థం చేసుకోవలసి ఉంటుంది. అదే విధంగా తిరిగి అధికారానికి వచ్చిన తర్వాత అమలు చేయదలచిన అల్ప సంఖ్యాక వర్గాల వ్యతిరేక చట్టాలు, ఆ వర్గాలపై మరింత విజృంభించాలనుకున్న సంఘ్ పరివార్ ప్రణాళికల విషయంలో పునరాలోచనలు అవసరమవుతాయి.

వ్యాసకర్త సీనియర్ సంపాదకుడు

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!



సోషల్ మీడియా

వెళ్లాలయితే!



ఇది అద్భుతం. రఫీ సాబ్ ఇంటినే మ్యూజియంగా మలిచారు. దీనిగురించి నాకు ఇంతకుముందు తెలీదు. (గాయకుడు మహమ్మద్ రఫీ హోమ్-మ్యూజియం ముంబయిలోని బాంద్రాలో ఉంది.)
– ఎస్.వై.ఖురేషి,
కేంద్ర మాజీ ఎన్నికల ప్రధాన అధికారి

మద్దతెంత?



ఎన్నికల కమిషన్ గణాంకాల ప్రకారం, సుమారుగా 65 కోట్ల మంది భారతీయులు 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటేశారు. ఇందులో సుమారు 37 శాతం మంది బీజేపీకి ఓటేశారు. అంటే 23 కోట్ల మంది. ఇది మొత్తంగా దేశ జనాభా 140 కోట్లలో. ప్రతిపాదనలు మీకు మీరే చేసుకోండి.
– సందీప్ థాపర్, బ్రిగేడియర్ (రిటైర్డ్)

ఉండాల్సిన సంస్కారం



ఒడిశా ముఖ్యమంత్రి అభ్యర్థి, బీజేపీకి చెందిన మోహన్ చరణ్ మాఝీ... మాజీ ముఖ్యమంత్రి, బిజూ జనతాదళ్‌కు చెందిన నవీన్ పట్నాయక్‌ను కలిశారని వార్త. ఎంత అందమైన విషయం. ఇప్పటి రాజకీయ వాతావరణంలో లేకుండా పోతున్నది ఇదే. నవీన్ బాబుకు తగిన గౌరవం.
– కుమార్ గౌరవ్, రాజకీయాల ఉత్సాహి

దర్శనాలు తగ్గాయా?



ఆరు నెలల క్రితం, అయోధ్య రామ మందిరం కారణంగా బీజేపీ తేలిగ్గా 400 స్థానాలు గెలుచుకోగలనని అనుకుంది. ఇప్పుడేమో అయోధ్యకు వెళ్లే విమానాలు రద్దవుతున్నాయి. (హైదరాబాద్– అయోధ్య విమానాన్ని స్పైస్‌జెట్ రద్దు చేసిన నేపథ్యంలో.)
– మినీ నాయర్, రచయిత్రి

కొత్త చరిత్ర



నరేంద్ర మోదీ ప్రభుత్వంలో యాదవుల ప్రాతినిధ్యం అత్యున్నత స్థాయికి చేరుకుంది. చరిత్రలో ఏనాడూ కేంద్ర మంత్రి మండలిలో ఇంతమంది యాదవులు (4) మంత్రులుగా లేరు. భూపేంద్ర యాదవ్ (పర్యావరణం, అడవులు; కేబినెట్) అన్నపూర్ణ దేవి(మహిళా, శిశు సంరక్షణ; కేబినెట్), రావు ఇంద్రజిత్ సింగ్ (గణాంకాలు, ప్లానింగ్, కార్పొరేట్ ఎఫైర్స్; స్వతంత్ర హోదా), నిత్యానంద రాయ్(హోం; సహాయ) మంత్రులుగా ఉన్నారు.
– దిలీప్ మండల్, సంపాదకుడు

పట్టించుకోరా?



పశ్చిమ బెంగాల్‌లో 2021 శాసనసభ ఎన్నికల తర్వాత బేగమ్ (మమతా బెనర్జీ)... బీజేపీ కార్యకర్తలను క్రూరంగా వేటాడారు. ఇప్పుడు కూడా అలాగే చేస్తున్నారు. అయినా (మోహన్) భాగవత్‌గానీ, ఆర్‌ఎస్‌ఎస్ సీనియర్లుగానీ దీని మీద మాట్లాడగా విన్నారా? బదులుగా భాగవత్ తన పశ్చిమ బెంగాల్ పర్యటనలో బేగమ్ ఆతిథ్యం స్వీకరించారు. ఇదీ ఆర్‌ఎస్‌ఎస్!
– సాస్వతీ సర్కార్, ప్రొఫెసర్

మద్దతుంటుంది కానీ...



ఒక ప్రత్యేక వర్గాన్ని, ముఖ్యంగా అమాయకులను లక్ష్యంగా చేసుకుని జమ్ము కశ్మీర్‌లో జరిగిన తీవ్రవాద సంఘటనలు విషాదకరం, ఖండనార్హమైనవి. తీవ్రవాద శక్తులను నిర్మూలించడానికి ప్రభుత్వం, భద్రతా బలగాలు చేపట్టే చర్యలకు బీఎస్పీ మద్దతు నిస్తుంది. కానీ ఈ పేరుతో రాజకీయాలు చేయకూడదు.
– మాయావతి, బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి.
ఈ–మెయిల్: editpage@sakshi.com ఎడిట్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలను ఆ యా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలుగా గమనించాలి.

ఇన్ బాక్స్

కార్పొరేట్ స్కూళ్ల దోపిడి

నూతన విద్యాసంవత్సరం ప్రారంభం అవ్వడంతో అడ్మిషన్ల పేరుతో కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్లు పిల్లల తల్లిదండ్రులను దోచేస్తున్నాయి. పుస్తకాలు, యూనిఫాంలు తమ దగ్గరే కొనాలనే నిబంధన విధించి కేవలం అడ్మిషన్ల కాలంలోనే కోట్లాది రూపాయలను కొన్ని స్కూళ్లు సంపాదిస్తున్నాయి. అంతేకాక అడ్మిషన్ ఫీసు, డొనేషన్ల పేరుతో చేసే దోపిడీ ఇందుకు కొన్ని రెట్లు ఎక్కువ ఉంటోంది. ఎల్‌కేజీ, యూకేజీ ఫీజులే సుమారు రూ. 50 వేల నుంచి లక్ష వరకూ ఉంటున్నాయంటే ఈ సంస్థల దోపిడీ ఎంతో అర్థమవుతుంది. ప్రభుత్వాలు ఎన్ని జీవోలు, నిబంధనలు రూపొందించినా తమ రూల్ తమదే అన్నట్లు ఈ విద్యా సంస్థలు వ్యవహరిస్తున్నాయి. కొన్ని స్కూళ్లయితే ఒకేసారి మొత్తం అడ్మిషన్ ఫీజు, పాఠశాల ఫీజు కట్టాలంటున్నాయి.

కొన్ని స్కూళ్లు టెస్టులు పెట్టి మేనేజ్మెంట్ నిర్ణయించిన మార్కులు వస్తేనే సీట్లు ఇస్తున్నాయి. లేదంటే అడ్మిషన్ లేనట్టే. అడ్మిషన్ టెస్ట్ పెట్టదలచుకుంటే పెద్ద క్లాసుల వారికి పెట్టాలి. కానీ ముక్కుపచ్చలారని ఎల్‌కేజీ, యూకేజీ పిల్లలకు పెట్టడం ఏమిటి? ఇంకో దారుణం ఏమిటంటే అసలు అప్లికేషన్ ధరనే వందలూ, వేల రూపాయలుగా నిర్ణయించడం. తెలంగాణలో ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ళల్లో ఫీజుల నియంత్రణ చేస్తామని ఎన్నికల ముందు పలికిన కాంగ్రెస్... అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడం లేదు. పేద, మధ్య తరగతి తల్లిదండ్రుల కష్టార్జితాన్ని ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు జలగల్లా పట్టి పీల్చుతున్నాయి. ప్రభుత్వ అసమర్థత, అవకాశవాదాలతో ఈ విద్యాసంస్థలు ఆడిందే ఆట అయ్యింది. ఫీజుల నియంత్రణ కోసం టీఆర్‌ఎస్ ప్రభుత్వం 2017లో ప్రొఫెసర్ తిరుపతిరావు నేతృత్వంలో కమిటీ వేసింది. ఏడాదికి 10 శాతం ఫీజులు పెంచుకోవాలని ఆ కమిటీ సిఫార్సులు కూడా చేసింది. అయితే ఆ కమిటీ నివేదిక ఇప్పటికీ ప్రభుత్వ పరిశీలనలోనే ఉండిపోవడం గమనార్హం. 2009 విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లు మొత్తం సీట్లలో 25 శాతం పేద పిల్లలకు ఇవ్వాలి. కానీ ఈ స్కూళ్లు అసలు పట్టించుకోకపోవడం విచారకరం.
– ముంజంపల్లి దేవేందర్, ఏబీవీపీ నాయకుడు

ఎంపీని కానిస్టేబుల్ కొట్టడం దేనికి సంకేతం?

అభిప్రాయం



ఉబ్బి బాల రంగయ్య

హిమాచల్ ప్రదేశ్ మండీ లోక్ సభ స్థానం నుండి నూతనంగా ఎన్నికైన ప్రముఖ సినీ తార కంగనా రనౌత్‌ను చండీగఢ్ విమానాశ్రయంలో సెక్యూరిటీ విధులను నిర్వహిస్తున్న కుల్విందర్ కౌర్ అనే సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ చెంప మీద కొట్టడం దేశ ప్రజలను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. ఎందుకు కొట్టావు అని సదరు ఎంపీ అడిగినప్పుడు రైతు చట్టాల వ్యతిరేక ఉద్యమానికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలకు ఈ చెంప దెబ్బ అని దురుసుగా సమాధానం చెప్పడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. ఆ కానిస్టేబుల్ సోదరుడు కిసాన్ మజ్దూర్ సంఘ్‌లో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ ఉండడం, ఆమ్ ఆద్మీ సపోర్టుగా ఉండడం బట్టి చూస్తే– కంగనా రనౌత్‌పై దాడి యాదృచ్ఛికంగా జరిగింది కాదనీ, ఇది ఒక ప్రణాళికా బద్ధంగానే జరిగిందనే భావన కలుగక మానదు. నూతనంగా ఎన్నికైన కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై సమగ్రమైన విచారణ జరిపి, దేశ ప్రజలకు వాస్తవ విషయాలు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.



కంగనా రనౌత్ — కుల్విందర్ కౌర్

రైతు వ్యతిరేక చట్టాల ఉద్యమం పేరుతో రైతుల ముసుగులో ఖలిస్తాన్ వేర్పాటు వాదుల మద్దతుదారులు రిపబ్లిక్ డే రోజున ఎర్రకోటపై ఖలిస్తాన్ జెండాను ఎగరవేయడం, శాంతి భద్రతలను పరిరక్షించడానికి వచ్చిన అనేక మంది పోలీసుల తలలు పగలగొట్టడం వంటి దృశ్యాలు దేశ ప్రజల స్మృతి పథంలో ఇప్పటికీ స్థిరంగానే ఉన్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ప్రతిపక్షాలు తమ రాజకీయ స్వార్థం కోసం రైతు చట్టాల వ్యతిరేక ఉద్యమకారులను రెచ్చగొడుతున్నాయనీ, పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో అనేక చోట్ల హింస చెలరేగి శాంతి భద్రతలకు భంగం వాటిల్లుతుందనీ నిఘా వర్గాలు హెచ్చరించడంతో పోలీసులు సందర్భోచితంగా సంయమనం పాటించారు. దీంతో దేశానికి పెద్ద ముప్పే తప్పింది.

ప్రభుత్వ విధానాలపైనా, దేశంలో జరుగుతున్న అనేక సంఘటనలూ, ఉద్యమాలపైనా అనేకమంది వ్యతిరేకంగా, అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తుంటారు. అలాగే ఒక పౌరురాలిగా కంగనా కూడా రైతు ఉద్యమంపై వ్యాఖ్య చేశారు. ఈ చెంప దెబ్బ ఆ వ్యాఖ్యలు చేసినందుకే కొట్టానని కౌర్ చెప్పిన సమాధానం నమ్మశక్యంగా లేదు. సిక్కు తీవ్రవాద భావాలు కుల్విందర్ కౌర్ మనసులో ఎవరైనా నాటి ఉండవచ్చునేమో! ఈ కోణంలో ఎందుకు ఆలోచించకూడదు? 1984 అక్టోబర్ 31న భారత ప్రధాన మంత్రి ఇందిరా గాంధీని కాల్చి చంపిన ఆమె అంగరక్షకులైన సత్వంత్ సింగ్, బియాంత్ సింగ్‌లు సిక్కులు అనే విషయం మరవకూడదు. నాడు వారు 'ఖలిస్థాన్' వేర్పాటు వాద భావజాలాన్ని తలకెక్కించుకుని ఆ ఘాతుకానికి ఒడిగట్టారు.

సిక్కు వేర్పాటు వాద నాయకుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ 2023 జూన్ 18న కెనడాలో హత్యకు గురైన తర్వాత, కెనడా, అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, ఇటలీ వంటి దేశాలలో ఖలిస్థాన్ వేర్పాటు వాదుల మద్దతుదారులు భారతదేశానికి వ్యతిరేకంగా, హిందువులకు వ్యతిరేకంగా ప్రకటనలు గుప్పించారు. కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో... నిజ్జర్ హత్య వెనుక భారత ప్రభుత్వ నిఘా వర్గాలు ఉన్నాయని పేర్కొన్నారు. దీనికి మద్దతుగా అమెరికా దౌత్యవేత్తలు మాట్లాడడం, భారత ప్రభుత్వం ఇందుకు ఆధారాలు చూపించాలని కౌంటర్ వేయడం వంటి వాటి నేపథ్యంలో ఈ సంఘటనను పరిశీలించాలి.

వ్యాసకర్త సామాజిక, రాజకీయ విశ్లేషకులు

సమస్యలే దీవెనలు!

ప్రతి వ్యక్తికీ జీవితంలో సమస్యలు ఎదురవుతూనే ఉంటాయి. వానిని ధైర్యసాహసాలతో ఎదుర్కోవాలి. సమస్యల నుండి దూరంగా పరుగెత్తటం లేక వాటినిగూర్చి ఇతరులను నిందించటం సరికాదు.

మన సమస్యలకు కారణం ఏమిటి అని ఆలోచించినప్పుడు... మన కర్మలే అని జవాబు వస్తుంది. సమస్యలను ఎదుర్కోవడానికి దైవ సహాయం అవసరం. ముందుగా వాటిని ఎదుర్కోగలం అనే ఆత్మ విశ్వాసం కలిగి ఉండాలి. క్లిష్ట పరిస్థితిల్లోనూ ధైర్యంగా నిలబడాలి. సమస్యలను తీర్చుకోలేక సంసారాన్ని విడచి, అడవిని ఆశ్రయించటం వల్ల ప్రయోజనం ఉండదు.

దత్తబోధ



శ్రీ గణపతి సచ్చిదానందస్వామి

నిరంతరం కృషి చేసినప్పుడే జయం లభిస్తుంది. బాధలు భరించటమే పరిపూర్ణతకు మార్గం. చెకుముకి రాళ్లను తీసుకొని ఒకదానితో ఒకటి గట్టిగా రాపిడి చేసినప్పుడే నిప్పురవ్వలు జనిస్తాయి. సమస్యలను మారు రూపంలో ఉన్న దీవెనలుగా భావించాలి. సమస్యలు ఉత్పన్నమైనపుడే నీవు వానిని ఏ విధంగా అధిగమించగలవో తెలుసుకొనే అవకాశం లభిస్తుంది. వాటి మూలంగా మనసు భగవంతునివైపు మరలగలదు.

జీవిత ప్రయాణంలో సుఖ దుఃఖాలు ఎల్లప్పుడూ ఉంటాయి. ఇప్పుడు లభించిన సుఖం రేపటికి ఉండదు. అదే విధంగా దుఃఖం కూడా చిరకాలం ఉండదు. సుఖ దుఃఖాలు నిరంతరం ఒకదాని తర్వాత ఒకటి వస్తూ పోతుంటాయి. వాటిని అతిథులుగా పరిగణించాలి. అతిథులు మనతో తాత్కాలికంగా కలసి ఉంటారు. నీవు నీ దృష్టిని (మనసును) భగవంతునిపై లగ్నం చేస్తే ఈ సుఖ, దుఃఖాలు నీకు ఏవిధమైన నష్టం చేయలేవు. రావడం, పోవడం వాటి సహజ లక్షణం. వాటి చావుదెబ్బలనుండి రక్షించుకోవాలంటే భగవంతుని లేక గురువును శరణు వేడాలి.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899

ముగిసిన రాంచందర్, కల్యాణ్ ఏసీబీ కస్టడీ

సాక్షి, హైదరాబాద్ : గొర్రెల పంపిణీ పథకం కుంభకోణం కేసులో నిందితులు రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ మాజీ ఎండీ సబావత్ రాంచందర్, అప్పటి పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ దగ్గర ఓఎస్డీగా పని చేసిన గుండమరాజు కల్యాణ్‌కుమార్‌ల మూడు రోజుల ఏసీబీ కస్టడీ బుధవారంతో ముగిసింది. చంచల్‌గూడ జైల్లో ఉన్న రాంచందర్, కల్యాణ్‌ను కస్టడీకి తీసుకున్న ఏసీబీ అధికారులు విచారణ అనంతరం కోర్టులో హాజరుపరిచి తిరిగి జైలుకు తరలించారు. ఈ కేసులో ఇప్పటివరకు పట్టుబడ్డ ప్రభుత్వ ఉద్యోగులంతా కిందిస్థాయి వారు కాగా రాంచందర్ కీలక అధికారిగా ఉన్నారు. మూడు రోజుల కస్టడీలో ఇద్దరిని వేర్వేరుగా విచారించారు. కస్టడీలో రాంచందర్, కల్యాణ్ నుంచి రాబట్టిన సమాచారం మేరకు త్వరలోనే మరికొందరికి నోటీసులు ఇచ్చి విచారించేందుకు దర్యాప్తు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు.

'వానాకాలం నుంచే రైతు భరోసా ఇవ్వాలి'

సాక్షి, హైదరాబాద్: ప్రస్తుత వానాకాలం వ్యవసాయ సీజన్ నుంచే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని, ఎకరాకు రూ.7,500 చొప్పున ఇవ్వాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రైతు కూలీలకు రూ.12 వేలు, కౌలు రైతులకు రూ.15 వేలు ఇవ్వడంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతుభరోసా విధివిధానాల రూపకల్పనపై సీఎం, మంత్రులు ఆరు నెలలుగా ఎందుకు పనిచేయడం లేదని ప్రశ్నించారు. గతేడాది డిసెంబర్ 9 నుంచి ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇస్తామని సీఎం రేవంత్ చేసిన ప్రకటన నీటి మీద రాతలా మారిందన్నారు.

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఆపరేషన్ సర్కిల్: సంగారెడ్డి
సంక్షిప్త టెండరు ప్రకటన
టెండరు స్పెసిఫికేషన్ నం.లు. T-01/24-25 to 21/24-25 and P-01/24-25. సంగారెడ్డి సర్కిల్‌లో వివిధ పనుల కోసం SE/Op/Sangareddy ఇ-వేలం (కొత్త) కోసం టెండరు కోరబడుచున్నది. టెండర్ల కోసం బిడ్ డాక్యుమెంట్ 13.06.2024 నుండి లభించును. బిడ్ డాక్యుమెంట్ అమ్మకం ముగింపు తేది: 22.06.2024న 17.00 గం. బిడ్ దాఖలు తేది: 24.06.2024న 15.00 గం.వరకు & తెరుచు తేది: 16.00 గం. టెండరు పూర్తి సమాచారమును వెబ్‌సైట్ www.tssouthernpower.com & http://tender.telangana.gov.in/ నుండి పొందవచ్చును. ఫోన్: 9490612311, ఇమెయిల్ ID: sesrdTGSPDCL@gmail.com
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, ఆపరేషన్ సర్కిల్: సంగారెడ్డి, TGSPDCL
DIPR RO No.458-PP/CL/Advt/1/2024-25, Dt:12.06.2024

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఆపరేషన్ డివిజన్: నారాయణపేట్
టెండరు ప్రకటన
టెండరు ప్రకటన నం. 01/2024-2025
ఆపరేషన్ డివిజన్, నారాయణపేట్‌లో వివిధ విద్యుత్ పనులు చేపట్టుట కోసం అర్హత గల కాంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. జారీకి చివరి తేది:14.06.2024న 17.00 గం. దాఖలుకు చివరి తేది: 18.06.2024న 16.00 గం. మొత్తం సమాచారాన్ని www.tgsouthernpower.com నుండి పొందవచ్చును. ఇమెయిల్: deeopnarayanpet@gmail.com & ఫోన్ నం.: 7901093962.
సం/- బి. సంజీవరెడ్డి, డివిజనల్ ఇంజనీర్ ఎలక్ట్రికల్, ఆపరేషన్ : నారాయణపేట్
DIPR RO No.428-PP/CL/Advt/1/2024-25, Dt:12.06.2024

తెలంగాణ ప్రభుత్వం, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, పంచాయతీరాజ్, మహబూబాబాద్ సర్కిల్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
NIT No.HD/Tender/1-65/2024-25 తేది: 11.06.2024
వివిధ నిధుల క్రింద మంజూరు చేయబడిన రూ.15710.00 లక్షల అంచనా వ్యయంతో టెండరు నోటీసులో తెలిపిన NIT నం.లకు చెందిన 103 పనుల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లో PRED ద్వారా అప్‌లోడ్ చేయవలెను మరియు ప్రతీ NIT 15.06.2024 నుండి 02.07.2024 వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లో ప్రచురణ తేదీ నుండి చెల్లుబాటు గల 14 స్పష్టమైన పని రోజులతో ఆన్‌లైన్‌లో లభించును. ఇతర వివరాలను ఆన్‌లైన్‌లో https://tender.telangana.gov.in లో చూడవచ్చును. SE, PR మహబూబాబాద్ నుండి కూడా పొందవచ్చును. ఇ-మెయిల్ ID: seprmahabubabad@gmail.com సంప్రదించు మొబైల్ నం.9121135950.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, PR, మహబూబాబాద్ సర్కిల్
DIPR RO No.47-DP/CL/Advt/1/2024-25, Dt: 12.06.2024

అనుబంధం - I
తెలంగాణ ప్రభుత్వం
ఆర్థిక శాఖ
14 సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వ స్టాక్ (సెక్యూరిటీస్) 2038 వేలం
మొత్తం : రూ.1000.00 కోట్లు
జారీ ధర : ప్రతి రూ.10,000.00 లకు రూ.10,000.00
అవధి : 14 సంవత్సరాలు
రుణ దరఖాస్తు స్వీకరణ వ్యవధి : మొత్తం అందిన వెంటనే నోటీసు లేకుండా 18.06.2024న వ్యాపార వేళల తరువాత తక్షణమే ముగుస్తుంది.
పైన తెలిపిన రుణానికి తెలంగాణ ప్రభుత్వం సబ్‌స్క్రిప్షన్లను అభ్యర్థిస్తోంది. పూర్తి వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ మరియు ముంబై నుండి ప్రభుత్వ వ్యాపార వేళలలో పొందవచ్చును.
కె. రామకృష్ణా రావు
స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు గవర్నమెంట్, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్
DIPR RO No.56-DP/CL/Advt/1/2024-25, Dt: 12.06.2024

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఆపరేషన్: సూర్యాపేట్ సర్కిల్
ఇ-టెండరు ప్రకటన నం.01/24-25
ఇ-టెండర్ స్పెసిఫికేషన్ నం.01/24-25 & 02/2024-25 ఆఫ్ టెండర్ నోటీస్ ఇ-టెండర్ E-01/24-25 ఆఫ్ SE/OP/ సూర్యాపేట్ కొరకు షెడ్యూల్ తేదీలు: 1) బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభం: 13.06.2024, 14.00 గం. నుండి 2) బిడ్ ఆన్‌లైన్ దాఖలు ముగింపు తేది & సమయం: 26.06.2024, 14.00 గం. వరకు. 3) DD లు మరియు BG లతో పాటు హార్డ్ కాపీల దాఖలుకు ఆఖరి తేది మరియు సమయం: 27.06.2024, 15.00 గం. వరకు. 4) బిడ్ తెరుచు తేది & సమయం: 27.06.2024, 16.00 గం. వరకు. సవివరమైన నోటిఫికేషన్, స్పెసిఫికేషన్‌కు సంబంధించిన తదుపరి వివరాల కొరకు www.tender.telangana.gov.in దర్శించండి.
ఓపెన్ టెండర్ నోటీస్ నం.01/24-25
సూర్యాపేట్ సర్కిల్‌లోని వివిధ సివిల్ మరియు ఎలక్ట్రికల్ పనుల సరఫరా కొరకు అర్హత గల అమ్మకందార్ల నుండి టెండర్లు కోరబడుచున్నవి. ఓపెన్ టెండర్ స్పెసిఫికేషన్ నం.01/24-25 & 02/2024-25 ఆఫ్ టెండర్ నోటీస్ O-01/24-25 ఆఫ్ SE/OP/సూర్యాపేట్ కొరకు షెడ్యూల్ తేదీలు. 1) బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభం: 13.06.2024న 15.00 గం. 2) DD లు మరియు BG లతో పాటు బిడ్ హార్డ్ కాపీల దాఖలు కొరకు ఆఖరి తేది మరియు సమయం: 20.06.2024, 15.00 గం. వరకు. 3) బిడ్ తెరుచు తేది,సమయం: 20.06.2024న 16.00 గం.కు. వివరాలు www.tgsouthernpower.com లో లభిస్తాయి. ఫోన్ నం.9494335480.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్: సూర్యాపేట్, TGSPDCL
DIPR RO No.445-PP/CL/Advt/1/2024-25, Dt:12.06.2024

TELANGANA STATE POWER GENERATION CORPORATION LIMITED
Vidyut Soudha :: Hyderabad-82

T.No.e-05/CE/TPC/YTPS/TGGENCO/2023-24
YTPS - Supply and Installation of 110 Nos 2-ton split type Air Conditioners and its accessories including 4 free services in first year of supply at Yadadri Thermal Power Station, Veerlapalem (V), Dameracherla (Mandal), Nalgonda (Dist.) - Fixing up of agency. Value of the works: **Rs.44,88,010/-**. Scheduled Open & Closing Date: **02.03.2024 at 16:00 Hrs. & 19.06.2024 at 15:00 Hrs.**

T.No.e-01/CE/Civil/Thermal/TGGENCO/2024-25
BTPS - Providing Consultancy Service, carrying out detailed study, furnishing designs & drawings, detailed BOQ including cost estimates and technical specifications etc., for restoration of existing damaged infiltration wells and gallery system in the bed of Godavari River at Ramanujavaram (Vil), Manuguru (Mdl), Bhadradri Kothagudem (Dist) drawl of **45** cusec of subsurface water throughout the year to BTPS plant. Scheduled Open & Closing Date: **10.06.2024 at 16:00 Hrs. & 24.06.2024 at 17:00 Hrs.**

T.No.e-02/CE/Civil/Thermal/TGGENCO/2024-25
YTPS - Procurement of HDPE sheet for lining to Ash Pond-I of (5x800MW) Yadadri Thermal Power Station, Veerlapalem (Vil), Dameracherla (Mdl), Nalagonda (Dist). Scheduled Open & Closing Date: **12.06.2024 at 17:00 Hrs. & 21.06.2024 at 17:00 Hrs.**

T.No.e-03/CE/Civil/Thermal/TGGENCO/2024-25
BTPS - Raising of bunds of Ash Pond-I from EL(+) 82.00 M to EL(+) 89.00 M for Bhadradri Thermal Power Station, Manuguru (Mdl), Bhadradri Kothagudem (Dist) Value of the works: **Rs.26,75,12,060/-**. Scheduled Open & Closing Date: **12.06.2024 at 17:00 Hrs. & 26.06.2024 at 17:00 Hrs.**

T.No.e-40/CE/O&M/KTPS-V&VI/SE(A&P)/DEP1/CAM-V/TGGENCO/2024-25
KTPS-V Stage - CAM - Indure/Weir Minerals/Weir BDK/ORBINOX/ AIRA/Zoloto/ Leader/ R&D Multiples/ Ayems/ Imet make Knife Gate Valves for Ash Handling Plant for Kothagudem Thermal Power Station-V &VI Stages, Paloncha, Bhadradri Kothagudem Dist. Value of the works: **Rs.1,21,53,568/-**. Scheduled Open & Closing Date: **06.06.2024 at 19:00 Hrs & 26.06.2024 at 15:30 Hrs.**

T. No.e-10/CE/O&M/KTPS-V&VI/SE(A&P)/DEP1/CAM/P22/TGGENCO/2024-25
KTPS-V Stage - CAM - Bearing Assembly for coarse ash slurry pump (Type:3/2C-AH) and Ash Disposal Pump Type:10/8 F-AH) of Ash Handling Plant during the year 2023-24 for Kothagudem Thermal Power Station-V&VI Stages, Paloncha, Bhadradri Kothagudem Dist. Value of the works: **Rs.15,68,570/-**. Scheduled Open & Closing Date: **06.06.2024 at 19:00 Hrs & 26.06.2024 at 15:30 Hrs.**

For further Details: "**www.tggenco.com & https://tender.telangana.gov.in**
DIPR RO No.463-PP/CL/Advt/1/2024-25, Dt. 12.06.2024

జిల్లా విద్యాశాఖాధికారి మరియు ఎక్స్ అఫీషియో,
జిల్లా ప్రాజెక్ట్ అధికారి, సమగ్ర శిక్షా, మహబూబాబాద్
షార్ట్ టెండర్ ప్రకటన తేది:12-06-2024
2024-25 విద్యా సంవత్సరమునకు మహబూబాబాద్ జిల్లాలో గల 16 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల (KGBVs) హాస్టళ్లకు, మహబూబాబాద్ మరియు 8 ఆదర్శ పాఠశాలల (మోడల్ స్కూల్స్) బాలికల హాస్టల్స్‌కు 1. కూరగాయలు, 2. పండ్లు, 3. గ్రుడ్లు, 4. చికెన్ & మటన్, 5. కిరాణా సామాగ్రి సరఫరా చేయుటకుగాను ఆసక్తిగల దుకాణదారులు/ అభ్యర్థుల నుండి టెండరు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తుదారులు **GST, Registration మరియు Service Tax పేమెంట్ చేసి ఉండవలెను.** తేది: 14-06-2024 నుండి 24-06-2024 సాయంత్రం 5.00 గంటల వరకు కూరగాయలు, పండ్లు, గ్రుడ్లు, చికెన్ & మటన్ మరియు కిరాణా సామాగ్రి టెండర్ దరఖాస్తు కొరకై డిమాండ్ డ్రాఫ్ట్ District Educational Officer, Mahabubabad వారి పేరు మీద తీసి దరఖాస్తులు పొందవలెను. టెండర్‌దారులు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందినవారై ఉండవలెను. టెండరు దరఖాస్తు వివరాలు దిగువ తెలియజేయబడినది.

Sl. No.	Name of the Items	EMD DD Amount in Rs.	DD Amount for Tender form in Rs.	DD in favour of	Remarks
1	Food Provisions	60000	3000	District Educational Officer, Mahabubabad	District Level
2	Vegetables	15000	1500		KGBV and Girls Hostels attached to Model Schools Level
3	Fruits	15000	1500		
4	Egg	15000	1500		
5	Chicken & Mutton	20000	2000		

పూర్తిచేసిన టెండర్ దరఖాస్తులను తేది: 25-06-2024 నుండి 27-06-2024 సాయంత్రం 5.00 గంటల వరకు కిరాణా సామాగ్రికి సంబంధించిన దరఖాస్తులను జిల్లా విద్యాశాఖాధికారి గారి కార్యాలయం నందు మరియు కూరగాయలు, పండ్లు, గ్రుడ్లు, చికెన్ & మటన్ టెండరు దరఖాస్తులను సంబంధిత KGBV పాఠశాలల స్పెషల్ ఆఫీసర్ మరియు సంబంధిత Girls Hostel ఇంచార్జ్ స్పెషల్ ఆఫీసర్‌కు అందజేయవలెను. తేది: 28-06-2024 నాడు హాజరైన టెండరుదారుల సమక్షంలో IDOC మహబూబాబాద్ నందు టెండర్లు తెరిచి నిర్ణయించబడును.
డి.డి లు కట్టినవారు మాత్రమే టెండర్లలో పాల్గొనవలెను ఇతర వివరాలకు జిల్లా విద్యాశాఖాధికారి మరియు ఎక్స్ అఫీషియో జిల్లా ప్రాజెక్ట్ అధికారి, సమగ్ర శిక్షా, మహబూబాబాద్ కార్యాలయములో సంప్రదించగలరు.
పైన తెలిపిన టెండరు తేదీలను పొడిగించుట మొదలగు సర్వ అధికారములు శ్రీయుత అదనపు కలెక్టర్ (LB) & DPC చైర్మన్ మహబూబాబాద్ గారికి కలవు.
సం/- జిల్లా విద్యాశాఖాధికారి మరియు (త) ఎక్స్‌అఫీషియో జిల్లా ప్రాజెక్ట్ అధికారి, సమగ్ర శిక్షా, మహబూబాబాద్
DIPR RO No.490-PP/CL/Advt/1/2024-25, Dt.12.06.2024

పత్తికి గరిష్ట ధర రూ.7,200

- వరికి గరిష్ట ధర క్వింటాకు రూ. 2,680
- మిరప పంటకు రూ. 16,500 ఉండొచ్చు
- 21 ప్రధాన పంటల అంచనా ధరలను విడుదల చేసిన వ్యవసాయ వర్సిటీ
- శాస్త్రీయంగా అధ్యయనం చేసి ధరల నిర్ధారణ



కొన్ని ప్రధాన పంటల ధరల అంచనాలు ఇలా...	
పంట	ధర (క్వింటాల్‌కు రూ.లో)
వరి (సాధారణం)	2,203-2,350
వరి (గ్రేడ్-ఏ)	2,290-2,680
మొక్కజొన్న	2,150-2,350
జొన్న	2,200-2,500
సజ్జ	1,990-2,270
రాగి	2,710-3,120
పెసర	7,200-7,500
కంది	9,500-9,800
మినుములు	7,090-7,580
వేరుశనగ	6,500-6,800
సోయా చిక్కుడు	4,700-5,000
పొద్దుతిరుగుడు	3,800-4,000
ఆముదం	5,300-5,600
పత్తి	6,600-7,200
మిరప	14,500-16,500
పసుపు	10,500-11,000

సాక్షి, హైదరాబాద్: వరి, పత్తి, కంది, మొక్కజొన్న, సోయాచిక్కుడు వంటి పంట ఉత్పత్తులకు మార్కెట్‌లో అధిక ధరలు లభిస్తాయి. ఈ విషయాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ వెల్లడించింది. శాస్త్రీయ పద్ధతుల్లో విశ్లేషణ చేసి ఈ ధరలను రూపొందించింది. 22 ఏళ్లుగా రాష్ట్రంలోని ప్రధాన మార్కెట్లలో నెలవారీగా ఉన్న 21 రకాల పంట దిగుబడుల ధరలను నమూనాగా తీసుకొని వాటి ఆధారంగా ధరల అంచనాలను సిద్ధం చేసింది. వాటి ఆధారంగా ఏఏ పంటలు వేస్తే ఏ మేరకు దిగుబడులు వస్తాయో, వాటి ఆదాయంపై రైతులకు అవగాహన పెరుగుతుందనే ఉద్దేశంతో ఈ మేరకు కసరత్తు చేసినట్టు చెబుతున్నారు.

- ఈ సీజన్‌లో పత్తి దిగుబడి వచ్చే నవంబర్-ఫిబ్రవరి మధ్య గరిష్ఠంగా క్వింటాకు రూ.7,200 వరకు ధర వస్తుందని వ్యవసాయ వర్సిటీ ప్రకటించింది. కనిష్ఠంగా రూ. 6,600 ఉంటుంది.
- వరి సాధారణ రకానికి నవంబర్-డిసెంబర్ మధ్య కాలంలో రూ. 2,203 నుంచి రూ. 2,350 ధర పలుకుతుంది. ఇక వరి గ్రేడ్‌ఏ రకానికి అదే కాలంలో రూ. 2,290 నుంచి రూ. 2,680 వరకు ధర పలుకుతుందని పేర్కొంది.
- మొక్కజొన్నకు అక్టోబర్-నవంబర్ మధ్యకాలంలో రూ. 2,150 నుంచి రూ. 2,350 వరకు ధర వస్తుంది.
- పంట రకం, నాణ్యత, అంతర్జాతీయ ధర లు, ఎగుమతులు, దిగుమతులు పరిమితుల మూలంగా ధరల్లో మార్పులు ఉండొచ్చు. ఆ ధరలను బట్టి రైతులు పంటలు వేసుకోవచ్చని వ్యవసాయ వర్సిటీ సూచించింది.

రైతులకు వ్యవసాయ వర్సిటీ సూచనలు

- రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్‌లో వర్షాలు సాధారణంకన్నా ఎక్కువగా కురిసే అవకాశం ఉంది. రైతులు నేలరకం, నీటివసతి, పెట్టుబడి లభ్యత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని పంటలు, పంట రకాలను ఎంపిక చేసుకోవాలి.
- తక్కువ కాలపరిమితి గల పెసరను పచ్చిరొట్టగా లేదా విత్తనపంటగా సాగు చేస్తే విత్తనంతో పాటుగా నేల సారవంతమవుతుంది.
- ఎంపిక చేసుకున్న దీర్ఘకాలిక వరి రకాలను జూన్ 20 తేదీ వరకు, మధ్యకాలిక రకాలను జూలై 10వ తేదీ వరకు, స్వల్పకాలిక రకాలను జూలై మొదటివారం నుంచి చివరి వరకు నారు పోసుకొని ప్రధాన పొలంలో నాటు కోవాలి.
- తెలంగాణ సోనా రకాన్ని జూలై మొదటి వారం నుంచి మాత్రమే నారు పోసుకోవాలి.
- వరి పంటను నేరుగా విత్తే పద్ధతిలో దమ్ము చేసిన పొలంలో విత్తనాలను వేసుకోవడం లేదా దుక్కి దున్నిన తర్వాత పొలంలో నేరుగా పొడి విత్తనాలను వేసుకోవడం పద్ధతిలో విత్తుకోవచ్చు. కూలీల సమస్య కూడా తగ్గించుకోవచ్చు.
- పత్తిని తేలిక నేలల్లో 50 నుంచి 60 మిల్లీమీటర్ల వర్షపాతం, బరువైన నేలల్లో 60 నుంచి 75 మిల్లీమీటర్ వర్షపాతం నమోదైన తర్వాత మాత్రమే విత్తనం వేసుకుంటే అధిక మొలక శాతం పొందొచ్చు. అధిక సాంద్రతలో పత్తి సాగు చేయడం ద్వారా ఎకరాకు రెండున్నర నుంచి మూడు క్వింటాళ్ల అధిక దిగుబడి పొందవచ్చు.
- అభివృద్ధి చేసిన నూతన కంది రకాలు 160 నుంచి 180 రోజుల పంటకాలంతో గొడ్డు మోతు తెగులు, ఎండు తెగులును తట్టుకొని అధిక దిగుబడులను ఇస్తుంది.
- మొక్కజొన్న సంకర రకాలు (డీహెచ్‌ఎం 117, డీహెచ్‌ఎం 121) ప్రైవేట్ హైబ్రిడ్లతో పోటీగా దీటైన దిగుబడులు ఇవ్వడమే కాకుండా విత్తన ఖరీదు కూడా తక్కువగా ఉంటుంది. కందితో అంతర పంటగా మొక్కజొన్న సాగు చేసుకోవాలి.
- సోయా చిక్కుడును జూన్ 30వ తేదీలోపు విత్తనం వేసుకోవాలి. జూలై మాసంలో విత్తితే దిగుబడి తగ్గిపోతుంది.

ముందస్తు బెయిల్ ఇవ్వండి

- హైకోర్టులో మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడి పిటిషన్
- నేడు విచారణ జరిగే అవకాశం

సాక్షి, హైదరాబాద్: జూబ్లీహిల్స్ హిట్ అండ్ రన్ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహిల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 2022, ఫిబ్రవరి 17 రాత్రి 8 గంటల ప్రాంతంలో జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 45లో ఓ కుటుంబం డివైడర్ దాటుతుండగా కేబుల్ బ్రిడ్జి మీదుగా వచ్చిన థార్ వాహనం వారిని ఢీ కొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు గాయపడగా ఓ చిన్నారి మృతి చెందాడు. కారులోని ముగ్గురు యువకులు అక్కడి నుంచి పరారయ్యారు. ఘటనకు కారణమైన థార్ వాహనంపై అప్పటి బోధన్ ఎమ్మెల్యే షకీల్ పేరుతో ఎమ్మెల్యే స్టిక్కర్ ఉండటం చర్చనీయాంశంగా మారింది. దర్యాప్తు జరిగే సమయంలోనే కారు నడిపింది తానేనంటూ ఆఫ్రాన్ అనే యువకుడు పోలీసుల ముందు లొంగిపోయాడు. ప్రమాదంపై జూబ్లీహిల్స్ పోలీసులు 304ఏ, 337 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అయితే ప్రగతి భవన్ వద్ద డిసెంబర్‌లో బ్యారికేడ్లను ఢీకొట్టిన కేసులో రాహిల్‌ను అరెస్టు చేసిన సందర్భంగా జూబ్లీహిల్స్ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. అప్పట్లోనూ కారు నడిపింది రాహిల్ అని, ప్రమాదం జరగ్గానే అక్కడి నుంచి పరారై తన స్థానంలో ఆఫ్రాన్‌ను ముందుంచినట్లు పోలీసులు అనుమానించారు. బాధితుల నుంచి మరోమారు వాంగ్మూలాన్ని తీసుకుని వాహనం నడిపింది రాహిల్ అని పోలీసులు నిర్ధారించుకున్నారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ రాహిల్ హైకోర్టును ఆశ్రయించారు. తనను అరెస్టు చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని ఏప్రిల్‌లో రాహిల్ పిటిషన్ దాఖలు చేయగా, ఆ మేరకు హైకోర్టు ఉపశమన ఆదేశాలిస్తూ.. ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవాలని సూచించింది. దీంతో ఆయన ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు నేడు విచారణ చేపట్టే అవకాశం ఉంది.

కొత్త చట్టాల్లో ప్రమాదకర అంశాలు

కేంద్ర మంత్రులకు బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ లేఖ

సాక్షి, హైదరాబాద్: భారత క్రిమినల్ జస్టిస్ వ్యవస్థలో సంస్కరణలు, ఆధునికీకరణను తాము స్వాగతిస్తున్నామని, అయితే వాటిలోని కొన్ని అంశాలు ప్రమాదకరంగా ఉన్నాయని బీఆర్ఎస్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం గత ఏడాది తెచ్చిన భారతీయ న్యాయసంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ చట్టాలు అమల్లోకి రాకముందే అందులో అభ్యంతరకర అంశాలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, న్యాయ శాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్‌కు వినోద్ కుమార్ బుధవారం లేఖ రాశారు. క్రిమినల్ జస్టిస్ వ్యవస్థలో తెచ్చిన సంస్కరణలను హిందీలో పేర్కొనడం రాజ్యాంగంలోని 348కు విరుద్ధమని, హిందీయేతర రాష్ట్రాల ప్రజలు ఆయా చట్టాల్లోని అంశాలను అపార్థం చేసుకునే ఇంగ్లిష్‌లోనూ ప్రచురించాలన్నారు. చట్టాల రూపకల్పనలో రాష్ట్ర ప్రభుత్వాలు, న్యాయ, పోలీసు, బార్ కౌన్సిళ్లు, న్యాయవాదుల సంఘాలు తదితర భాగస్వామ్య పక్షాలతో సంప్రదింపులు జరపకుండానే ఏకపక్షంగా వ్యవహరించారని పేర్కొన్నారు. పోలీసులకు విస్తృత అధికారులు ఇవ్వడం, డిజిటల్ సాక్ష్యాల్లో వ్యక్తిగత గోప్యతను పట్టించుకోకపోవడం, జీరో ఎఫ్ఐఆర్‌ల విషయంలో నిష్పాక్షికతకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం తదితర లోపాలు కొత్త చట్టాల్లో ఉన్నాయన్నారు. ఇప్పటికే కొత్త చట్టాలపై కొందరు కేరళ కోర్టును ఆశ్రయించారని, తాము పేర్కొన్న అంశాలను పరిగణనలోకి తీసుకోని పక్షంలో కోర్టును ఆశ్రయిస్తామని వినోద్ కుమార్ కేంద్ర మంత్రులకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

జేకే ఓసీలో జల విద్యుత్ కేంద్రం

- సింగరేణికి నివేదిక సమర్పించిన టాటా కన్సల్టెన్సీ
- ప్రాభవం కోల్పోతున్న ఇల్లెందుకు మంచిరోజులు



పంప్డ్ స్టోరేజీ హైడల్ ప్రాజెక్టు పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను చూస్తున్న సింగరేణి అధికారులు

సాక్షి ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం: బొగ్గు గనుల మూతతో గత ప్రాభవాన్ని కోల్పోతున్న ఇల్లెందుకు తిరిగి మంచిరోజులు రాబోతున్నాయి. రాష్ట్రంలోనే తొలి పంప్డ్ స్టోరేజీ హైడల్ ప్రాజెక్టు నిర్మాణానికి ఈ పట్టణం ప్రయోగశాల కానుంది. ఇల్లెందు ఏరియాలో మూతపడిన జవహర్‌ఖని(జేకే) ఉపరితలగనిలో పంప్డ్ స్టోరేజ్ హైడల్ ప్రాజెక్ట్‌ను ప్రయోగాత్మకంగా ప్రారంభించబోతున్నట్టు సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్‌ఎం) డి.సత్యనారాయణరావు తెలిపారు. సంస్థలో మూసివేసిన ఉపరితల గనులను సద్వినియోగం చేసుకొని, వాటి ద్వారా జల విద్యుత్ ఉత్పత్తి చేపట్టాలని సంస్థ నిర్ణయించింది. ఈ మేరకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాల్సిందిగా టాటా కన్సల్టెన్సీకి బాధ్యతలు అప్పగించింది. దీంతో టాటా సంస్థ ప్రతినిధులు జూన్ 10న ఇల్లెందులో క్షేత్రస్థాయిలో పర్యటించారు. అనంతరం పంప్డ్ స్టోరేజీ హైడల్ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి నిర్మాణ వ్యయం, ఉత్పత్తి అయ్యే విద్యుత్, లాభనష్టాలు తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులకు బుధవారం వివరించారు. టాటా సంస్థ వెల్లడించిన వివరాలపై సంతృప్తి చెందిన సింగరేణి అధికారులు జల విద్యుత్ కేంద్ర నిర్మాణానికి సానుకూలత వ్యక్తం చేశారు.

అనుకూలతలివే..

ఇల్లెందులో జేకే ఓపెన్‌కాస్ట్ గనిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. ఈ గనికి సమీపంలోనే ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి దగ్గర 39 మెగావాట్ల సోలార్ విద్యుత్ కేంద్రం అందుబాటులో ఉంది. ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్ ద్వారా మూతపడిన జేకే ఓసీలోని నీటిని పగటివేళ మోటార్ల సాయంతో తోడి ఉపరితలంలో స్టోర్ చేస్తారు. సాయంత్రం విద్యుత్‌కు డిమాండ్ ఎక్కువగా ఉండే సమయంలో ఆ నీటిని గనిలోని పల్లపు ప్రాంతానికి పంపుతారు. నీరు కిందకు వెళ్లే మార్గమధ్యలో టర్బైన్లు ఏర్పాటు చేయడం ద్వారా జల విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. ఈ ప్రాజెక్టు అమల్లోకి వస్తే తెలంగాణలో తొలి పంప్డ్ స్టోరేజీ హైడల్ ప్రాజెక్టుగా గుర్తింపు పొందుతుంది. ఏపీలో ఇప్పటికే గ్రీన్‌కో సంస్థ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాలో 1,680 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ హైడల్ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. ఈ ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తయ్యాయి. రాబోయే రోజుల్లో ఈ విధానంలో సానుకూల ఫలితాలు వస్తే సింగరేణికి విద్యుత్ ఉత్పత్తిలో మరో సువర్ణావకాశం చేజిక్కినట్టే అవుతుంది.

అచ్చంపేట మున్సిపల్ కాంగ్రెస్ కైవసం

అచ్చంపేట(నాగర్ కర్నూల్): నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో బీఆర్ఎస్‌కు షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గింది. అచ్చంపేట మున్సిపల్ కార్యాలయంలో బుధవారం అవిశ్వాస ఓటింగ్ నిర్వహించగా రిటర్నింగ్ అధికారిగా ఆర్డీఓ మాధవి వ్యవహరించారు. అవిశ్వాస సమావేశానికి ఎక్స్‌అఫీషియో సభ్యులుగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో పాటు 16 మంది కౌన్సిలర్లు హాజరై ఓటింగ్‌లో పాల్గొన్నారు. 20 మంది కౌన్సిలర్లు ఉన్న మున్సిపల్‌లో చైర్మన్‌తో పాటు మరో ముగ్గురు కౌన్సిలర్లు అవిశ్వాస ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. ఎమ్మెల్యేతో పాటు హాజరైన (బీజేపీ కౌన్సిలర్‌తో సహా) కౌన్సిలర్లు చేయి ఎత్తి అవిశ్వాసానికి మద్దతు తెలిపారు. మొత్తం 17 మంది సభ్యులు అవిశ్వాసానికి మద్దతు తెలపడంతో అవసరమైన మెజార్టీ ప్రకారం అవిశ్వాసం నెగ్గినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఈ ఫలితాలను కలెక్టర్‌కు నివేదిస్తామని, తదుపరి ఉత్తర్వుల మేరకు నూతన మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరుగుతుందని ఆర్డీఓ తెలిపారు.

చెల్లని బీఆర్ఎస్ విప్

మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు ఆ పార్టీ అధిష్టానం విప్ జారీ చేసింది. అయితే ఎన్నికకు 24 గంటల ముందు విప్ జారీ చేయాల్సి ఉండగా... గంట ఆలస్యంగా 12 గంటలకు అందజేయడంతో అది చెల్లదని ఆర్డీఓ ప్రకటించారు. చైర్మన్ పీఠం ఆశిస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్ గార్లపాటి శ్రీనివాసులుకు చైర్మన్ పదవి దక్కే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జిల్లాలో ఇప్పటికే కొల్లాపూర్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకుంది.

సబ్యసాచి ఘోష్‌కి పశుసంవర్ధక శాఖ బాధ్యతలు

సాక్షి, హైదరాబాద్: యువజన అభివృద్ధి, పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శి సబ్యసాచి ఘోష్‌కు రాష్ట్ర పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య శాఖ ముఖ్యకార్యదర్శిగా అదనపు బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధర్ సిన్హా పదవీకాలం గురువారంతో ముగియనుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం, వరంగల్
టెలి/ఫ్యాక్స్: 0870-2460286
Roc.No.D/841/2024 **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**
దిగువ తెలిపిన పనుల కోసం టెండరు కోరబడుచున్నది: పనుల పేరు: రూ. 343.00 లక్షల అంచనా వ్యయంతో 3 పనులు. బయానా: టెండరు సమయంలో అంచనా వ్యయంలో 1%. బిడ్ దాఖలు ప్రారంభ తేది & సమయం: 13-06-2024 మ. 12.00 గం. బిడ్ దాఖలు ముగింపు తేది & సమయం మరియు సాంకేతిక బిడ్ తెరుచు తేది & సమయం: 20-06-2024 మ. 3.00 గం. ఆర్థిక బిడ్ తెరుచు తేది & సమయం: 20-06-2024 మ. 3.00 గం. పూర్తి వివరాలను www.tender.eprocurement.gov.in లో చూడవచ్చును. శ్రీ షేక్ రిజ్వాన్ బాషా I.A.S., వైస్ చైర్మన్. సం/- వైస్ చైర్మన్, KUDA, వరంగల్
DIPR RO No. 481-PP/CL/ADVT/1/2024-25, Dt: 12-06-2024

తెలంగాణ ప్రభుత్వం
మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
NIT No.: కొటేషన్ నోటీస్ నం. 02/SE/MRDCL/2024-25, తేది : 11.06.2024
పని పేరు : మూసీ రివర్ బౌండరీ & బఫర్‌పై లభించే డేటాతో DGPS ఇన్‌స్ట్రుమెంట్ ఉపయోగిస్తూ స్టేక్‌అవుట్ పాయింట్స్ అమర్చుట కోసం సీల్డ్ కొటేషన్లు కోరబడుచున్నవి. బిడ్ల (సీల్డ్ కొటేషన్లు) స్వీకరణకు చివరి తేది & సమయం : 18.06.2024 సా.04.00 గం. అధికారి పేరు, చిరునామా, సెల్ : సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, MRDCL, 9701365504. గమనిక : స్పెసిఫికేషన్‌ను వెబ్‌సైట్ https://musi.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును మరియు సీల్డ్ కొటేషన్లను సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, MRDCL, DCC కాంప్లెక్స్, బ్లాక్ E, 2వ అంతస్తు, తార్నాక, హైదరాబాద్-07లో 18.06.2024న లేదా అలోగా దాఖలు చేయాలి.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, MRDCL
DIPR RO No.483-PP/CL/Advt/1/2024-25, Dt: 12.06.2024

తెలంగాణ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, PR రీజియన్, వరంగల్
1) టెండరు ప్రకటన : తేది : 11.06.2024
PMGSY, CRR, FDR, 15TH & CDP గ్రాంటుల క్రింద మంజూరైన అంచనా వ్యయం రూ.17.13 కోట్లతో (08) NITలు కలిగి టెండరు ప్రకటనలో చూపిన పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంపై ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంపై యాదృచ్ఛికంగా SE PR వరంగల్ ద్వారా అప్‌లోడ్ చేయబడతాయి మరియు ప్రతీ NIT ప్రచురించిన తేదీ నుండి (7) స్పష్టమైన పని రోజుల చెల్లుబాటు కాలంతో 13.06.2024 నుండి 30.06.2024 వరకు ఆన్‌లైన్‌లో లభిస్తాయి. ఇతర వివరాలను ఆన్‌లైన్‌లో https://tender.telangana.gov.in లో చూడవచ్చును మరియు SE PR రీజియన్ వరంగల్ ఇమెయిల్ ID: seprwglrrn2022@gmail.com నుండి కూడా పొందవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ PR రీజియన్, వరంగల్
DIPR RO No. 58-DP/CL/Advt/1/2024-25, Dt: 12.06.2024

వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయము కోదాడ, జిల్లా: సూర్యాపేట
టెండర్ నోటీసు
లేఖ నెం. వ్య.మా.క./కో/ఏ/టెండరు/15/2024-25. తేది: 11-06-2024
కోదాడ మార్కెట్ యార్డులో ఈ క్రింద తెలిపిన పనుల నిర్వహణకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు (తేది: 01-07-2024 నుండి 30-06-2025 కాలపరిమితికి) ఆహ్వానించనైనది.
క్ర.సం.: 1, పని పేరు: పారిశుద్ధ్య నిర్వహణ (యార్డు క్లీనింగ్), షెడ్యూల్ ధర రూ: రూ. 3,000/-, ధరావత్తు రూ:- రూ. 10,000/-లు. ధరావత్తు: రూ. 10,000/-లు డి.డి. ద్వారా Selection Grade Secretary, Agril. Market Committee, Kodad. గారి పేరున సమర్పించగలరు. షెడ్యూళ్ళ అమ్మకం:- తేది: 14-06-2024 నుండి 19-06-2024 వరకు (టెండర్ షెడ్యూల్ ధర మొత్తము రూపాయలు తిరిగి చెల్లించబడదు మరియు మరొకరి పేరున మార్చబడదు) టెండర్ షెడ్యూళ్ళ సమర్పించుట:- 19-06-2024 ఉ. 10-30 గం. నుండి మ. 3-00 గం. వరకు స్వీకరించబడును. టెండర్ షెడ్యూళ్ళ తెరుచుట: 19-06-2024 మ. గం. 3-30 ని॥లకు. టెండర్ షెడ్యూల్ మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయము పని దినములలో సంప్రదించగలరు. టెండరు అమోదించుటకు లేదా ఏ కారణము చూపకనే తిరస్కరించుటకు లేదా వాయిదా/రద్దు చేయుటకు ఈ క్రింది సంతకముదారునకు అధికారం కలదు.
సం/- ఉన్నత శ్రేణి కార్యదర్శి (పూ.అ.భా.), వ్యవసాయ మార్కెట్ కమిటి, కోదాడ.
DIPR RO NO.479-PP/CL/ADVT/1/2024-25, Dt: 12-06-2024

జిల్లా సమన్వయాధికారి గారి కార్యాలయము
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయముల సంస్థ, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా
Rc.No.S1/DCO-KBA/Tenders/2024 **టెండరు ప్రకటన** తేది: 11-06-2024
2024-2025 విద్యా సంవత్సరమునకు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని (5) తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ జూనియర్ కళాశాలలకు క్రింద తెలుపబడిన ఆహార పదార్థములు మరియు ఇతరములు సరఫరా చేయుటకై అనుభవము మరియు ఆసక్తి గల వారి నుండి సీల్డ్ టెండర్లు కోరడమైనది. పాఠశాల/కళాశాలల వివరములు: (1) సిర్పూర్-టి (బాలుర), (2) సిర్పూర్-టి (బాలికలు), (3) కాగజ్ నగర్ (సిర్పూర్-టి వద్ద) (బాలికలు), (4) రెబ్బెన (బాలికలు), (5) ఆసిఫాబాద్ (బాలుర). టెండర్ వివరములు: ఆహార పదార్థములు మరియు ఇతరములు (1) కిరాణా సరుకులు, (2) కోడిగుడ్లు, (3) కూరగాయలు & పండ్లు, (4) కోడి మాంసము & మేక మాంసము, (5) స్టేషనరీ సామాగ్రి, (6) క్యాటరింగ్ కాంట్రాక్టు, (7) సైన్సు ల్యాబ్ మెటీరియల్ మొదలగునవి. కావున ఆసక్తి గలవారు రూ.1000/- SBI ద్వారా PRINCIPAL, TSWRS/JC (B), SIRPUR-T వారి పేరున D.D ని తప్పనిసరిగా SBI Branch: SIRPUR-T లో చెల్లుబాటు అగునట్లు తీసిన దానిని దరఖాస్తుతో జతపరిచి కావలసిన టెండరు షెడ్యూలును PRINCIPAL, TSWRS/JC (B), SIRPUR-T వారి వద్ద నుండి తేది: 13.06.2024 ఉ.11.00 గం. నుండి మ.03.00 గం. వరకు అన్ని కార్యాలయ పనిదినములలో మరియు ఆదివారం కూడా పొందవచ్చును. టెండరు ఫారములు అమ్ముటకు చివరి తేది: 22.06.2024 మ.03.00 గం.లకు. టెండరు EMD, Security Deposit, టెండరు నియమ నిబంధనలు ఇతర వివరములు టెండరు ఫారంలో తెలుపబడినవి. పూర్తి చేసిన టెండరు ఫారములు సమర్పించుటకు చివరి తేది: 22.06.2024 సా.05.00 గంటల లోపు PRINCIPAL, TSWRS/JC (B), SIRPUR-T కార్యాలయములో ఏర్పాటు చేసిన సీల్డ్ టెండరు బాక్స్‌లో వేయగలరు. ఇట్టి సీల్డ్ టెండర్లు శ్రీయుత అడిషనల్ కలెక్టర్, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వారి కార్యాలయములో తేది: 24.06.2024 ఉ.11.00 గంటలకు DPC సభ్యుల మరియు హాజరుగా యున్న ఆయా టెండరుదారుల సమక్షంలో తెరువబడును. ఇట్టి టెండర్లను వాయిదా వేయుటకు గాని, రద్దు పరచుటకుగాని, శ్రీయుత అడిషనల్ కలెక్టర్/ చైర్మన్ DPC కుమురంభీం జిల్లా గారికి పూర్తి అధికారము కలదు. గమనిక: ఇంతకు పూర్వం TGSWREIS పాఠశాలల్లో కాంట్రాక్టు చేసిన వారి యొక్క సేవలు సంతృప్తికరంగా లేనిచో వారిని ప్రోత్సహించబడదు. పూర్వం పనిచేసిన పాఠశాల యొక్క ప్రిన్సిపాల్ నుండి Satisfactory Certificate జత చేయవలసి ఉంటుంది.
సం/- District Co-Ordinator, TGSWREI SOCIETY, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా
సం/- అడిషనల్ కలెక్టర్/చైర్మన్, DPC, DSWREIS, కొమురంభీం జిల్లా
DIPR RO No.435-PP/CL/Advt/1/2024-25, Dt.12.06.2024

GOVERNMENT OF INDIA
DEPARTMENT OF ATOMIC ENERGY
HEAVY WATER PLANT (MANUGURU)
NOTICE INVITING e-TENDERS
The General Manager, HWP (M), for and on behalf of President of India, invites online item rate bids, in two bid system for the following work(s).
eNIT No: **HWPM/CIVIL/COL/NIT/2024/24**, Name of work : **Clearing of drain chokes in and around the Residential & Public buildings at HWPM colony for the years 2024-2026.** Estimated cost: **Rs. 27,93,000/-, Period of completion:** 24 months, Last time and Date of submission of bid : **Up to 18:00 Hrs on 22.06.2024.**
The bid forms and other details can be obtained from the website **https://eprocure.gov.in/eprocure/app .**
The notice is also available on **www.hwb.gov.in.**
Sd/-
HWP(M)/Admn(G)/NIT/19/2024/367. Dt. 12/06/2024. (Signature of Tender inviting authority)

GOVERNMENT OF INDIA
DEPARTMENT OF ATOMIC ENERGY
HEAVY WATER PLANT (MANUGURU)
NOTICE INVITING e-TENDERS
The General Manager, HWP (M), for and on behalf of President of India, invites online item rate bids, in two bid system for the following work(s).
eNIT No: **HWPM/CIVIL/COL/NIT/2024/25**, Name of work : **Maintenance of play grounds (Cricket ground, Hockey ground, joggers' park and CISF unit line area) in HWPM colony for the year 2024-2026.** Estimated cost: **Rs. 37,31,000/-, Period of completion:** 24 months, Last time and Date of submission of bid : **Up to 18:00 Hrs on 22.06.2024.**
The bid forms and other details can be obtained from the website **https://eprocure.gov.in/eprocure/app .**
The notice is also available on **www.hwb.gov.in.**
Sd/-
HWP(M)/Admn(G)/NIT/19/2024/366. Dt. 12/06/2024. (Signature of Tender inviting authority)

GOVERNMENT OF INDIA
DEPARTMENT OF ATOMIC ENERGY
HEAVY WATER PLANT (MANUGURU)
NOTICE INVITING e-TENDERS
The General Manager, HWP (M), for and on behalf of President of India, invites online item rate bids, in two bid system for the following work(s).
eNIT No: **HWPM/CIVIL/COL/NIT/2024/26**, Name of work : **Repair and Maintenance jobs in HWPM colony for the year 2024-2026.** Estimated cost: **Rs. 47,91,000/-, Period of completion:** 24 months, Last time and Date of submission of bid : **Up to 18:00 Hrs on 22.06.2024.**
The bid forms and other details can be obtained from the website **https://eprocure.gov.in/eprocure/app .**
The notice is also available on **www.hwb.gov.in.**
Sd/-
HWP(M)/Admn(G)/NIT/19/2024/371. Dt. 12/06/2024. (Signature of Tender inviting authority)

49 కువైట్‌లో భారీ అగ్నిప్రమాదం... మంది దుర్మరణం

మృతుల్లో 42 మంది భారతీయులే! ● 50 మందికి గాయాలు

దుబాయ్: గల్ఫ్ దేశం కువైట్‌లో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఏకంగా 49 మంది మరణించారు. వీరిలో ఏకంగా 42 మంది భారతీయులేనని సమాచారం. మరో 50 మందికిపైగా గాయపడ్డారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం కనిపిస్తోంది. బాధితుల్లో ఎక్కువమంది కేరళకు చెందినవారని సమాచారం. తమిళనాడు, ఉత్తరాది రాష్ట్రాలకు చెందినవారు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఉపాధి కోసం వలస వచ్చి ప్రాణాలు పోగొట్టుకోవడం తీవ్ర విషాదానికి గురిచేసింది. కువైట్ దక్షిణ అహ్మదీ గవర్నరేట్‌లో మాంగాఫ్ ప్రాంతంలోని ఆరు అంతస్తుల భవనంలో బుధవారం తెల్లవారుజామున 4.30 గంటలకు ఈ ప్రమాదం జరిగినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. తొలుత వంటగది నుంచి మంటలు వ్యాపించినట్లు తెలియజేశారు. ఈ భవనంలో 200 మందికిపైగా భవన నిర్మాణ కార్మికులు నివసిస్తున్నారు. వివిధ దేశాల నుంచి వలస వచ్చిన వీరంతా ఎన్‌బీటీసీ గ్రూప్ అనే నిర్మాణ సంస్థలో పని చేస్తున్నారు. కార్మికుల వసతి కోసం ఈ సంస్థ సదరు భవనాన్ని అద్దెకు తీసుకుంది. మృతులు 20 నుంచి 50 ఏళ్ల లోపు వారేనని అరబ్ టైమ్స్ పత్రిక వెల్లడించింది. అగ్నిమాపక సిబ్బంది చాలాసేపు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాద సమయంలో కార్మికులు నిద్రలో ఉన్నారు. దట్టమైన పొగ వ్యాపించింది. దాన్ని పీల్చడం వల్లే ఎక్కువ మంది మరణించారు.


అగ్నిప్రమాదం జరిగిన భవనం నుంచి దట్టంగా వెలువడుతున్న పొగ

క్షతగాత్రులకు ఆసుపత్రిలో చికిత్స

అగ్నిప్రమాదంలో చాలామంది భారతీయులు మరణించడంపై కువైట్‌లోని భారత రాయబార కార్యాలయం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ నెంబర్ +965-65505246 ఏర్పాటు చేసింది. సహాయం, సమాచారం అవసరమైన వారు తమను సంప్రదించాలని సూచించింది. బాధితులకు అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించింది. కువైట్ మొత్తం జనాభాలో భారతీయులు 21 శాతం(10 లక్షలు) ఉంటారు. కువైట్‌లోని మొత్తం కార్మికుల్లో 30 శాతం మంది(దాదాపు 9 లక్షలు) భారతీయులే కావడం విశేషం. అగ్నిప్రమాదంలో మరణించినవారికి భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ సంతాపం ప్రకటించారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మాంగాఫ్ ప్రాంతంలోని ఘటనా స్థలాన్ని భారత రాయబారి ఆదర్శ్ స్వాయికా సందర్శించారు. గాయపడి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న భారతీయులను పరామర్శించారు. తగిన సాయం అందిస్తామని భరోసా కల్పించారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించే విషయంలో కువైట్ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. బాధితుల్లో కొందరి ఆరోగ్య పరిస్థితి విషమంగా, మరికొందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వివరించారు.

యాజమాన్యం దురాశకు అమాయకులు బలి

మాంగాఫ్ భవన యజమానిని తక్షణమే అరెస్టు చేయాలని కువైట్ ఉప ప్రధానమంత్రి షేక్ ఫహద్ అల్–యూసుఫ్ అల్–సబా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్మికులకు తగిన భద్రత కల్పించని భవన నిర్మాణ కంపెనీ యజమానికి సైతం అరెస్టు చేయాలన్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కంపెనీ యాజమాన్యంతోపాటు భవన యజమాని దురాశ వల్ల అమాయకులు బలయ్యారని ఆయన విమర్శించారు. ఒకే భవనంలో పెద్ద సంఖ్యలో కార్మికులు నివసించడం నిబంధనలకు విరుద్ధమేనని చెప్పారు. ఇలాంటి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అగ్నిప్రమాదానికి బాధ్యులుగా గుర్తించి పలువురు అధికారులను కువైట్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి

హుటాహుటిన కువైట్‌కు మంత్రి రాజవర్ధన్ సింగ్

కువైట్ అగ్నిప్రమాదం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రమాదంలో ఆప్తులను కోల్పోయిన వారికి సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. కువైట్ భారత రాయబార కార్యాలయం సహాయక చర్యల్లో నిమగ్నమైందని 'ఎక్స్'లో మోదీ పోస్టు చేశారు. ఈ ఉదంతంపై ఆయన ఉన్నత స్థాయి సమీక్ష జరిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ప్రధాని ఆదేశాల మేరకు విదేశాంగ శాఖ సహాయమంత్రి కీర్తివర్ధన్ సింగ్ కువైట్‌కు బయలుదేరారు. సహాయ చర్యలను ఆయన స్వయంగా పర్యవేక్షిస్తారు. మృతుల్లో మలయాళీలు ఎక్కువగా ఉన్నారన్న వార్తల నేపథ్యంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అప్రమత్తమయ్యారు. కేంద్రం వెంటనే తగిన సాయం అందించాలని, బాధితులను ఆదుకోవాలని కోరుతూ విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌కు లేఖ రాశారు.

నేడు ఇటలీకి మోదీ

జీ–7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని

న్యూఢిల్లీ: జీ7 అత్యాధునిక ఆర్థిక వ్యవస్థల శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. ఇందుకోసం జీ7 సదస్సుకు ఆతిథ్యమిస్తున్న ఇటలీకి గురువారం ప్రధాని మోదీ బయల్దేరనున్నారు. మూడోసారి ప్రధానిగా పగ్గాలు స్వీకరించాక మోదీ మొట్టమొదటి విదేశీ పర్యటన ఇదేకావడం విశేషం. గత ఏడాది భారత సారథ్యంలో ముగిసిన జీ20 శిఖరాగ్ర సమావేశాల తర్వాత జరుగుతున్న సదస్సు కావడంతో ఈ భేటీలో తీసుకునే నిర్ణయాలపై ప్రపంచ దేశాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ఇటలీలోని అపూలియో ప్రాంతంలోని విలాసవంత బోర్గో ఎగ్నాజియా రిసార్ట్‌లో జీ7 శిఖరాగ్ర సదస్సు జూన్ 13వ తేదీ నుంచి 15వ తేదీదాకా జరగనుంది. ఉక్రెయిన్ యుద్ధంతోపాటు ఇజ్రాయెల్ దాడులతో శిథిలమవుతున్న గాజా స్ట్రిప్‌ను ఆదుకునేందుకు, యుద్ధాలను ఆపేందుకు అధినేతలు సమాలోచనలు జరపనున్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మేక్రాన్, జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో, ఇటలీ మహిళా ప్రధాని జార్జియా మెలానీ తదితర అగ్రనేతలు ఈ భేటీకి హాజరవుతున్నారు. రష్యా భీకర దాడులను ఎదుర్కొంటున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ సైతం ఒక సెషన్‌లో పాల్గొని రష్యాపై విమర్శల వర్షం కురిపించనున్నారు. మోదీ విదేశీ పర్యటన వివరాలను భారత విదేశాంగ శాఖ కార్యదర్శి వినయ్ ఖ్వాత్రా వెల్లడించారు. ''చర్చలు, సంప్రతింపుల ప్రక్రియ ద్వారా ఉక్రెయిన్, హమాస్–ఇజ్రాయెల్ యుద్ధాలకు ముగింపు పలికేందుకు భారత్ ఎప్పటిలాగే సదా సిద్ధంగా ఉంది' అని ఖ్వాత్రా చెప్పారు. స్విట్జర్లాండ్‌లో జరగబోయే శాంతి సదస్సులోనూ భారత్ ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. అయితే భారత్ తరఫున ఎవరు హాజరవుతారనే వివరాలను ఆయన వెల్లడించలేదు.

గాంధీజీ ప్రతిమ వద్ద ఖలిస్తానీ రాతలు

ఇటలీలో మోదీ గురువారం పర్యటన మొదలుకానున్న ఒక్క రోజు ముందే అక్కడి గాంధీజీ ప్రతిమ వద్ద ఖలిస్తానీ మద్దతుదారులు వేర్పాటువాద రాతలు రాశారు. కెనడాలో హత్యకు గురైన ఖలిస్తానీ వేర్పాటువాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ అనుకూల నినాదాలనూ ప్రతిమ పీఠం వద్ద నలుపురంగుతో రాశారు. ప్రతిమను ఆవిష్కరించిన కొద్దిసేపటికే వేర్పాటువాదులు ఈ చర్యలకు తెగబడ్డారు. వేర్పాటువాదుల దుశ్చర్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. తగిన చర్యలు తీసుకోవాలని ఇటలీ అధికారులకు సూచించామని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి వినయ్ ఖ్వాత్రా చెప్పారు. వెంటనే స్థానిక యంత్రాంగం ఘటనాస్థలికి చేరుకుని ఖలిస్తానీ రాతలను తుడిచేసింది.



గాంధీ ప్రతిమపై రాసిన వేర్పాటువాద నినాదాలు

బెల్ట్‌తో కొట్టి.. చితకబాది... పొట్టన పెట్టుకున్నాడు!

కన్నడ నటుడు దర్శన్ నిర్వాకం

బెంగళూరు: కర్ణాటకలో సంచలనం సృష్టించిన ఫార్మసీ ఉద్యోగి రేణుస్వామి హత్య కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం కన్నడ నటుడు దర్శన్, అతని అభిమానులు రేణుస్వామిని దారుణంగా కొట్టి చంపారు! రేణుస్వామికి తగిన 'బుద్ధి' చెప్పాలంటూ నటి పవిత్ర దర్శన్‌ను ఉసిగొల్పిందని తెలుస్తోంది. తన అభిమాన సంఘాల సమన్వయకర్త రాఘవేంద్రను ఈ పనికి దర్శన్ పురమాయించారు. రాఘవేంద్ర తన భర్తను ఇంటి సమీపంలో వాహనం ఎక్కించుకుని తీసుకెళ్లాడని రేణుస్వామి భార్య చెప్పారు. అతన్ని బెంగళూరు సమీపంలో ఒక షెడ్డులో దర్శన్ బెల్ట్‌తో చితకబాదారు. అభిమానులు కర్రలతో కొట్టారు. ఎముకలు విరిగి, సున్నిత ప్రాంతాల్లో అంతర్గత గాయాలై రేణుస్వామి అక్కడికక్కడే మరణించారు. మృతదేహాన్ని మురికి కాలువలో పడేశారు. దాన్ని వీధి కుక్కలు తినడం చూసి ఫుడ్ డెలివరీ బాయ్ పోలీసులకు సమాచారమిచ్చారు. ఈ కేసులో దర్శన్, పవిత్రతో పాటు 13 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వారందరినీ బుధవారం ఘటనా స్థలికి తీసుకెళ్లి సీన్ రీ కన్‌స్ట్రక్ట్ చేశారు.

వయనాడ్.. రాయ్‌బరేలీ... తేల్చుకోలేకపోతున్నా: రాహుల్

కేంద్రంలో బలహీన ప్రభుత్వం ● కేరళ పర్యటనలో వ్యాఖ్యలు

మలప్పురం/వయనాడ్: వయనాడ్, రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానాల్లో ఏది వదులుకోవాలో ఎటూ తేల్చుకోలేకపోతున్నానని, ప్రస్తుతం డైలమాలో ఉన్నానని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పారు. తాను ఎలాంటి నిర్ణయం తీసుకున్నప్పటికీ రెండు నియోజకవర్గాల ప్రజలు సంతోషిస్తారని అన్నారు. తనను వరుసగా రెండోసారి గెలిపించిన వయనాడ్ ప్రజలకు రాహుల్ కృతజ్ఞతలు తెలియజేశారు. రాహుల్ గాంధీ బుధవారం కేరళలో పర్యటించారు. మలప్పురం, వయనాడ్ జిల్లాల్లో బహిరంగ సభల్లో మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆయన కేరళకు రావడం ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీపై రాహుల్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. మోదీకి వచ్చినట్లుగా తనకు భగవంతుడి నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని చెప్పారు. దేశంలోని ఎయిర్‌పోర్టులను, విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను అదానీకి అప్పగించాలంటూ మోదీని దేవుడి ఆదేశించాడని ఎద్దేవా చేశారు. ''నేను ఒక సాధారణ మనిషిని. పేద ప్రజలే నాకు దేవుళ్లు. జనంతో మాట్లాడుతుంటా. నేనేం చేయాలో వారు చెబుతుంటారు'' అంటూ ఎన్నికల ప్రచారంలో మోదీ చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి ఎద్దేవా చేశారు.


చిన్నారితో సరదాగా మాట్లాడుతున్న రాహుల్

మోదీ ఇకనైనా తీరు మార్చుకోవాలి

ఈ ఎన్నికల్లో ప్రేమ, ఆప్యాయత ముందు విద్వేషం, మానవత్వం ముందు అహంకారం ఓడిపోయాయని రాహుల్ అన్నారు. ''ఇప్పుడున్న మోదీ ఎన్నికల ముందు నాటి మోదీ కాదు. మోదీకి దేశ ప్రజలు స్పష్టమైన సందేశం ఇచ్చారు. ఆయన ఇకనైనా ప్రవర్తన, దృక్పథం మార్చుకోవాలి'' అ ని సూచించారు. ''కేంద్రంలో మోదీ నేతృత్వంలో బలహీన ప్రభుత్వం ఏర్పాటైంది. ఎన్నికల్లో ఇండియా కూటమి దెబ్బకొట్టిన దెబ్బకు సరిగ్గా నడవలేని స్థితికి చేరుకుంది. దేశానికి సమర్థమైన సారథ్యం అందించే స్థితిలో లేదు'' అన్నారు. రాహుల్ వయనాడ్ స్థానమే వదులుకోబోతున్నట్లు కేరళ పీసీసీ చీఫ్ కె.సుధాకరన్ సంకేతాలిచ్చారు. దేశాన్ని ముందుకు నడిపించాల్సిన రాహుల్ వయనాడ్‌కే పరిమితం కావాలని ఆశించవద్దని చెప్పారు. వయనాడ్‌ను వదిలివెళ్లినా ప్రజలు బాధపడొద్దని సూచించారు. పరిస్థితిని అందరూ అర్థం చేసుకోవాలని, రాహుల్‌ను ఆశీర్వదించాలని, ఆయనకు మద్దతివ్వాలని కోరారు.

పార్లమెంట్‌లో నిర్మాణాత్మక చర్చలు

పార్టీలకు కేంద్రం వినతి ● 24 నుంచి జూలై 3 దాకా సమావేశాలు

న్యూఢిల్లీ: పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో నిర్మాణాత్మక చర్చలు సాగిద్దామని పార్టీలకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు విజ్ఞప్తి చేశారు. సభలో అర్థవంతమైన చర్చలు, సంవాదాలు జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. 18వ లోక్‌సభ సమావేశాలు ఈ నెల 24 నుంచి ప్రారంభమవుతాయని చెప్పారు. 'టీమ్ ఇండియా'గా మనమంతా కలిసి పని చేద్దామని ఎంపీలకు పిలుపునిచ్చారు. కిరణ్ రిజిజు బుధవారం మీడియాతో మాట్లాడారు. దేశానికి మంచి జరగాలంటే చట్టసభల్లో నాణ్యమైన చర్చలు జరగాలన్నారు. పార్లమెంట్ సజావుగా సాగడానికి అన్ని పార్టీల సహకారం కోరుకుంటున్నామని వివరించారు. చర్చల్లో ఎంపీలంతా భాగస్వాములు కావాలన్నారు. లోక్‌సభలో విపక్ష ఎంపీలు అధికంగా ఉండడం ఒక సవాలేనని అభిప్రాయపడ్డారు. ఈ నెల 24న ప్రారంభమయ్యే లోక్‌సభ సమావేశాలు వచ్చే నెల 3న ముగుస్తాయన్నారు. మొదటి మూడు రోజులపాటు కొత్తగా ఎన్నికైన ఎంపీల ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. ఈ నెల 27న పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారని తెలిపారు.

కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

ఇద్దరు ఉగ్రవాదుల హతం ● అమరుడైన జవాను

జమ్మూ/భదర్వా: కశ్మీర్‌లో మళ్లీ ఉగ్ర ఘటనలు పెచ్చరిల్లుతున్నాయి. కథువా జిల్లాలో ఇద్దరు ఉగ్రవాదులను సైన్యం హతమార్చిస్తే, దోడా జిల్లాలో చెక్‌పోస్ట్‌పై ఉగ్రవాదులు బుల్లెట్ల వర్షం కురిపించి పారిపోయారు. శివ్‌ఖోరీ నుంచి కాత్రా వెళ్తున్న యాత్రికుల బస్సుపై ఉగ్రదాడి జరిగి 9 మంది మరణించిన ఘటన మరువకముందే మళ్లీ కశ్మీర్‌లో కాల్పుల మోత మోగింది. వివరాలను జమ్మూ జోన్ అదనపు డీజీపీ ఆనంద్ బుధవారం వెల్లడించారు. ''మంగళవారం రాత్రి సరిహద్దు దాటి వచ్చిన ఉగ్రవాదులు సైదా సుఖాల్ గ్రామంలో చొరబడి ఒక ఇంట్లో తాగేందుకు నీళ్లు అడగడంతో గ్రామస్తులు భయపడి మాకు సమాచారం ఇచ్చారు. వెంటనే రంగంలోకి దిగిన సీఆర్‌పీఎఫ్, ఆర్మీ, పోలీసు బృందాలు ముమ్మర గాలింపు చేపట్టాయి. ఈ గాలింపు సందర్భంగా ఉగ్రవాది విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో మధ్యప్రదేశ్‌కు చెందిన కబీర్ దాస్ అనే సీఆర్‌పీఎఫ్ జవాను తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఈ సందర్భంగా ఆర్మీ జరిపిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఘటనా స్థలి నుంచి పెద్ద మొత్తంలో ఆయుధాలు, ఐఈడీలు, గ్రనేడ్లను స్వాధీనం చేసుకున్నాం'' అని ఆయన చెప్పారు. ఈ ఘటనలో ఒక పౌరునికి సైతం గాయాలయ్యాయి.

చెక్‌పోస్ట్‌పై గుళ్ల వర్షం

దోడా జిల్లాలోని భదర్వా–పఠాన్‌కోట్ రోడ్డులోని ఛత్తర్‌గల్లా ప్రాంతంలో ఉగ్రవాదులు సంచరిస్తున్నారనే సమాచారంతో తాత్కాలిక సంయుక్త చెక్‌పోస్ట్‌ను ఆర్మీ, పోలీసులు ఏర్పాటుచేశారు. మంగళవారం రాత్రి ఆ చెక్‌పోస్ట్ దాటేందుకు వచ్చిన నలుగురు ఉగ్రవాదులు చెక్‌పోస్ట్‌పై బుల్లెట్ల వర్షం కురిపించారు. ఈ దాడిలో రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన ఐదుగురు, స్పెషల్ పోలీస్ ఆఫీసర్ గాయపడ్డారు. పారిపోయిన ఉగ్రవాదుల కోసం వేట కొనసాగుతోంది.

అత్తను చంపిన కోడలికి మరణశిక్ష

రేవా(మధ్యప్రదేశ్): అత్తను అత్యంత పాశవికంగా హత్య చేసిన కేసులో కోడలికి మధ్యప్రదేశ్ న్యాయస్థానం మరణశిక్ష విధించింది. రేవా జిల్లా అత్రాలియాలో 2022లో ఈ దారుణం జరిగింది. 24 ఏళ్ల కోడలు కంచన్‌కు అత్త సరోజ్‌తో తీవ్ర వాగ్వాదం జరిగింది. పట్టరాని ఆవేశంతో కోడలు పదునైన కొడవలితో అత్తను నరికి చంపింది. ఈ కేసులో కంచన్‌కు మరణశిక్ష విధిస్తూ జిల్లా నాలుగో అదనపు సెషన్స్ జడ్జి బుధవారం తీర్పు ఇచ్చారు. సరోజ్‌ను కంచన్ 95 సార్లకు పైగా దారుణంగా నరికినట్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వికాస్ ద్వివేది మీడియాకు వెల్లడించారు.

86కు చేరిన కాంగో పడవ మృతులు

కిన్‌షాసా: కాంగోలో పడవ మునిగిన దుర్ఘటనలో మృతుల సంఖ్య 86కు పెరిగింది. 271 మంది ప్రయాణికులతో కిక్కిరిసిన నాటు పడవ ఇంజన్ వైఫల్యంతో మంగళవారం నీట మునగడం తెలిసిందే. 185 మంది ఈదుతూ ఒడ్డుకు చేరుకుని ప్రాణాలు కాపాడుకున్నారు. దట్టమైన అటవులు, నదుల కారణంగా కాంగోలో రోడ్డు వ్యవస్థ సరిగా లేదు. జనం పడవ ప్రయాణాలకే మొగ్గుచూపుతారు. పడవ ప్రమాదాలు అక్కడ సర్వసాధారణం. ఫిబ్రవరిలోనూ నాటు పడవ మునిగి డజన్లకొద్దీ చనిపోయారు.

ఢిల్లీలో ఉత్తుత్తి బాంబు బెదిరింపులు

సాక్షి, న్యూఢిల్లీ: దేశ రాజధానికి బాంబు బెదిరింపుల బెడద ఎక్కువైంది. ఢిల్లీలోని మ్యూజియాలు, ఆస్పత్రులను బాంబులతో పేల్చేస్తున్నట్లు ఆగంతకులు పంపిన ఈ మెయిల్స్ బుధవారం పోలీసులను ఉరుకులు పరుగులు పెట్టించాయి. ముమ్మర తనిఖీలు చేసి అవన్నీ ఉత్తుత్తి బెదిరింపులేనని లేదని తేల్చారు. నేషనల్ మ్యూజియం, రైల్వే మ్యూజియం, ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ బిహేవియర్, విద్యాసాగర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్, న్యూరో, అలైడ్ సైన్సెస్ మానసిక వైద్యాలయాలకు బాంబు బెదిరింపు ఈమెయిల్స్ వచ్చాయి. ఢిల్లీలో ఎయిర్‌పోర్టులు, స్కూళ్లు, ఆస్పత్రులు, ఆఫీసులకు నెల రోజులుగా బెదిరింపు మెయిల్స్ వస్తున్నాయి.


సీఎంగా ప్రమాణంచేసిన మాఝీని అభినందిస్తున్న మోదీ

ఒడిశా సీఎంగా మాఝీ ప్రమాణం

భువనేశ్వర్: నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గిరిజన బీజేపీ నేత మోహన్ చరణ్ మాఝీ బుధవారం ఒడిశా రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. భువనేశ్వర్‌లోని జనతా మైదాన్‌లో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో మాఝీ చేత రాష్ట్ర గవర్నర్ రఘువర్ దాస్ సీఎంగా ప్రమాణం చేయించారు. సీనియర్ బీజేపీ నేత, పట్నాగఢ్ ఎమ్మెల్యే కనక్ వర్ధన్ సింగ్ దేవ్, నిమాపార మహిళా ఎమ్మెల్యే ప్రవతి పరిదా ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణంచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, భూపేందర్ యాదవ్, ధర్మేంద్ర ప్రధాన్, జుయల్ ఓరం, అశ్వనీ వైష్ణవ్‌లతో పాటు బీజేపీపాలిత ఉత్తరప్రదేశ్, గోవా, రాజస్తాన్, మధ్యప్రదేశ్, అస్సాం, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. 24 ఏళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సైతం ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. ఒడిశాలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడం ఇదే తొలిసారి. సురేశ్ పూజారి, రవినారాయణ్ నాయక్, నిత్యానంద గోండ్, కృష్ణచంద్ర పాత్ర తదితరులు కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేశారు. 147 సీట్లున్న రాష్ట్ర అసెంబ్లీలో తాజా ఎన్నికల్లో బీజేపీ 78 చోట్ల గెలిచి మెజారిటీ సాధించడం తెల్సిందే. పట్నాయక్ సారథ్యంలోని బిజూ జనతాదళ్ 51 స్థానాలకు పరిమితమైంది.

స్పీకర్ ఎవరో?!



కీలక పదవిపై టీడీపీ, జేడీ(యూ) ఆసక్తి

బీజేపీని వెంటాడుతున్న '1999' అనుభవం ● నాడు ఎన్డీఏ సర్కారును కూల్చింది 'టీడీపీ' స్పీకర్

హోరాహోరీ సార్వత్రిక ఎన్నికల సమరం ముగిసింది. అంతా ఊహించినట్టే నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం కూడా చేశారు. మోదీ 3.0 మంత్రివర్గమూ కొలువుదీరింది. కానీ గత రెండు ఎన్నికల మాదిరిగా సొంతంగా మెజారిటీ సాధించడంలో బీజేపీ ఈసారి విఫలమైంది. దాంతో ఎన్డీఏ సంకీర్ణ సర్కారు మనుగడలో భాగస్వామ్య పక్షాల పాత్ర కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో అందరి కళ్లూ అతి కీలకమైన లోక్‌సభ స్పీకర్ పదవిపైనే నెలకొన్నాయి. ఎన్డీఏ కీలక భాగస్వామి టీడీపీ ఆ పదవిపై ఆసక్తిగా ఉందంటూ ముందునుంచీ వార్తలొస్తున్నాయి. తాజాగా జేడీ(యూ) పేరూ విన్పిస్తోంది. అవి నాలుగైదు కేబినెట్ బెర్తులు కోరినా ఎన్డీఏ పెద్దన్న బీజేపీ మాత్రం చెరో రెండింటితో సరిపెట్టింది. కనుక స్పీకర్ పోస్టుపై ఆ పార్టీలు పట్టుదలగా ఉన్నట్టు చెబుతున్నారు. కానీ అపారమైన విచక్షణాధికారాలుండే స్పీకర్ పాత్ర కీలక సమయాల్లో అత్యంత నిర్ణాయకంగా మారుతుంటుంది. మరీ ముఖ్యంగా సంకీర్ణ ప్రభుత్వాల్లో లోక్‌సభ స్పీకర్ పాత్రకుండే ప్రాధాన్యం అంతా ఇంతా కాదు. పైగా గతంలో టీడీపీకి స్పీకర్ పోస్టు ఇచ్చి సర్కారును కుప్పకూల్చుకున్న అనుభవమూ బీజేపీకి ఉంది. ఈ నేపథ్యంలో కీలక పదవిని మిత్రపక్షాల చేతిలో పెట్టే రిస్కుకు బీజేపీ పెద్దలు మరోసారి సిద్ధపడతారా అన్నది సర్వత్రా ఆసక్తి రేపుతోంది...

అది 1999. రాజకీయ అస్థిరతకు చెక్ పెట్టే ఉద్దేశంతో వాజ్‌పేయి సారథ్యంలోని ఎన్డీఏ సంకీర్ణ ప్రభుత్వం లోక్‌సభలో బలపరీక్షకు సిద్ధపడింది. మద్దతిస్తామన్న పలు ఇతర పార్టీలు తీరా అసలు సమయానికి అడ్డం తిరగడంతో ఒకే ఒక్క ఓటు తేడాతో ప్రభుత్వం కుప్పకూలింది. నాడు స్పీకర్‌గా ఉన్న టీడీపీ నేత జీఎంసీ బాలయోగి తీసుకున్న నిర్ణయమే అందుకు కారణంగా మారడం విశేషం! అంతకు కొద్ది రోజుల ముందే ఒడిశా ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కాంగ్రెస్ ఎంపీ గిరిధర్ గమాంగ్‌ను ఓటింగ్‌కు అనుమతించాలా, లేదా అన్న ధర్మసందేహం తలెత్తింది. స్పీకర్‌గా తన విచక్షణాధికారాలను ఉపయోగించి గమాంగ్‌ను ఓటింగ్‌కు అనుమతిస్తూ బాలయోగి నిర్ణయం తీసుకున్నారు. చివరికి విశ్వాస తీర్మానానికి అనుకూలంగా 269 ఓట్లు రాగా వ్యతిరేకంగా 270 వచ్చాయి. అలా గమాంగ్ వేసిన ఒక్క ఓటు ప్రభుత్వాన్ని పడగొట్టింది. ఎన్డీఏ సర్కారుకు బయటినుంచి మద్దతిచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు కోరిక మేరకు స్పీకర్ పదవిని ఆ పార్టీకిస్తూ నాటి ప్రధాని వాజ్‌పేయి నిర్ణయం తీసుకున్నారు. పాతికేళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు బాబు మరోసారి టీడీపీకి స్పీకర్ పదవి కోరుతున్నట్టు వార్తలొస్తుండటం విశేషం!

జిస్కా స్పీకర్, ఉస్కీ సర్కార్!

మోదీ 3.0 ప్రభుత్వం కొలువుదీరినా బీజేపీకి సొంతంగా మెజారిటీ రాని విషయం తెలిసిందే. లోక్‌సభలో మెజారిటీ మార్కు 272 కాగా బీజేపీకి 240 మంది ఎంపీలే ఉన్నారు. ఎన్డీఏ భాగస్వాముల్లో 16 ఎంపీలున్న టీడీపీ, 12 మంది ఉన్న జేడీ(యూ) ప్రభుత్వ మనుగడకు కీలకంగా మారాయి. సంకీర్ణ ప్రభుత్వాల మనుగడలో స్పీకర్ పదవి ఎంత కీలకమో 1999 నాటి వాజ్‌పేయి ప్రభుత్వ ఉదంతం నిరూపించింది. పైగా 'జిస్కా స్పీకర్, ఉస్కీ సర్కార్ (స్పీకర్ పదవి దక్కిన వారిదే సర్కారు)' అన్న నానుడి హస్తిన రాజకీయ వర్గాల్లో బాగా ఫేమస్ కూడా. అలాంటి కీలకమైన స్పీకర్ పదవిని ఈసారి టీడీపీ కోరుతోంది. మోదీ అందుకు అంగీకరించే సాహసం చేస్తారా అన్నదానిపై రకరకాల విశ్లేషణలు వెలువడుతున్నాయి. 2014, 2019ల్లో బీజేపీ సొంతగానే మెజారిటీ సాధించడంతో ఆయనకు ఇలాంటి పరీక్ష ఎదురవలేదు. అయితే మంత్రివర్గ కూర్పులో భాగస్వాముల డిమాండ్లకు మోదీ పెద్దగా తలొగ్గలేదు. టీడీపీ ఐదారు, జేడీ(యూ) నాలుగైదు బెర్తులు అడిగినా వాటికి చెరో రెండు పదవులతో సరిపెట్టారు. పైగా కీలకమైన శాఖలన్నింటినీ బీజేపీకే కేటాయించారు. కనుక స్పీకర్ పదవిని కూడా బీజేపీయే అట్టిపెట్టుకోవచ్చన్న అభిప్రాయం విన్పిస్తోంది.

– సాక్షి, నేషనల్ డెస్క్

లోక్‌సభ స్పీకర్‌కు సాధారణ అధికారాలతో పాటు అత్యంత కీలకమైన విచక్షణాధికారాలు కూడా ఉంటాయి. సభా నిబంధనలను తన విచక్షణ మేరకు నిర్వచించగలుగుతారు. అందుకే స్పీకర్ పదవిని పాలక పక్ష బలానికి, ఆధిపత్యానికి ప్రతీకగా భావిస్తుంటారు. లోక్‌సభను అజమాయిషీ చేస్తూ కార్యకలాపాలను

పవర్స్ అన్నీ ఇన్నీ కావు

సజావుగా నడిపించేది స్పీకరే. కనుక ఆ పదవి దక్కే పార్టీ సహజంగానే లోక్‌సభ కార్యకలాపాల అజెండా తదితరాలను ప్రభావితం చేయగలుగుతుంది. నిర్ణాయక సందర్భాల్లో ఇది కీలకంగా మారుతుంది. సభలో ప్రవేశపెట్టే బిల్లులు ద్రవ్య బిల్లా, సాధారణ బిల్లా అన్నది స్పీకరే నిర్ధారిస్తారు. సభా సంఘాలను ఏర్పాటు చేస్తారు. వాటి చైర్‌పర్సన్లు, సభ్యులను నియమిస్తారు. సభ్యుల సస్పెన్షన్ వంటి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సింది స్పీకరే. పార్లమెంటు సంయుక్త సమావేశాలకు సారథ్యం వహిస్తారు. అన్నింటికీ మించి ఏ అంశంపై అయినా సభలో ఓటింగ్ జరిగి రెండు పక్షాలకూ సమానంగా ఓట్లొస్తే స్పీకర్ పాత్ర మరింత కీలకంగా మారుతుంది. ఆయన నిర్ణాయక ఓటు ఎవరికి వేస్తే వారే నెగ్గుతారు!

సాక్షి
కరీంనగర్

గురువారం । 13 । జూన్ । 2024

న్యూస్‌రీల్

సరికొత్త హంగులతో సమీకృత మార్కెట్లు

- నగరంలో నాలుగు చోట్ల నిర్మాణం
- మేయర్ యాదగిరి సునీల్‌రావు



కరీంనగర్ కార్పొరేషన్: సరికొత్త హంగులతో సుమారు రూ.50 కోట్లతో నగరంలోని నాలుగు చోట్ల సమీకృత మార్కెట్లు నిర్మిస్తున్నామని మేయర్ యాదగిరి సునీల్‌రావు తెలిపారు. బుధవారం 16వ డివిజన్ పద్మనగర్ బుల్‌సెమన్ స్థలంలో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ పనులను ఆయన పరిశీలించారు. ప్రజలకు శుభ్రమైన ఆహారపదార్థాలు అందించేందుకు స్మార్ట్‌సిటీలో భాగంగా అప్పటి మంత్రి గంగుల కమలాకర్ సహకారంతో ఈ మార్కెట్ల నిర్మాణ పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. కిసాన్‌నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డు, కలెక్టర్ క్యాంప్ కార్యాలయం ఎదుట, పద్మనగర్ బుల్‌సెమన్ స్థలంలో, కశ్మీర్‌గడ్డ రైతుబజార్‌లో నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. రూ.14 కోట్లతో చేపడుతున్న పద్మనగర్ మార్కెట్ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. రెండు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ మార్కెట్‌లో 138 వెజిటబుల్ స్టాల్స్, 38 నాన్‌వెజిటబుల్ స్టాల్స్ నిర్మించామని పేర్కొన్నారు. మార్కెట్ ఆవరణలో సీసీ కెమెరాల పర్యవేక్షణ కూడా ఉందని చెప్పారు. కార్పొరేటర్ శ్రీకాంత్, డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ చైతన్య, కాంట్రాక్టర్ తదితరులున్నారు.

బస్టాండ్‌లో ఈడీ తనిఖీలు



విద్యానగర్(కరీంనగర్): కరీంనగర్ బస్టాండ్‌లో ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.వినోద్‌కుమార్ బుధవారం తనిఖీలు చేపట్టారు. స్టాల్స్, క్యాంటీన్, వాటిలో విక్రయిస్తున్న వస్తువులు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. శుభ్రత పాటించాలని యజమానులకు సూచించారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లను పరిశీలించారు. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా అన్ని రూట్లలో తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రీజినల్ మేనేజర్ ఎస్.సుచరిత, డిప్యూటీ రీజినల్ మేనేజర్లు ఎస్.భూపతి రెడ్డి, కె.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకటేశ్వర్‌రావు, కరీంనగర్–1, 2 డిపోల మేనేజర్లు మల్లేశం, మల్లయ్య, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పి.రజనీకృష్ణ, ఈడీ కార్యదర్శి యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక పిల్లల చదువుకు చర్యలు తీసుకోవాలి



కరీంనగర్‌రూరల్: ఇటుకబట్టీల కార్మిక పిల్లల చదువుకు యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్ అన్నారు. బుధవారం ప్రపంచ బాల కార్మికుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ మండలం మొగ్దుంపూర్ శివారులోని వీబీసీ ఇటుకబట్టీలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కార్మికులు గుట్కా, గంజాయికి దూరంగా ఉండాలన్నారు. యాజమాన్యంతో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లల భవిష్యత్తును సరైన మార్గంలో నడిపించడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని పేర్కొన్నారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, మంత్రి మధ్య కమీషన్ల కొట్లాట

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

కరీంనగర్‌టౌన్: ఎన్టీపీసీ బూడిద రవాణా అంశంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌పై వస్తున్న ఆరోపణలకు ఆయన సమాధానం చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బూడిద విషయంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య కమీషన్ల కొట్లాట నడుస్తోందని ఆరోపించారు. అవగాహన కుదరకపోవడంతోనే పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. బూడిద తరలింపులో ఏమైనా అక్రమాలు ఉన్నాయా? నిబంధనల ప్రకారమే ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారా? సమాధానం చెప్పాల్సిన బాధ్యత సంబంధిత అధికార యంత్రాంగంపై ఉందన్నారు. ట్రాన్స్‌పోర్ట్ అధికారులపై వస్తున్న ఆరోపణలపైనా విచారణ చేపట్టాలన్నారు.

సీఎంఆర్ కఠినతరం



- బ్యాంక్ గ్యారంటీ తప్పనిసరి
- లేకుంటే ధాన్యం కేటాయింపులుండవ్

కరీంనగర్ అర్బన్:

మరాడించి ఇచ్చే బియ్యం (సీఎంఆర్) విధానాన్ని కఠినతరం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పైసా పెట్టుబడి లేకుండా మిల్లర్లు కోట్లకు పడగలెత్తుతుంటే సర్కార్ పీకల్లోతు కష్టాల్లోకి నెట్టబడుతోంది. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లకు కేటాయించడం, సదరు ధాన్యాన్ని మరాడించి బియ్యంగా ప్రభుత్వానికి అప్పగించడం జరిగే ప్రక్రియ. కానీ.. గత కొన్నేళ్లుగా పలువురు మిల్లర్లు ప్రభుత్వానికి శఠగోపం పెడుతూ కోట్లు ఆర్జిస్తూ న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. ఇచ్చిన ధాన్యాన్ని బియ్యంగా ఇవ్వాల్సిందిపోయి బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న విషయం తెలిసిందే. దీంతో ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేసింది. బకాయిదారులు(డిఫాల్టర్లు)గా గుర్తించిన మిల్లర్లకు బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ పౌరసరఫరాలశాఖ ముఖ్య కార్యదర్శి డీఎస్ చౌహాన్ ఉత్తర్వులు జారీచేశారు. ఎలాంటి పూచీకత్తు లేకుండా ధాన్యం కేటాయించవద్దని స్పష్టం చేశారు. తదనుగుణ మార్గదర్శకాలను జారీచేయగా మిల్లులకు ఇష్టారీతిన ధాన్యం కేటాయించకుండా కట్టడి చేశారు. తాజా నిబంధనలకు అనుగుణంగానే సీఎంఆర్ ధాన్యం కేటాయింపులు చేయాలని స్పష్టంచేశారు.

బకాయిల వసూలే లక్ష్యం

ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని పక్కదారి పట్టించినట్లు ప్రభుత్వ విచారణలో తేలడంతో చర్యలు ప్రారంభించింది. ఉమ్మడి జిల్లాలో 2022–23 వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి సీఎంఆర్ కింద 24.89 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించారు. వానాకాలం సీఎంఆర్ సేకరణ లక్ష్యం పూర్తయినా యాసంగికి సంబంధించి గడువులోగా మరాడించిన బియ్యాన్ని తిరిగి ఇవ్వలేదు. పలుమార్లు నోటీసులు జారీ చేసినా... స్పందించకపోవడంతో మార్చిలో మిల్లర్ల వద్ద 8.63 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 60 శాతం వేలంద్వారా విక్రయించారు. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 1.34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వేలం వేశారు. ఉమ్మడి జిల్లాలో అనేకమంది మిల్లర్లు సీజన్లవారీగా బకాయిపడటంతో ప్రస్తుతం 2024 యాసంగి సీజనకు సంబంధించి ఉమ్మడి జిల్లాలో 1,310 కేంద్రాల్లో 15.65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించేలా పౌరసరఫరాల శాఖ లక్ష్యంగా పెట్టుకోగా సదరు ప్రక్రియ కొనసాగుతోంది. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సీఎంఆర్ కింద మిల్లర్లకు కేటాయిస్తున్నారు. కానీ.. గత సీజన్లలో బకాయిపడిన మిల్లర్లకు సీఎంఆర్ ధాన్యం కేటాయిస్తున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లినట్లు తెలుస్తోంది. పైగా కొందరు మిల్లర్లకు అత్యధికంగా ధాన్యం కేటాయించడం, నిల్వచేసే స్థలం లేని, మిల్లింగ్ సామర్థ్యం లేని మిల్లులకు సీఎంఆర్ కేటాయిస్తున్నట్లు కూడా ఫిర్యాదులు వెళ్లాయి. బడా మిల్లర్లు కొందరు నడపకుండా మూలనపడిన, వివిధ డిఫాల్టర్లు ఉన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సీఎంఆర్ ధాన్యాన్ని పక్కదారి పట్టించి బియ్యం తిరిగివ్వని కారణంగా వందకు పైగానే మంది మిల్లర్లను డిఫాల్టర్లుగా గుర్తించినట్లు తెలిసింది. ప్రతీ సీజన్‌లో పలుమార్లు గడువులు పొడిగించినా సీఎంఆర్ సేకరణ లక్ష్యం పూర్తి కాకపోవడాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం జిల్లాల వారీగా మిల్లర్ల బకాయిల వివరాలు తెప్పించుకొని 25 శాతం జరిమానాతో వసూలు చేయాలని ఉత్తర్వులిచ్చింది. 60 రోజుల్లోగా బకాయిలు వసూలు చేయాలని, గడువులోగా ఇవ్వని మిల్లర్లపై క్రిమినల్ కేసులతో పాటు రెవెన్యూ రికవరీ(ఆర్ఆర్) చట్టాన్ని ప్రయోగించడం వంటి చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

పైరవీలకు ముకుతాడు

పలువురు మిల్లర్లు వివిధ కారణాలతో ఆగిన మిల్లులను లీజుకు తీసుకొని ధాన్యం కేటాయింపులు జరిపేలా అధికారులపై ఒత్తిడి తెస్తున్నారనే విమర్శలున్నాయి. నయానో బయానో లొంగదీసుకొని అక్రమ వ్యవహారానికి తెరలేపుతున్నారు. ప్రధానంగా డిఫాల్టర్లకు సీఎంఆర్ ధాన్యం కేటాయించడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. వందశాతం సీఎంఆర్ బకాయిలు ఇచ్చిన మిల్లర్లకే ఎలాంటి షరతులు లేకుండా యాసంగి కేటాయింపులు జరపాలని పౌరసరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డీఎస్ చౌహాన్ ఉత్తర్వులు జారీ చేశారు. 2019–20 నుంచి 2022–2023 వరకు మొదటిసారి డిఫాల్టర్‌గా ఉన్న మిల్లర్లకు ధాన్యం కేటాయించవచ్చని స్పష్టం చేశారు. ఎక్కువ సార్లు డిఫాల్టర్లుగా గుర్తించిన మిల్లర్లు పెండింగ్ బకాయిలతో కలిపి అదనంగా 25 శాతం జరిమానా (125 శాతం)తో బ్యాంకు గ్యారంటీ తీసుకోవడంతో పాటు జిల్లా రైస్ మిలర్స్ అసోసియేషన్‌తోపాటు ఇద్దరు మిల్లర్ల ద్వారా హామీ పత్రం సమర్పించాలని ఆదేశించారు. బ్యాంకు గ్యారంటీ ఇవ్వనివారికి ధాన్యం కేటాయించవద్దన్నారు. సెప్టెంబర్‌లోగా పెండింగ్ బకాయిలను నూరు శాతం వసూలు చేయాలని, గడువులోగా ఇవ్వని డిఫాల్టర్ల బ్యాంకు గ్యారంటీ జప్తుచేయాలని స్పష్టం చేశారు.

పవర్ కట్ ప్రాంతాలు

కొత్తపల్లి(కరీంనగర్): 33/11 కేవీ పద్మనగర్ సబ్‌స్టేషన్‌లో నిర్వహణ పనులు చేపడుతున్నందున గురువారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్–2 ఏడీఈ సుధీర్‌కుమార్ తెలిపారు. పద్మనగర్, రాంనగర్, మంకమ్మతోట, సంతోష్‌నగర్, వినాయకనగర్, కుర్మవాడ, శ్రీహరినగర్, పీటీసీ, మార్కండేయనగర్, ప్రగతినగర్, రాజీవ్ పార్కు, పాత లేబర్ అడ్డా, ఆకుల శైలజ ఆస్పత్రి, ఆదిత్య అపార్ట్‌మెంట్, సిద్ధార్థ స్కూల్, వాసర ఆస్పత్రి, పారమిత స్కూల్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ మరమ్మతు చేపడుతున్నందున వెంకటేశ్వరకాలనీ, రామచంద్రపురం కాలనీ, వాసుదేవ కాలనీ, ఎర్రగుట్ట కాలనీలకు, చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపడుతున్నందున 11 కేవీ ఐబీ ఫీడర్ పరిధి ఐబీ చౌరస్తా, తెలంగాణచౌక్, సెవెన్ హిల్స్, సీవీఆర్ఎన్ రోడ్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

కరీంనగర్ నగర ప్రజలు ఏళ్లుగా ఎదురుచూస్తున్న 24 గంటల తాగునీటి సరఫరా పనులు కార్పొరేషన్ అధికారులు స్పీడ్ పెంచారు. వేగవంతం స్మార్ట్‌సిటీ కింద పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసిన హౌసింగ్ బోర్డుకాలనీ రిజర్వాయర్ పరిధిలో 24/7ను అమలు చేసేందుకు అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే సగానికి పైగా పనులు పూర్తి కాగా, మరో రెండు నెలల్లో ప్రాజెక్ట్ పూర్తిచేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. వచ్చే ఆగస్టు నాటికి పైలట్‌ప్రాజెక్ట్ కింద 24గంటల పాటు తాగునీటి సరఫరాను ప్రారంభించాలనే సంకల్పంతో బల్దియా ఉంది.



వాటర్ సప్లై @ 24/7

- 24 గంటల పాటు తాగునీటి సరఫరాకు బల్దియా సన్నద్ధం
- ఆగస్టులో ప్రారంభించేలా పనులు ముమ్మరం
- హెచ్‌బీకాలనీ రిజర్వాయర్ పరిధిలో ప్రయోగాత్మకం

కరీంనగర్ కార్పొరేషన్:

నల్లా తిప్పితే చాలు నీళ్లువచ్చే 24/7 ప్రాజెక్ట్‌కు ప్రయోగాత్మకంగా నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ రిజర్వాయర్‌ను ఎంపిక చేశారు. ఈ రిజర్వాయర్ పరిధిలోని హౌసింగ్‌బోర్డుకాలనీ, మారుతినగర్, శాస్త్రీనగర్, గాయత్రీనగర్, లక్ష్మీనగర్, హుస్సేనిపుర తదితర కాలనీల్లోని 4,455 నల్లాలకు 24గంటల పాటు తాగునీటి సరఫరా కానుంది. దీనికోసం రూ.18 కోట్లతో పైప్‌లైన్‌లు వేయడం, వాల్వ్‌లు బిగించడం, నల్లా కనెక్షన్లకు మీటర్లు బిగించడం తదితర పనులు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 2,996 నల్లాలకు మీటర్లు బిగించారు. 3.1 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. 15 గేట్‌వేస్‌కు 6, 6 వాల్వ్‌లకు 3 ఇప్పటికే అమర్చారు. పనులు మరింత వేగంగా కొనసాగించి, ఎల్ఎండీలో కనీసం 10 టీఎంసీల నీటి స్టోరేజీ ఉంటే ఆగస్టులో ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించాలని నగరపాలకసంస్థ సంకల్పంతో ఉంది. ఈ ప్రాజెక్ట్ అమలు అనంతర పరిణామాలను చూసిన నగరవ్యాప్తంగా విస్తరించనున్నారు.

అధ్యయనం తరువాతే నల్లా బిల్లు

24 గంటల నీటి సరఫరాలో నల్లా చార్జీలు ఎంత ఉండనున్నాయనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం నల్లా బిల్లు నెలకు రూ.100 ఉండగా, పైలట్ ప్రాజెక్ట్‌లో నల్లాలకు మీటర్లు బిగించడంతో వినియోగం ఆధారంగా బిల్లులు రానున్నాయి. నల్లా తిప్పితే చాలు నీళ్లు వచ్చేలా, నల్లా నీళ్లు వృథాకాకుండా మీటర్లను అమర్చుతున్నారు. నీటి వినియోగం ఆధారంగా మీటర్‌లో రీడింగ్ నమోదు కానుంది. దీంతో ఏ వినియోగదారుడు ఎంత మేర నీటిని వాడుకొన్నాడనేది తెలిసిపోతుంది. రీడింగ్ ఆధారంగా ఎన్ని లీటర్లకు ఎంత చార్జీ వసూలు చేయాలనేది ఇప్పటివరకు నిర్ణయించనట్లు సమాచారం. దీనిపై పూర్తిగా అధ్యయనం చేసిన తరువాతనే చార్జీలు నిర్ణయిస్తామని నగరపాలకసంస్థ అధికారులు తెలిపారు. పనులు సకాలంలో పూర్తయితే, 24 గంటలు తాగునీటి సరఫరా చేసే ఏకైక నగరపాలకసంస్థగా రాష్ట్రంలో కరీంనగర్ గుర్తింపు పొందనుంది.



హౌసింగ్‌బోర్డు కాలనీలో కొనసాగుతున్న పైప్‌లైన్ పనులు

హెచ్‌బీకాలనీ రిజర్వాయర్ పరిధిలో 24/7 వర్తించే ప్రాంతాలు

ఏరియా	నల్లా కనెక్షన్లు
హౌసింగ్‌బోర్డు కాలనీ (6,7,30 డివిజన్ల పరిధి)	1,490
మారుతీనగర్ (6,30 డివిజన్ల పరిధి)	597
శాస్త్రీరోడ్ (29,30,47,48 డివిజన్ల పరిధి)	340
లక్ష్మీనగర్, అమెర్‌నగర్ (31,47 డివిజన్ల పరిధి)	719
హుస్సేనిపుర (5,6,27,28,29,30 డివిజన్ల పరిధి)	619
హుస్సేనిపుర (5,27,28 డివిజన్ల పరిధిలో)	690
మొత్తం	4,455

నేడు 'బండి' బాధ్యతలు



కరీంనగర్‌టౌన్: బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ గురువారం ఉదయం 10.35 గంటలకు పార్లమెంట్ నార్త్ బ్లాక్‌లోని హోం మంత్రిత్వ శాఖ కార్యాలయంలో హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతి విద్యారణ్య భారతీ స్వామీజీ హాజరై, ఆశీస్సులు అందించనున్నారు. భద్రతా కారణాలరీత్యా సందడి లేకుండా ఆయన చార్జి తీసుకోనున్నారు. నాయకులు, కార్యకర్తలు సహకరించాలని కోరారు. అలాగే, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. దేశానికి ఆయన విశేష సేవలందిస్తారని, రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల అంతర్గత బదిలీ

- తాజా బదిలీలపైనా అనుమానాలు

సాక్షి ఎఫెక్ట్

కరీంనగర్ కార్పొరేషన్: బల్దియాలో ఏళ్లుగా ఒకే సెక్షన్‌లో తిష్ట వేసిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు స్థానచలనం కలిగింది. ఔట్‌సోర్సింగ్ కింద నియమితులై, ఆయా విభాగాలను తమ గుప్పిట్లో పెట్టుకొని, అక్రమాలకు పాల్పడుతుండటాన్ని ప్రస్తావిస్తూ 'ఔట్‌సోర్సింగ్ హవా' పేరిట గత నెల 28న 'సాక్షి'లో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు ఎన్నికల కోడ్ ముగిశాక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశాల మేరకు 29 మంది ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్లను బుధవారం అంతర్గతంగా బదిలీ చేశారు. అయితే, అక్రమాలకు పాత్రధారులుగా మారిన ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాల్సి ఉండగా, కీలక విభాగాల్లో ఉన్న కొంత మందిని మాత్రం అలానే వదిలేయడం విమర్శలకు తావిస్తోంది. సదరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకే ఆయా విభాగాలపై గట్టి పట్టు ఉందని, వాళ్లు లేకపోతే పాలన సాగదన్నట్లుగా చిత్రీకరించి, కీలక విభాగాల్లోనే కొనసాగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇంజినీరింగ్ డ్రాయింగ్ బ్రాంచి(డీబీ) సెక్షన్‌లో ఉన్న ఇద్దరిని ఆ స్థానాల్లోనే కొనసాగించారు. అలాగే, బర్త్ అండ్ డెత్, ట్యాప్, మెప్మా, రెవెన్యూ, అకౌంట్స్, శానిటేషన్ సెక్షన్లలో బదిలీలు జరిగినా కొంతమందిని ఆయా సెక్షన్లలోనే కొనసాగించడం అనుమానాలకు దారితీస్తోంది.

బడి గంట మోగింది



కరీంనగర్: వేసవి సెలవులు ముగియడంతో జిల్లా వ్యాప్తంగా పలువురు విద్యార్థులు బుధవారం ఉత్సాహంగా బడిబాట పట్టారు. పాఠశాలలు పునఃప్రారంభమైన తొలిరోజు హాజరు శాతం అంతంతే నమోదవడం గమనార్హం. సర్కారు బడుల్లో తరగతుల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పిల్లలను మంగళవాయిద్యాలతో పాఠశాలల్లోకి ఆహ్వానించారు. గంగాధర మండలంలోని ఒద్యారం హైస్కూల్లో విద్యార్థులకు హారతి ఇస్తూ, చాక్లెట్లు పంచుతూ స్వాగతం పలికారు. రాష్ట్ర సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ రాజీవ్ ఈ పాఠశాలను సందర్శించారు. ఉచిత పుస్తకాలు, దుస్తులు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బోయినపల్లి, గంగాధర, చొప్పదండి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, దుస్తులు అందజేశారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పలు పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. జిల్లావ్యాప్తంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాఠశాలలను సందర్శించారు.



బాల్యంపై బ్యాగు భారం

- ఏటా పెరుగుతున్న పుస్తకాలు
- నిర్దేశించినవి కొనాల్సిందేనని పాఠశాలల ఒత్తిడి
- వయసుకు మించిన బరువు ఎదుగుదలకు ఆటంకం
- విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం

కరీంనగర్: ఆడుతూ పాడుతూ చదువుకోవాల్సిన వయసులో పుస్తకాల భారం విద్యార్థులకు శాపంగా మారుతోంది. ఏటా పై తరగతికి వెళ్తుంటే.. పుస్తకాల సంఖ్య కూడా దానికి తగ్గట్టుగానే పెరుగుతోంది. ప్రైవేటు స్కూళ్లలో వాటిని మోస్తూ పిల్లలు పడే బాధలు అన్నీఇన్నీ కావు. బ్యాగు నిండా పుస్తకాలతో నాలుగైదు అంతస్తుల మెట్లు ఎక్కేందుకు నానాతంటాలు పడుతున్నారు. పుస్తకాల భారం తగ్గించాలని 2006లో చట్టం చేసినా అమలుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లేదు.

ప్రైవేట్‌గానూ కొనుగోలు..

ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలు విధిగా ప్రభుత్వం ముద్రించిన పాఠ్యపుస్తకాలతోనే విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన చేయాలి. స్టేట్, సీబీఎస్ఈ సిలబస్ మినహా మరే ఇతర పాఠ్యాంశాలను బోధించరాదని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఐఐటీ కోచింగ్, స్మార్ట్ క్లాసులు, రివిజన్ టెస్టుల పేరుతో సాధారణ పాఠ్యపుస్తకాలతోపాటు ప్రైవేట్ ముద్రణ సంస్థల పుస్తకాలను కొనుగోలు చేయాల్సిందిగా తల్లిదండ్రులకు సూచిస్తున్నాయి. దీంతో పాటు అదనపు పుస్తకాలను పాఠశాలలోనే కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

అనవసరమైనవే ఎక్కువ


ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆరు సబ్జెక్టులకు ఆరు పాఠ్యపుస్తకాలు, మరో ఆరు నోట్‌బుక్స్, కాపీరైట్‌కు సంబంధించి నాలుగు పుస్తకాలు ఉంటాయి. ప్రైవేట్ పాఠశాలలు మాత్రం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ తల్లిదండ్రులపై ఫీజులు, విద్యార్థులపై పుస్తకాల భారం మోపుతున్నాయి. ఒకటో తరగతి చదివే విద్యార్థికి సాధారణంగా 14 పుస్తకాలు ఉండాలి. కానీ, 32 నుంచి 34 ఉంటున్నాయి. ప్రింటెడ్ కాపీరైట్, ప్రింటెడ్ కలర్ కంపోజింగ్, హోం స్కూల్ ఎక్సర్‌సైజ్, రైటింగ్ ఇంప్రూవ్‌మెంట్, లాంగ్వేజ్ డిక్షనరీ, డ్రాయింగ్ తదితరాలను అదనంగా జోడిస్తున్నాయి. అనవసర పుస్తకాలను మోస్తున్న చిన్నారుల వెన్నెముకపై తీవ్రమైన ప్రభావం పడి, ఎదుగుదల సక్రమంగా జరగకపోయే ప్రమాదం ఉంది.

నిబంధనలు బేఖాతరు

ఏటా డీఈవో ద్వారా వార్షిక విద్యా ప్రణాళిక విడుదలవుతుంది. పాఠ్యాంశాలు, పరీక్షలు, సాంస్కృతిక, ఆరోగ్య పరిరక్షణ కింద పలు అంశాలతో పట్టిక రూపొందించాల్సి ఉన్నప్పటికీ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల కోసం ప్రత్యేక నిబంధనలతో పట్టిక విడుదల చేసి, ఆయా పాఠశాలల్లో రోజువారీ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై నిరంతరం తనిఖీలు చేపట్టాల్సి ఉండగా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు.

వైద్య నిపుణులు చెబుతున్నవి..

- పిల్లల్లో సాధారణంగా 15 ఏళ్లలోపే శరీరంలో వివిధ మార్పులు చోటుచేసుకుంటాయి.
- పాఠశాల వయసులో మోయాల్సిన భారం కంటే అధిక బరువు మోయడం వల్ల స్కోలియోసిస్(వెన్నెముక ఒకవైపు వంగిపోవడం) వంటి ఇబ్బందులు తలెత్తుతాయి.
- అధిక బరువుతో కూడిన పెద్దసైజు బ్యాగులు కాకుండా పుస్తకాలకు సరిపడా తేలికైనవి కొనుగోలు చేయాలి.
- విద్యార్థి బరువులో పుస్తకాల బ్యాగు బరువు 15 శాతానికి మించరాదు. ఉదాహరణకు 20 కిలోల బరువున్న విద్యార్థి 3 కిలోలకు మించి మోయరాదు.
- ఎక్కువ పుస్తకాలున్న పక్షంలో ఉపాధ్యాయుల సలహా మేరకు ఏ రోజున అవసరమైన పుస్తకాలను ఆ రోజున తీసుకెళ్లేలా తల్లిదండ్రులు జాగ్రత్త తీసుకోవాలి.
- బ్యాగును రెండు భుజాలపై సమాన బరువు పడే రీతిలో తగిలించుకోవాలి. ఒకవైపు తగిలించుకుంటే భుజం, మెడ నొప్పి వస్తాయి.
- బ్యాగు నడుము కిందివరకు వేలాడుతూ ఉండరాదు.
- నిత్యం వ్యాయామం చేయడం వల్ల శారీరక పరమైన ఇబ్బందులను అధిగమించవచ్చు.



ప్రైవేట్ స్కూళ్లలో విక్రయిస్తే చర్యలు



ప్రభుత్వ సిలబస్ కాదని, సొంత సిలబస్ పేరిట విద్యార్థులతో ఇష్టారాజ్యంగా పుస్తకాలు కొనుగోలు చేయించడం నిబంధనలకు విరుద్ధం. పాఠ్యపుస్తకాలను ప్రభుత్వ గుర్తింపు పొందిన విక్రయ దుకాణాల్లోనే కొనుగోలు చేయాలి. ప్రైవేట్ పాఠశాలల్లో విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం. విద్యాసంస్థల యాజమాన్యాలు ఒత్తిడి చేస్తే తల్లిదండ్రులు ఫిర్యాదు చేయాలి. – సీహెచ్.జనార్దన్‌రావు, డీఈవో

క్లుప్తంగా

యువకుడి ఆత్మహత్య


రమేశ్ (ఫైల్)

సుల్తానాబాద్‌రూరల్(పెద్దపల్లి): పూసాల రోడ్డులో నివాసం ఉంటున్న రెడ్డి రమేశ్(37) మంగళవారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై శ్రావణ్‌కుమార్ కథనం ప్రకారం.. రెడ్డి రమేశ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలం క్రితం మద్యానికి బానిసయ్యాడు. రోజూ మద్యం తాగి రావడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. మంగళవారం కూడా భార్యతో గొడవ జరిగింది. దీంతో ఆమె తన పిల్లలను తీసుకుని సమీపంలో వేరే ఇంట్లో నివాసం ఉంటున్న అత్యామామల వద్దకు వెళ్లింది. బుధవారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా రమేశ్ ఉరివేసుకుని కనిపించగా బోరున విలపించింది. మృతుడికి ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై వివరించారు.

యువతి బలవన్మరణం

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రంలోని కూనారం రోడ్డులో బుధవారం గుంజి శిరీష(18) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వరంగల్ జిల్లా హసన్‌పర్తికి చెందిన శిరీష 10రోజుల క్రితం పెద్దపల్లిలోని బంధువుల ఇంటికి వచ్చింది. ఆమె ఆత్మహత్యకు గలవివరాలు తెలియాల్సి ఉంది. అయితే, మృతురాలి కుటుంబసభ్యులను విచారిస్తేనే వివరాలు తెలిసే అవకాశం ఉందని ఎస్సై మల్లేశ్ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో బాలిక మృతి


అశ్విత (ఫైల్)

సారంగాపూర్: బీర్‌పూర్ మండలకేంద్రానికి చెందిన సముద్రాల అశ్విత (14) విద్యుత్‌షాక్‌కు గురై ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. ఏఎస్సై రవీందర్ కథనం ప్రకారం అశ్విత మంగళవారం రాత్రి ఇంట్లోని బాత్రూంలోకి వెళ్లి బయటకు వస్తుండగా బాత్రూం డోర్‌కు విద్యుత్ ప్రసరించి షాక్‌కు గురైంది. ఆమెను కుటుంబ సభ్యులు వెంటనే 108లో జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. అశ్విత స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతిలో చేరింది. తండ్రి సతీశ్ జీవనోపాధి కోసం గల్ఫ్ వెళ్లాడు. తల్లి సునిత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

అమర్‌నాథ్ యాత్రకు వెళ్లొస్తూ..

- గుండెపోటుతో కాంగ్రెస్ నాయకురాలి మృతి


సుజాత (ఫైల్)

కాల్వశ్రీరాంపూర్(పెద్దపల్లి): అమర్‌నాథ్ యాత్రకు వెళ్లొస్తూ కాల్వశ్రీరాంపూర్ మండలం మొట్లపల్లివాసి, కాంగ్రెస్ నాయకురాలు తుల సుజాత(60) గుండెపోటుతో మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వారి వివరాల ప్రకారం.. సుజాత యాత్రికులతో కలిసి అమర్‌నాథ్ యాత్రకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో బుధవారం రిషికేశ్ సమీపంలో గుండెపోటు రావడంతో చనిపోయారు. ఆమె భర్త, మొట్లపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్‌రావును కొన్నేళ్ల కిందట మావోయిస్టులు కాల్చి చంపడంతో కరీంనగర్‌లో నివాసం ఉంటోంది. మృతురాలికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. భర్త మృతి అనంతరం మండల ప్రజల ఒత్తిడి మేరకు సుజాత కాంగ్రెస్ తరఫున కాల్వశ్రీరాంపూర్ జెడ్పీటీసీగా పోటీ చేసి, ఓడిపోయారు. సుజాత మృతదేహాన్ని తీసుకువచ్చేందుకు బంధువులు రిషికేశ్ బయలుదేరి వెళ్లారు.

ఆయిల్‌పాం సాగు భేష్

- జగిత్యాల జిల్లాలో పర్యటించిన విదేశీ శాస్త్రవేత్తలు
- ఫ్రాన్స్, మలేసియా, ఇండోనేషియా నుంచి రాక
- స్వాగతం పలికిన స్థానిక ప్రజాప్రతినిధులు


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

జగిత్యాలఅగ్రికల్చర్: జగిత్యాల జిల్లాలో ఆయిల్ పాం సాగు బాగుందని ఫ్రాన్స్, మలేసియా, ఇండోనేషియా దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు కితాబునిచ్చారు. ఆయా దేశాల నుంచి విత్తనాలు, మొలకలు తీసుకొచ్చి ఇక్కడి నర్సరీల్లో పెంచి రైతులకు అందిస్తున్న విషయం తెల్సిందే. ఈ క్రమంలో సాగు చేస్తున్న తోటల తీరుతెన్నులను తెలుసుకునేందుకు శాస్త్రవేత్తలు జిల్లాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి స్థానిక ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. జిల్లాకేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఆయిల్ పాం సాగు చేసిన రైతుల తోటలను ఉద్యానశాఖ, కంపెనీ అధికారులు నెలకోసారి సందర్శించాలని, రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఆయిల్ పాంకు మద్దతు ధర లేదని, అంతర్జాతీయంగా ధరలు తగ్గితే రైతులు నష్టపోయే అవకాశం ఉందని, దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాలని జీవన్‌రెడ్డి కోరారు. బైబ్యాక్ అగ్రిమెంట్ లేకపోవడం ద్వారా రైతులు కంపెనీల చేతిలో కీలుబొమ్మలుగా మారే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం ఎత్తివేయడంతో పామాయిల్ సాగు చేసే రైతులపై ప్రభావం చూపనుందని తెలిపారు. పామాయిల్ ధర విషయంలో అనుమానాలు ఉన్నాయని, పంట వచ్చినప్పుడు ధర ఇబ్బందిగా మారే అవకాశం ఉందన్నారు. కలెక్టర్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ ఇండోనేషియా, మలేసియా వంటి చిన్న దేశాలు అయిల్ పాంను అత్యధికంగా ఉత్పత్తి చేసి మన దేశానికి ఎగుమతి చేస్తున్నాయని, ఇందుకు మన దేశం 11,000 కోట్ల డాలర్లు చెల్లిస్తున్నామంటే పరిస్థితిని ఊహించుకోవచ్చన్నారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పాం సాగు చేసే రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని వివరించారు. రైతులకు 1993 యాక్ట్ ప్రకారం కంపెనీలు మొక్కలు సరఫరా చేసి ఆయా కంపెనీలే పంటను కొనుగోలు చేస్తాయన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన రేటుకే కొనుగోలు చేస్తాయని, రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి ప్రతాప్‌సింగ్, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జెడ్పీటీసీలు హాజరయ్యారు. మద్దతు ధరపై జీవన్ రెడ్డి మాట్లాడుతుండగా కొందరు రైతులు ఆయిల్ పాం రైతులను నీరుగార్చుతున్నారని, రాష్ట్రంలో ఉన్నది తమ ప్రభుత్వమేనని, మద్దతు ధర ఇప్పించాలని సూచించారు. మలేసియా శాస్త్రవేత్త నికోలస్ టన్‌బల్ మాట్లాడుతూ.. ఆయిల్ పాం నాణ్యమైన విత్తనంతోనే అధిక దిగుబడి వస్తుందన్నారు. 1990 సంవత్సరం నుంచి మలేసియా నుంచి పొట్టి జాతి, తక్కువ ఆకులున్న విత్తనాలను సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. ఫ్రాన్స్ శాస్త్రవేతక్త జైవర్ లాకాస్ మాట్లాడుతూ.. ఆయిల్ పాంను రానున్న రోజుల్లో బయోడీజిల్‌గా ఉపయోగించే అవకాశం ఉందన్నారు. ఇండోనేషియా శాస్త్రవేత్త శ్రీవైజియన్ మాట్లాడుతూ జగిత్యాల, కరీంనగర్ జిల్లాల వాతావరణం ఆయిల్ పాం సాగుకు అనుకూలంగా ఉందన్నారు. మరో శాస్త్రవేత్త షారుత్ షోలతస్ మాట్లాడుతూ విత్తనాలను ఆధునిక టెక్నాలజితో రూపకల్పన చేస్తున్నామని, తమ దేశం నుంచి మొలకెత్తిన విత్తనాలను సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఆయిల్ పాం టెక్నికల్ కన్సల్టెంట్ రంగనాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతినెలా రేటును నిర్ణయిస్తుందని, ఆ ప్రకారమే కంపెనీలు తప్పనిసరిగ్గా కొనుగోలు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి 15 కిలోమీటర్లకు ఓ కలెక్షన్ సెంటర్ ఏర్పాటవుతుందన్నారు.


హాజరైన రైతులు

ఇసుక రవాణాపై పోలీసుల కొరడా

- 12 లారీల పట్టివేత

సాక్షి ఎఫెక్ట్..

సిరిసిల్లక్రైం: ఇసుక అక్రమ రవాణాపై సిరిసిల్ల పోలీసులు కొరడా ఝుళిపించారు.ఇసుక అక్రమంగా తరలిస్తున్న 12 లారీలను సిరిసిల్ల టౌన్ పోలీసులు బుధవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. ఇసుక రవాణాలో జరుగుతున్న అక్రమాలు, అధిక స్పీడ్, ఓవర్‌లోడ్ వంటి అంశాలపై మంగళవారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. అదే రోజు రాత్రి తనిఖీలు చేపట్టడంతో సిరిసిల్ల బైపాస్ మీదుగా వెళ్తుండగా 12 లారీలను పట్టుకొని బతుకమ్మ తెప్పవద్దకు తీసుకెళ్లారు. ఇందులో వేబిల్లు లేకుండా, కాగితాలు సరిగా లేని రెండు లారీలపై కేసు నమోదు చేసిన పోలీసులు, మరో 8 లారీల్లో ఓవర్ లోడ్ ఉండటాన్ని గమనించి జరిమానా విధించేందుకు మైనింగ్, ఆర్టీఏ అధికారులకు వాహన వివరాలు అందించారు. మరో రెండు లారీలకు అన్ని సజావుగా ఉండడంతో వదిలేసినట్లు సిరిసిల్ల టౌన్ సీఐ రఘుపతి తెలిపారు. ఈ లారీలు కాళేశ్వరం క్వారీ నుంచి ఇసుకను హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు తీసుకెళ్తున్నట్లు వెల్లడించారు. నిబంధనలు అతిక్రమించి ఇసుక రవాణా చేస్తే చట్టపరిధిలో కేసు నమోదు చేస్తామని సీఐ రఘుపతి వెల్లడించారు.


పట్టుబడిన లారీలు

ఇసుక లారీలపై నజర్

తంగళ్లపల్లి: లారీల్లో ఇసుకను అక్రమంగా, తరలించడంపై పోలీసులు నజర్ పెట్టారు. బుధవారం మండలకేంద్రం గుండా వెళ్తున్న సుమారు పది ఇసుక లారీలను పట్టుకొని వాటిని తాడూర్‌లోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్‌కు తరలించారు. అయితే వేబిల్లులు లేకుండా, అధిక లోడుతో వెళ్తున్న ఇసుక లారీలపై పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలతో తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఇసుక లారీలను సీజ్ చేయడంపై పోలీస్ శాఖ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. త్వరలోనే వివరాలను పై అధికారులు వెల్లడించే అవకాశం ఉందని కిందిస్థాయి పోలీస్ సిబ్బంది చెబుతున్నారు.

పోలీస్‌స్టేషన్ ఎదుట యువకుడి ఆత్మహత్యాయత్నం

వెల్గటూర్ : తనకు న్యాయం చేయాలంటూ ఓ యువకుడు వెల్గటూర్ పోలీస్‌స్టేషన్ ఎదుట ఆత్మహత్యకు యత్నించిన ఘటన వెల్గటూర్ మండలకేంద్రంలో చోటుచేసుకుంది. బాధితుడి కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన గాజుల లచ్చయ్య, గాజుల రాకేశ్‌పై కొంతమంది యువకులు గతనెల బీర్ సీసాలతో దాడిచేశారు. దీంతో పోలీసులు నిందితులపై హత్యాయత్నం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. నిందితుల్లో ముగ్గురు బెయిల్ తెచ్చుకున్నారు. ఒకరిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో నలుగురు పరారీలో ఉన్నారు. అయితే ఘటన జరిగి నెల గడిచినా నిందితులను పట్టుకోవడం లేదని, తనకు అన్యాయం జరుగుతోందని రాకేశ్ బుధవారం సాయంత్రం పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకుని ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకునేందుకు యత్నించాడు. అక్కడే ఉన్న పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులందరూ ఎన్నికల విధుల్లో ఉండడంతో ఆలస్యమైందని, నాలుగు రోజుల్లో నిందితులను పట్టుకుంటామని సీఐ రాంనర్సింహారెడ్డి హామీ ఇవ్వడంతో బాధితులు ఆందోళన విరమించారు.


ఆత్మహత్యాయత్నం చేస్తున్న రాకేశ్

'రీయింబర్స్‌మెంట్' విడుదల చేయాలి

- బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాశ్

కరీంనగర్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాశ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం కరీంనగర్‌లోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాసంవత్సరం పూర్తయినా ఫీజు రీయింబర్స్‌మెంట్ అందలేదన్నారు. 2022 నుంచి ఇప్పటివరకు జిల్లా బీసీ సంక్షేమ శాఖలోనే రూ.114 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని తెలిపారు. దీంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని వారిపై ఒత్తిడి చేస్తున్నాయని పేర్కొన్నారు. తక్షణమే ఫీజు బకాయిలు విడుదల చేయాలన్నారు. లేని పక్షంలో బీసీ సంక్షేమ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనుకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్లు రాజు, ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మదాసు సంజీవ్, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేశ్‌చారి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రకాశ్

నృసింహుని హుండీ ఆదాయం రూ.48.67 లక్షలు

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయానికి భక్తుల ద్వారా వచ్చిన హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. ఇందులో రూ.48,67,803 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ తెలిపారు. మార్చి 30 నుంచి 74 రోజుల హుండీ ఆదాయాన్ని లెక్కించగా రూ.48,67,803తోపాటు 120 గ్రాముల మిశ్రమ బంగారం, 6.450 కిలోల మిశ్రమ వెండి, 20 విదేశీనోట్లు సమకూరినట్లు తెలిపారు. దేవాదాయశాఖ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, ఉత్సవ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు, సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్ తదితరులున్నారు.


హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

ఇంజినీరింగ్ విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలి

- ఆర్ఎఫ్‌సీఎల్ సీజీఎం సుధీర్‌కుమార్

రామగిరి(మంథని): పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఇంజినీరింగ్ విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలని ఆర్ఎఫ్‌సీఎల్ సీజీఎం సుధీర్‌కుమార్ అన్నారు. బుధవారం సెంటినరీకాలనీ జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సాంకేతికత, ఇంజినీరింగ్ రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. అనంతరం ఇంజినీరింగ్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు ఎస్.సుధాకర్‌రావు, కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి, ఈఈఈ విభాగాధిపతి దుర్గారావు, సూపరింటెండెంట్ రవికుమార్, డీఈఈ సతీశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.


సర్టిఫికెట్స్ అందిస్తున్న సీజీఎం సుధీర్‌కుమార్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

- విదేశాలకు వెళ్లాలనుకుంటే.. అంతలోనే
- మృతులు కామారెడ్డి జిల్లావాసులు


సయ్యద్ చాంద్ (ఫైల్)


షేక్ అబ్దుల్లా (ఫైల్)

గంభీరావుపేట(సిరిసిల్ల): వారిద్దరూ బతకుదెరువు కోసం విదేశాలకు వెళ్లాలనుకున్నారు. కానీ అంతలోనే రోడ్డు ప్రమాద రూపంలో మృత్యువు కబళించింది. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పెద్దమ్మ అటవీ ప్రాంతంలో సిరిసిల్ల, కామారెడ్డి ప్రధాన రహదారిపై డీసీఎం, ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో బుధవారం కామారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు యువకులు మృతిచెందారు. వివరాల్లోకి వెళ్తే.. కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్లా (32), సయ్యద్ చాంద్ (40) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కొద్దిరోజులుగా ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లే ప్రయత్నంలో ఉన్నారు. వీసా ప్రయత్నంలో భాగంగా సిరిసిల్లలో ఇంటర్వ్యూకు హాజరయ్యేందుకు ఇంట్లోంచి బుధవారం తెల్లవారుజామున ద్విచక్రవాహనంపై బయలుదేరారు. గంభీరావుపేట మండలం పెద్దమ్మ అటవీ ప్రాంతంలో సిరిసిల్ల నుంచి కామారెడ్డి వైపు వెళ్తున్న డీసీఎం వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో షేక్ అబ్దుల్లా, సయ్యద్ చాంద్ అక్కడికక్కడే మృతిచెందారు. వ్యాన్ డ్రైవర్ అతివేగం, అజాగ్రత్తగా వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగిందని మృతుల కుటుంబసభ్యులు, గ్రామస్తులు ఆరోపించారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ పేర్కొన్నారు.


వ్యాన్ కింద మృతదేహాలు

ఎద్దుల పట్టివేత

పాలకుర్తి(రామగుండం): బసంత్‌నగర్ సమీపంలోని కన్నాల టోల్‌ప్లాజా వద్ద అక్రమంగా ఎద్దులను తరలిస్తున్న వ్యాన్‌ను బుధవారం ఎస్సై స్వామి పట్టుకున్నారు. ఆసిఫాబాద్ జిల్లా కౌటాల నుంచి వ్యాన్‌లో 18ఎద్దులను తరలిస్తున్నారనే సమాచారం మేరకు టోల్‌ప్లాజా వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఎద్దులతో హైదరాబాద్ షాద్‌నగర్‌కు వెళ్తున్న వ్యాన్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎద్దులను సుల్తానాబాద్‌లోని గోశాలకు తరలించి విచారణ చేపట్టినట్లు ఎస్సై వివరించారు.

భారీగా సింగరేణి స్క్రాప్ పట్టివేత


స్క్రాప్ చూపుతున్న సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి

ఫెర్టిలైజర్‌సిటీ(రామగుండం): రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ ప్రగతినగర్‌లోని స్క్రాప్ దుకాణంపై సింగరేణి సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, ఎస్ అండ్ పీసీ సిబ్బంది బుధవారం ఆకస్మాత్తుగా దాడి చేశారు. ఈ సందర్భంగా సింగరేణికి చెందిన సుమారు 6.96టన్నుల స్క్రాప్ గుర్తించారు. దీని విలువ సుమారు రూ.1.39లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈమేరకు ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. జూనియర్ ఇన్‌స్పెక్టర్ ఉమేశ్, అక్బర్‌అలీ, చంద్ర శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు!

కరీంనగర్ క్రైం: గంగాధర మాజీ ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ శివారపు సురేశ్‌బాబు గత ఏప్రిల్‌లో ఓ వ్యక్తి వద్ద నుంచి రూ.10 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు పట్టుబడ్డారు. కేసు నమోదు చేసి, ఆయనను కరీంనగర్ జైలుకు తరలించారు. కరీంనగర్ మంకమ్మతోటలోని ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించి, భారీగా నగదు, బంగారు ఆభరణాలు, వివిధ ఆస్తులను గుర్తించి, ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసినట్లు సమాచారం.

రామగుండం ఎన్టీపీసీలో ప్రమాదం

- ఒడిశాకు చెందిన కాంట్రాక్టు కార్మికుడి మృతి


అర్జున్ (ఫైల్)

జ్యోతినగర్(రామగుండం): పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టులో బుధవారం జరిగిన ప్రమాదంలో ఒడిశాకు చెందిన కాంట్రాక్టు కార్మికుడు అర్జున్ మరాండి(37 మృతి చెందాడు. ఒడిశాలోని బాలేశ్వర్ జిల్లా బస్తా సబ్ జిల్లా ముకులిసి గ్రామానికి చెందిన అర్జున్ మరాండి.. ఎన్టీపీసీలోని ప్రభాత్ ఇంజనీరింగ్ కంపెనీలో పనిచేస్తున్నాడు. బుధవారం ఉదయం 500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల యూనిట్–6 ఈఎస్పీ, పాస్–డి వద్ద పనులు జరుగుతున్న క్రమంలో 5 మీటర్లకుపైగా ఎత్తు నుంచి అకస్మాత్తుగా కిందపడిపోయాడు. కార్మికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న ధన్వంతరీ ఆస్పత్రి ఎమర్జెన్సీ మెడికల్ సభ్యులు అర్జున్ మరాండికి సీపీఆర్ చేశారు. తలకు బలమైన గాయం కావడంతో మృతి చెందాడాని నిర్ధారించారు. మృతదేహాన్ని ధన్వంతరీ ఆస్పత్రికి తరలించారు. సీఐ అజయ్‌బాబు మృతదేహాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. అర్జున్ మరాండి మృతదేహాన్ని ఎన్టీపీసీ ఎన్సీసీ సభ్యుడు బాబర్ సలీంపాషా సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలపై విజిలెన్స్ బృందం అంతర్గతంగా విచారణ చేపట్టినట్లు సమాచారం.


సీపీఆర్ చేస్తున్న మెడికల్ సిబ్బంది

నకిలీ పాస్‌పుస్తకాలు తయారు చేస్తున్న వ్యక్తి రిమాండ్

కోనరావుపేట: తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసిన ఓ వ్యక్తి నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలు తయారుచేస్తుండగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. సీఐ వివరాల ప్రకారం... కోనరావుపేట మండలకేంద్రానికి చెందిన ముస్కూరి కాశీరాం గతంలో తహసీల్దార్ కార్యాలయంలో సుంకరిగా పనిచేశాడు. భూములకు సంబంధించిన వివరాలు తెలుసుకున్న కాశీరాం కోనరావుపేటకు చెందిన దండుగుల కనుకయ్యకు మూడెకరాల భూమి పట్టా చేయిస్తానని చెప్పి అతని వద్ద రూ.లక్ష తీసుకొని, నకిలీ రెవెన్యూ ముద్రలు వినియోగించి పాతరకం పట్టాదారు పాస్‌పుస్తకాన్ని తయారు చేసి ఇచ్చాడు. అతడు భూమిని దున్నగా అటవీ అధికారులు భూమి తమదేనని అడ్డుకున్నారు. సదరు భూమిని ధరణిలో నమోదు చేయిస్తానని చెప్పి రూ.20 వేలు, మరోసారి రూ.10 వేలు తీసుకొని కనుకయ్యను మోసం చేశాడన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురి వద్ద డబ్బులు వసూలు చేశాడు. అతని ఇంట్లో పోలీసులు దాడిచేయగా 10 పట్టాదారు పాస్‌బుక్‌లు, 6 టైటిల్ డీడ్ బుక్‌లు లభించగా వాటిని సీజ్‌చేశారు. కాశీరాంను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. బాధితులు ఇంకా ఎవరైనా ఉంటే పోలీసులను సంప్రదించాలని కోరారు. ఆయన వెంట ఎస్సై అంజనేయులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వలస కూలీ మృతి


సతీశ్ (ఫైల్)

చొప్పదండి: చొప్పదండి శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహారాష్ట్ర నాందేడ్ జిల్లా ముగాట్ గ్రామానికి చెందిన సతీశ్ మారుటి గాడ్‌బోలే (25) మృతి చెందాడు. పోలీసుల తెలిపిన వివరాలు.. జూలపల్లి మండలం కాచాపూర్‌లో రామడుగు మండల కేంద్రానికి చెందిన ఊట్కూరి అనిల్ రెడ్డి చికెన్ సెంటర్‌లో సతీశ్ రెండేళ్లుగా పని చేస్తున్నాడు. రామడుగులో మంగళవారం వారసంత ఉండటంతో అన్న అర్జున్ మారుటి దగ్గరకు వచ్చాడు. బుధవారం ఉదయం సతీశ్‌తోపాటు అనిల్‌రెడ్డి వద్ద డ్రైవర్‌గా పని చేస్తున్న స్వామి బైక్‌పై కాచాపూర్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. గుమ్లాపూర్ శివారు దాటాక డాంబర్ ప్లాంటు, రైస్‌మిల్లు వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. సతీశ్‌కు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, ట్రాక్టర్ ట్రాలీలో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలయ్యాయని ఎస్ఐ ఉపేంద్ర వివరించారు.


రోడ్డుపై సతీశ్ మృతదేహం

ప్రాణాలు కాపాడడమే ధ్యేయం

- ఆస్తుల పరిరక్షణకు చర్యలు
- రామగుండం సీపీ శ్రీనివాస్
- 'ఎల్లంపల్లి'లో ఫ్లడ్ రెస్క్యూ టీం డెమో

రామగుండం: అకస్మాత్తుగా వచ్చే వరదలతో ప్రాణాలు కాపాడడం, ఆస్తుల పరిరక్షణే ధ్యేయంగా ఫ్లడ్ రెస్క్యూ టీం ముందుకు సాగుతోందని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. రామగుండం సీపీ, మంచిర్యాల కలెక్టర్ సంతోష్‌తోపాటు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(ఎన్‌డీఆర్ఎఫ్)లోని సుశిక్షితులైన రెస్క్యూటీం ప్రతినిధులతో ఎల్లంపల్లి ప్రాజెక్టులో బుధవారం డెమో నిర్వహించారు. గత వర్షాకాలంలో వరదలతో లోతట్టు ప్రాంతాల్లో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా ప్రజలను అప్రమత్తం చేసేందుకు డెమో చేపట్టామని వివరించారు. ఇందు కోసం రామగుండం సీపీ, మంచిర్యాల కలెక్టర్, డీసీపీలతో ఒక బృందం ఏర్పాటు చేసి, ఫ్లడ్ ఎక్విప్‌మెంట్ అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వరద బాధితులను కాపాడేందుకు, రోడ్డు రవాణాకు ఆటంకం కలిగితే పునరుద్ధరించడం తదితర అంశాల్లో రెస్క్యూ సభ్యులకు శిక్షణ ఇచ్చామన్నారు. అనంతరం సీపీ, మంచిర్యాల కలెక్టర్, డీసీపీ, ఏసీపీలు రెస్క్యూ బోట్‌లో గోదావరి నదిలో శికారు చేశారు. బైనాక్యులర్‌లో ప్రాజెక్టు పరీవాహక ప్రాంతాన్ని వీక్షించారు. ఈ డెమోలో రామగుండం సీపీతోపాటు మంచిర్యాల కలెక్టర్ సంతోష్, డీసీపీ అశోక్‌కుమార్, గోదావరిఖని, మంచిర్యాల ఏసీపీలు రమేశ్, రత్నాపురం ప్రకాశ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


గోదావరి పరీవాహక ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సీపీ శ్రీనివాస్, అధికారులు


నీటిలో మునిగిన వ్యక్తిని కాపాడుతున్న రెస్క్యూ టీం


స్ట్రెచర్‌పై బాధితుడిని సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్న రెస్క్యూ బృందం


బోట్‌లో ప్రయాణిస్తున్న రామగుండం సీపీ, మంచిర్యాల కలెక్టర్

సాక్షి క్లాసిఫైడ్స్

SERVICES

CHANGE OF NAME

I, MANUKA SRINIVAS, H.No: 2-70/B1 Tippapuram, Vemulawada, Karimnagar District, Telangana, old Records in my Name MANUKA SRINIVAS. Correct Name SAGAR MANKA Two names is the SAME person [H-778863]

WANTED

సర్వగ్రామ్ ఫిన్‌కోర్ కం॥లో హుజురాబాద్ బ్రాంచ్‌లో BRO - సేల్స్ ఉద్యోగాలు ఖాళీలు – 20, హోమ్‌లోన్/మార్టిగేజ్/వ్యవసాయ/ గోల్డ్ ఋణాలు సేల్స్ చేయగల సత్తా ఉన్నవారు. అర్హత: డిగ్రీ, ఫిక్స్‌డ్ సాలరీ/ ఇన్సెంటివ్స్ అనుభవం ఉన్నా లేకున్నా జాబ్స్ కలవు. సెల్: 77022 92950 [K-1187417]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classifieds, Advertisements Contact:
9951602933
9951602824

క్లుప్తంగా

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

కరీంనగర్‌కార్పొరేషన్: నగరంలోని 25వ డివిజన్ కిసాన్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మినీ హైమాస్ట్ లైట్లను మేయర్ యాద గిరి సునీల్‌రావు బుధవారం ప్రారంభించారు. చీకట్లలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉం డేందుకు నగర వ్యాప్తంగా వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ ఎడ్ల సరిత అశోక్, స్థానికులు పాల్గొన్నారు.

చీరెల పంపిణీ

విద్యానగర్(కరీంనగర్): అశోక్‌నగర్‌లోని శక్తి సదన్‌లో ఆశ్రయం పొందుతున్న సామాజిక రుగ్మత బాధిత మహిళలకు బుధవారం భరోసా స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో చీరెలు, సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు అకెనపల్లి శివజ్యోతి నాగరాజు, బాధ్యులు లక్ష్మీప్రియ విజయాప్రసాద్, స్వప్న, రాచమల్ల భద్రయ్య, తాటిపల్లి సతీశ్‌బాబు, వేణుగోపాల్, కనకంటి కనకయ్య అనుప్ తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్ ఏర్పాట్లు చేయాలి

కరీంనగర్‌కార్పొరేషన్: ఈనెల 17 నుంచి 19 వరకు బక్రీద్ సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఏర్పాట్లు చేయాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండీ తాజ్ కోరారు. బుధవారం డీఆర్‌వోకు వినతి పత్రం అంద జేశారు. జిల్లాలోని నాలుగు మున్సిపాల్టీలు, 17 మండలాల పరిధిలో శ్మశాన వాటికలు, ఈద్గాలు, మసీదుల వద్ద శానిటేషన్, విద్యుత్, తాగునీటి సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అబ్దుల్ రెహమాన్, హైమద్ అలీ, లయాఖ్ ఖాద్రీ, ఎండీ ఖలీమ్, సయ్యద్ కరీం, ఎండీ ఫిరోజ్, అజీమ్, ఇక్రాం తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా నిర్మాణాలు

సప్తగిరికాలనీ(కరీంనగర్): కరీంనగర్ 16వ డివిజన్ పరిధిలో అనుమతి లేకుండా అక్రమం గా ఆరు అంతస్తుల భవనం నిర్మిస్తున్నా.. టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదం టూ బుధవారం సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో ఆరోపించారు.

'ప్రకృతి క్లబ్' ప్రమాణ స్వీకారోత్సవం

సప్తగిరికాలనీ(కరీంనగర్)/కరీంనగర్‌టౌన్: కరీంనగర్‌లోని మానేరు లయన్స్ క్లబ్ వారిచే నూతనంగా స్థాపించబడిన కరీంనగర్ ప్రకృతి లయన్స్ క్లబ్ ప్రాథమిక సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం బుధవారం స్థానిక ఐఎంఏ హాలులో ఘనంగా జరిగింది. అధ్యక్షుడిగా మహమ్మద్ అక్బర్, కార్యదర్శిగా ముత్యం శంకర్, కోశాధికారిగా గుండా ప్రవీణ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. ప్రకృతి లయన్స్ క్లబ్ అధ్యక్షురాలిగా రావికంటి భాగ్యలక్ష్మి, కార్యదర్శిగా గట్టు విజయరాణి, కోశాధికారిగా వేముల పద్మావతి ఎన్నికయ్యారు. ఇండక్షన్ ఆఫీసర్ గాలిపెల్లి వెంకట్, రీజియన్ చైర్మన్ నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. లయన్‌లు చిదుర సురేశ్, హన్మాండ్ల రాజిరెడ్డి, సింహరాజు కోదండరాములు, మొర భద్రేశం తదితరులు పాల్గొన్నారు.

60 వాహనాల పట్టివేత

కరీంనగర్‌క్రైం: నగరంలో మైనర్లు నడుపుతున్న వాహనాలను ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు. ట్రాఫిక్ సీఐలు కరీం ఉల్లాఖాన్, పర్స రమేశ్ వివరాల ప్రకారం.. బుధవారం నగంరలోని ఎస్సారార్ కళాశాల, రాంనగర్, కోర్టు చౌరస్తా, కమాన్ చౌరస్తాతోపాటు వివిధ ప్రాంతాల్లో మైనర్లు నడుపుతున్న 60 వాహనాలను పట్టుకున్నారు. వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్ఐ స్వామి, ఎస్సై ఇషాక్ అహ్మద్, ప్రమోద్‌రెడ్డి, ఆర్ఎస్ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

15న లాటరీ పద్ధతిలో ఎంపిక

కరీంనగర్: 2024-25 సంవత్సరానికి గాను జిల్లా లోని బెస్ట్ అవైలబుల్ స్కూళ్లలో 1వతరగతి(నాన్-రెసిడెన్షియల్), 5వతరగతి(రెసిడెన్షియల్)లో ప్రవేశం నిమిత్తం ఎస్సీ విద్యార్థినీవిద్యార్థులను ఈనెల 15న లాటరీ పద్ధతిలో ఎంపిక చేయనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థినీవిద్యార్థులతో సహా వారి తల్లిదండ్రులు ఈనెల 15న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ ఆడిటోరియంలో హాజరు కావాలని పేర్కొన్నారు.

పీఈటీలుగా ఎదగాలి

కరీంనగర్‌స్పోర్ట్స్: పీసెట్ అభ్యర్థులు వ్యాయామ ఉపాధ్యాయులుగా ఎదిగి, విద్యార్థులను ఒలింపిక్స్ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పీసెట్)లో భాగంగా బుధవారం ఉదయం మహిళా అభ్యర్థుల శారీరక సామర్థ్య పరీక్షలను ప్రారంభించారు. 400 మందికి పైగా హాజరవగా, రన్నింగ్, లాంగ్ జంప్, షాట్‌పుట్, హైజంప్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, హ్యాండ్‌బాల్, హాకీ తదితర క్రీడాంశాల్లో ప్రతిభను పరీక్షించారు.

నేటి నుంచి డీలక్స్ బస్సు సౌకర్యం

విద్యానగర్(కరీంనగర్): ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని నిజామాబాద్ నుంచి వయా కరీంనగర్ మీదుగా వరంగల్‌కు గురువారం నుంచి డీలక్స్ బస్సు సౌకర్యం కల్పించినట్లు రీజనల్ మేనేజర్ ఎస్.సుచరిత తెలిపారు. ఈ బస్సు నిజామాబాద్ నుంచి ఉదయం 6.00, 8.45, 7.30, 8.00, 8.30, 9.00, 13.00, 14.30, 15.00, 15.30, 16.00 గంటలకు ఉంటుందన్నారు.

కంపు కొడుతున్న కాలనీ

- మురుగు నీళ్లతో నేతకానికాలనీవాసుల సావాసం
- విజయపురిలో అధ్వానంగా పారిశుధ్యం
- పట్టించుకోవాలంటూ స్థానికుల వేడుకోలు


డ్రైనేజీ నీళ్లు నిలవడంతో పుట్టుకొస్తున్న దోమలు



డ్రైనేజీలోనే నిలిచిన మురుగు నీళ్లు


డ్రైనేజీ నీళ్లు తమ ప్రాంతానికి రాకుండా ఇసుక బస్తాలు అడ్డుగా వేసిన వైనం

కరీంనగర్‌కార్పొరేషన్: ఓవైపు మురుగు నీళ్లు.. మరోవైపు దోమలు.. ఇంకోవైపు దుర్గంధం.. నగర పాలక సంస్థ 19వ డివిజన్ పరిధిలోని విజయపురి నేతకాని కాలనీవాసులు డ్రైనేజీ నీటితో సావాసం చేస్తున్నారు. సంవత్సరాలుగా సమస్య వెంటాడుతున్నా.. పట్టించుకోని అధికారుల తీరుతో విసుగెత్తిన కాలనీ వాసులు తాము ఉండేదెలా అంటూ ప్రశ్నిస్తున్నారు. పారిశుధ్య నిర్వహణ చేయాల్సిన నగరపాలక సంస్థ సిబ్బంది పత్తా లేకుండా పోవడం, అధికారులు పట్టించుకోకపోవడంతో.. తమకు దిక్కెవరంటూ నిలదీస్తున్నారు.

నిర్వహణ లేక..

నగరపాలక సంస్థలో విలీన ప్రాంతమైన విజయపురి నేతకానికాలనీలో పారిశుధ్యం అధ్వానంగా మారింది. నిర్వహణ లేకపోవడంతో కాలనీవాసుల అవస్థలు అంతా ఇంతా కాదు. శాతవాహన యూనివర్సిటీకి సమీపంలోని విజయపురికాలనీ పాత గ్రామ పంచాయతీ వెనక ఉన్న ఈ కాలనీ ప్రస్తుతం డ్రైనేజీ నీళ్లతో కంపు కొడుతోంది. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే మురుగు నీళ్లు, కాలనీకి సంబంధించిన మురుగు నీళ్లు ముందుకు వెళ్లే దారి లేకుండా పోవడంతో ఇక్కడే ఇళ్ల మధ్యలో నిలిచిపోతున్నాయి. కాలనీలో పూర్తిస్థాయిలో డ్రైనేజీల నిర్మాణం లేకపోవడం, ఉన్న డ్రైనేజీల నిర్వహణ లోపం ఫలితంగా కాలనీవాసులకు కంటి మీద కునుకు లేకుండా పోతోంది. కాలనీలో మురుగు నీళ్లు ఎక్కడికక్కడే నిలిచిపోతుండడంతో.. దోమలు విపరీతంగా పుట్టుకొస్తున్నాయి. దీంతో కాలనీల్లో జ్వరపీడితుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఈ సమస్య మరింత తీవ్రం కానుంది. వర్షాలు పడగానే మురుగు నీళ్లతో కూడిన వరద నీళ్లు ఇళ్లను ముంచెత్తే ప్రమాదముందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు.

మట్టి పోస్తూ..

డ్రైనేజీ కనెక్టివిటీ సక్రమంగా లేకపోవడంతో మురుగు నీళ్లు ముందుకు పోవడం లేదు. ప్రధాన రోడ్డు వెంట ఉన్న డ్రైనేజీకి కాకుండా.. కాలనీ గుండా డ్రైనేజీలు మళ్లిస్తుండడంతో సమస్య జఠిలమవుతోంది. మురుగు నీళ్లు తమ ఇళ్లలోకి వస్తున్నాయని, ఇళ్ల ముందు నిలుస్తున్నాయనే కారణంగా కొంత మంది ఎక్కడికక్కడ డ్రైనేజీల్లో మట్టి పోస్తూ ఇసుక బస్తాలతో అడ్డుకుంటున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో మురుగు నీళ్లు నెలల తరబడి ఇళ్లలోనే నిలిచి కంపు కొడుతున్నాయి. ఎప్పటికప్పుడు సిల్ట్ తీయాల్సిన పారిశుధ్య సిబ్బంది ఇటువైపు రావడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదుతో..

తమ కాలనీలో డ్రైనేజీలు శుభ్రం చేయడం లేదంటూ ప్రజావాణిలో కాలనీవాసులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో.. నగరపాలక సంస్థ అధికారులు పారిశుధ్య సిబ్బందితో కలిసి మంగళవారం కాలనీకి వచ్చారు. కాని కేవలం ఒకటి, రెండుచోట్ల నామమాత్రంగా సిల్ట్ తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లి వెళ్లారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య సిబ్బంది వచ్చి వెళ్లినా.. డ్రైనేజీల్లో నీళ్లు నిలిచే ఉండడం గమనార్హం. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

ఇండ్లల్ల ఉండేటట్టు లేదు



ముగురు నీళ్లు మా ఇండ్లల్ల పొంటే ఉంటున్నయి. దోమలు పెరిగి మా ఇండ్లల్ల జ్వరాలు వస్తున్నాయి. మీది నుంచి వచ్చే డ్రైనేజీ నీళ్లన్ని మా ఇంటికే చేరుతున్నయ్. ఇక్కడి నుంచి ముందుకు పోకుండా పక్కనున్న ఇండ్లోళ్లు డ్రైనేజీకి అడ్డం పెట్టిండ్రు. మున్సిపాల్టీ వాళ్లు మాత్రం ఇటువైపు కూడా వస్తలేరు. మోరీలు తీస్తలేరు. మా గురించి పట్టించుకునేటోళ్లే లేరు.

– బండారి లక్ష్మి, అస్తపురం ప్రమీల, గోలె లక్ష్మి, గోలె కొమురవ్వ

శాశ్వత పరిష్కారం చూపాలి



కాలనీలో పారిశుధ్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. సంవత్సరాలుగా ప్రతిసారి ఇక్కడ ఇదే సమస్య నెలకొంటోంది. అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా పరిష్కారం మాత్రం చూపడం లేదు. జవాన్ రావడం లేదు. డ్రైనేజీలు క్లీన్ చేయడం లేదు. డ్రైనేజీల కనెక్టివిటీ కొనసాగిస్తే.. ఎగువ భాగం నుంచి వచ్చే డ్రైనేజీని మెయిన్ రోడ్ డ్రైనేజీకి కలిపితే సమస్య పరిష్కారమవుతుంది.

– దుర్గం మారుతి, విజయపురికాలనీ

పేద వర్గాల అభ్యున్నతికి విద్యే చక్కని మార్గం


కొత్తపల్లి: పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న తిరుపతినాయక్

కొత్తపల్లి: బడుగు, బలహీన, పేద వర్గాల ప్రజల అభ్యున్నతికి విద్యాభ్యాసం ఒక్కటే చక్కని మార్గమని వైస్ ఎంపీపీ భూక్య తిరుపతినాయక్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా ప్రభుత్వపరంగా మంజూరైన ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులను బుధవారం చింతకుంట శాంతినగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అందజేశారు. శాంతినగర్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సుజాత, విద్యాకమిటీ చైర్మన్ తార, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరీంనగర్‌రూరల్: వేసవి సెలవుల అనంతరం బుధవారం పునఃప్రారంభమైన ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. చామనపల్లి జెడ్పీ పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించగా.. ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలను అందించారు. చెర్లభూత్కూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్, పుస్తకాలను పంపిణీ చేశారు. దుర్శేడ్ ప్రాథమిక పాఠశాలలో మాజీ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు, సింగిల్‌విండో మాజీ చైర్మన్ కోరుకంటి వేణుమాధవరావు, డైరెక్టర్ గాజుల అంజయ్య, ప్రధానోపాధ్యాయురాలు జానకిదేవి తదితరులు పాల్గొన్నారు. గోపాల్‌పూర్‌లో వైస్ ఎంపీపీ వేల్పుల నారాయణ, మాజీ సర్పంచ్ ఊరడి మంజుల, ఎంపీవో జగన్మోహన్ రెడ్డి, కార్యదర్శి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మానేరులో విద్యార్థులకు గ్రాండ్ వెల్‌కమ్


చిన్నారులతో మానేరు విద్యాసంస్థల అధినేత అనంతరెడ్డి

సప్తగిరికాలనీ(కరీంనగర్): కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థల్లో బుధవారం 2024-25 విద్యాసంవత్సరం ప్రారంభం సందర్భంగా తొలి రోజు విద్యార్థులకు గ్రాండ్ వెల్‌కమ్ చెప్పారు. 45 రోజులకు పైగా వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పాఠశాలలను బెలూన్లతో అందంగా అలంకరించారు. మానేరు విద్యాసంస్థల ఆధ్వర్యంలో శ్రీనగర్‌కాలనీలో నడుస్తున్న హగ్స్ అండ్ హర్ట్స్ ఇంటర్నేషనల్ కిడ్స్ పాఠశాలలో వెల్‌కమ్ బ్యాక్ టూ స్కూల్ పేరిట సెల్ఫీ బోర్డులను ఏర్పాటు చేసి ఆకట్టుకున్నారు. మానేరు విద్యాసంస్థల చైర్మన్ కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కడారి కృష్ణారెడ్డి చిన్నారి విద్యార్థులకు గులాబీ పూలు, పెన్సిళ్లను అందించి స్వాగతం పలికారు. అనంతరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్‌ను అందించేలా మానేరు విద్యాబోధన జరుగుతుందన్నారు. ఆయా విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ విధానం రద్దు చేయాలి


కరీంనగర్‌టౌన్: తమకు బయోమెట్రిక్ విధానం రద్దు చేయాలని అర్బన్ హెల్త్ సెంటర్ ఏఎన్‌ఎంలు కోరారు. ఈ మేరకు తెలంగాణ అర్బన్ హెల్త్ సెంటర్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాతకు వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్కడాలేని విధంగా గత సెప్టెంబర్‌లో ఇక్కడ బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టారని తెలిపారు. దీనివల్ల ఫీల్డ్ వర్క్ చేస్తున్న ఏఎన్‌ఎంలు పొద్దున, సాయంత్రం వేలిముద్రలు వేయాల్సి వస్తోందన్నారు. దీనివల్ల మాతాశిశు సంరక్షణ కేంద్రానికి గర్భిణులను తరలించడం, సర్వేలు, ఇతర సేవలకు ఆలస్యమవుతోందని పేర్కొన్నారు. స్పందించిన డీఎంహెచ్‌వో ఏఎన్‌ఎంలకు బయోమెట్రిక్ తీసివేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు సంపూర్ణ, కార్యదర్శి స్వరూప, కోశాధికారి స్రవంతి, ఉపాధ్యక్షురాళ్లు సంతోషకుమారి, ఉమాదేవి, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి


మాట్లాడుతున్న మహేశ్


కరీంనగర్: రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.మహేశ్, ఎస్.వి.శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. శ్రీచైతన్య, నారాయణ లాంటి కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ గుర్తింపు లేకుండానే విచ్చలవిడిగా బ్రాంచీలు నెలకొల్పుతూ విద్యార్థి తల్లిదండ్రుల నుంచి రూ.కోట్లు దండుకుంటున్నాయని మండిపడ్డారు. తక్షణమే జిల్లా డీఈవో శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైనా కూడా విద్యార్థులను పాత సమస్యలే వెంటాడుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నేటికీ పూర్తిస్థాయిలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయలేదని అన్నారు. మూతబడుతున్న ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేయాల్సిన అవసరముందన్నారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు పూర్తయినా.. ఇంతవరకు విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం శోచనీయమని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కూతాటి రాణాప్రతాప్, జిల్లా సహాయక కార్యదర్శి కొయ్యడ అరవింద్, జిల్లా నాయకులు ఎండీ అస్లాం, ఎండీ సోను, నేరెళ్ల సాయికిరణ్, జి.కౌశిక్, మహ్మద్ ఆఫ్రోజ్, ఎస్కే సమీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి


సూపరింటెండెంట్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులు

కరీంనగర్: విద్యాహక్కు చట్టాలను ఉల్లంఘించి నడుపుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జాతీయ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్‌యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం డీఈవో కార్యాలయంలో సూపరింటెండెంట్ నర్సింహస్వామికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.లక్షల కొద్ది ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని మండిపడ్డారు. స్కూళ్లలో పుస్తకాలు, యూనిఫాంల పేరిట అనేక విధాలుగా తల్లిదండ్రుల నుంచి దోపిడీ చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యావ్యవస్థలపై చర్యలు తీసుకొని వాటి అనుమతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస అర్హతలు లేకుండా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రణీత్, సురేశ్, చరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

నీట్ అవకతవకలపై విచారణ చేపట్టాలి


ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

కరీంనగర్: దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేశ్ మాట్లాడారు. మే 5న నీట్ పరీక్షను నిర్వహించగా.. దాదాపు దేశవ్యాప్తంగా 24లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారన్నారు. ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేసున్నారని అన్నారు. వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 రావడం, వారి పరీక్ష కేంద్రం ఒకటే కావడం వారి అనుమానాలకు బలాన్నిస్తోందన్నారు. నాయకులు పొన్నం భాస్కర్, హరీశ్, నవీన్, లావణ్య, మమత, వనిత, సుమలత పాల్గొన్నారు.

'బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం'

కరీంనగర్: ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మిక, మహిళా, శిశు సంక్షేమ శాఖలు బుధవారం కలెక్టరేట్ నుంచి తెలంగాణచౌక్ వరకు ర్యాలీ నిర్వహించాయి. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ.. బాల కార్మిక వ్యవస్థను అందరం కలిసి నిర్మూలిద్దామని అన్నారు. కరీంనగర్‌ను బాల కార్మికులు లేని జిల్లాగా మార్చాలని పిలుపునిచ్చారు. వారు ఎక్కడైనా కనిపిస్తే 1098 నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. బాలలు బడిలో ఉండాలని, పనిలో పెట్టుకుంటే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ ధనలక్ష్మి, సభ్యులు రేండ్ల కళింగ శేఖర్, లేబర్ కమిషనర్ శ్యామల్, ఇన్‌చార్జి జిల్లా సంక్షేమ అధికారి సబిత, డీసీపీవో శాంత, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 జిల్లా కో-ఆర్డినేటర్ సంపత్, పోలీసు, విద్య, కార్మిక, మహిళా, శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని నిర్మాణాలపై చర్యలేవి?

- అధికారులను నిలదీసిన కౌన్సిలర్లు


మున్సిపల్ సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు, అధికారులు

కొత్తపల్లి: కొత్తపల్లి పట్టణ పరిధిలో అడ్డగోలుగా అనుమతి లేకుండా నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు మామూలుగా తీసుకుంటుండటంపై పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కళ్లెదుటే జోరుగా అక్రమ లేఅవుట్లు, అనుమతి లేని నిర్మాణాలు జరుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. అసలే నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్న ఈ నిర్మాణాలు, లేఅవుట్లపై ఉదాసీన వైఖరి ఏమిటని ప్రశ్నించారు. కొత్తపల్లి మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం వాడివేడిగా జరిగింది. నాలా అనుమతి లేకుండా నిర్మాణాలు, లేఅవుట్లు లేకుండా భూక్రయవిక్రయాలు జరుగుతున్నాయని, వాటికి అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిపై స్పందించిన కమిషనర్ నెల రోజుల్లో నిర్మాణాలు, లేఅవుట్లపై తేల్చుతామని హామీ ఇచ్చారు. ఇంటి పన్ను వసూలు పేరుతో నోటీసులివ్వకుండా నల్లా కనెక్షన్లు తొలగించడం వల్ల కౌన్సిలర్లు అపవాదు ఎదుర్కోవాల్సి వచ్చిందని, ఇకపై ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని కోరారు. ఇంటి పన్ను తగ్గించాలని కలెక్టర్ పంపిన ప్రతిపాదనలపై అధికారులు దృష్టి సారించి తగ్గింపు ఆదేశాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొటేషన్లపై, ఇంటి రివిజన్ నఖలుపై ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని తెలిపారు. జనరల్ ఫండ్ జమ చేసి పట్టణంలో విద్యుత్ స్తంభాలను వేయించాలని, శ్మశాన వాటికల్లో సౌకర్యాలతోపాటు ధర్మయ్యకుటం శ్మశాన వాటికలో బోర్‌వెల్ వేయాలని కోరారు. 15వ ఆర్థిక సంఘం నిధుల కింద వార్డుకు రూ.లక్ష ప్రతిపాదనలు కోరుతూ నిర్ణయించారు. పట్టణంలో కుక్కల బెడద ఎక్కువైందని, వాటివల్ల పలువురు నష్టపోయారని, వెంటనే వాటిని నివారించాలని డిమాండ్ చేశారు. వర్షాకాలంలో సానిటేషన్‌ను మెరుగుపరచడంతోపాటు మురుగు కాలువలు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కమిషనర్ రమేశ్, కౌన్సిలర్లు వాసాల రమేశ్, జేరిపోతుల మొండయ్య, ఎం.వేణుగోపాల్, జేరిపోతుల అంజలి, నజియాబాబా, గున్నాల విజయ, స్వర్గం వజ్రాదేవి, గందు రాంబాబు, సత్యనారాయణరెడ్డి, వేముల కవిత, కోఆప్షన్ సభ్యులు ఫక్రుద్దీన్, ప్రభాకర్, కట్ల మమత, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు సరికావు

కరీంనగర్‌కార్పొరేషన్: మంత్రి పొన్నం ప్రభాకర్‌పై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆరెపల్లి మోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బొగ్గు గనులు పుట్టినప్పటి నుంచి బూడిద రవాణా ఉందని, విషయ పరిజ్ఞానం లేకుండా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఆధారాలు లేకుండా మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు.

మంత్రి 'పొన్నం'కు క్షమాపణ చెప్పాలి

విద్యానగర్(కరీంనగర్): హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, ఆయన కుటుంబసభ్యులకు క్షమాపణ చెప్పాలని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్‌లోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్టీపీసీ బూడిద రవాణాలో పెద్ద కుంభకోణం జరుగుతోందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మంత్రి ప్రభాకర్‌తోపాటు ఆయన కుటుంబసభ్యులపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేటర్ కోటగిరి భూమాగౌడ్, మాజీ కార్పొరేటర్ మాచెర్ల ప్రసాద్‌లు, గౌడ సంఘం నాయకులు పంజాల వెంకటేశ్వర్, బత్తిని చంద్రయ్య, దూలం అంజయ్య, తాళ్లపల్లి సంపత్, పురుషోత్తం, సుగుణాకర్, ఆసిస్‌గౌడ్, పంజాల విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ మంత్రి కాబట్టే 'పొన్నం'పై ఆరోపణలు

కరీంనగర్‌కార్పొరేషన్: బలహీనవర్గాలకు చెందిన మంత్రి కాబట్టే పొన్నం ప్రభాకర్‌పై పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపణలు చేస్తున్నాడని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్‌రాజు విమర్శించారు. బుధవారం నగరంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. పొన్నంపై కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్ రాష్ట్ర మంత్రి కావడాన్ని కౌశిక్‌రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నాడని మండిపడ్డారు. బూడిద లారీలు గతంలోనూ వెళ్లాయని, కాని పొన్నం మంత్రి అయిన తరువాతే ఎందుకు టార్గెట్ చేశారని ప్రశ్నించారు. బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ మియాపురం రవీంద్రచారి, పడగంటి హనుమంతు, పెందోట శ్రీనివాస్, జెట్టి శ్రీనివాస్, రమేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి


మాట్లాడుతున్న సదానందచారి

విద్యానగర్(కరీంనగర్): తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కో-ఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ సంస్థకు అనుబంధ సంఘాలైన ప్రాథమిక విశ్వబ్రాహ్మణ కో-ఆపరేటివ్ సొసైటీల లిమిటెడ్ సంఘాలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2015 నుంచి 2018 వరకు సబ్సిడీ కోసం దరఖాస్తులు తీసుకున్నా ఇప్పటివరకు సబ్సిడీ మంజూరు కాలేదని, వెంటనే సబ్సిడీ మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాల అభివృద్ధి సంక్షేమ సమాఖ్య రాష్ట్ర, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తొమిటి సదానందచారి డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్ ప్రెస్ భవన్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం కో-ఆపరేటివ్ సొసైటీలను నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రకటించిన డిక్లరేషన్ ప్రకారం కో-ఆపరేటివ్ సొసైటీలకు సబ్సిడీ మంజూరు చేయాలన్నారు. సాధారణ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారికి రూ.50వేలు, ప్రొఫెషనల్ స్కీం కింద దరఖాస్తు చేసుకున్న ఒక్కో సభ్యుడికి రూ.80వేలు వెంటనే మంజూరు చేయాలని అన్నారు. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సహకార సంఘాల కార్పొరేషన్లకు పాలక మండలి ఏర్పాటు చేయాలన్నారు. సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కాసుల కిరణ్‌కుమార్, తాడూరి రంగయ్య, ఆపాద అంబాద్రి, శేఖర్ పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నివాళి

కరీంనగర్‌టౌన్: జమ్మూకాశ్మీర్‌లో పాకిస్తాన్ మద్దతు గల ఇస్లామిక్ తీవ్రవాదుల దాడిలో ఈనెల 9న మృతిచెందిన యాత్రికులకు బుధవారం తెలంగాణ చౌక్‌లో విశ్వహిందూ పరిషత్-బజరంగ్‌దళ్ నేతలు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. విద్యాసాగర్, తోట ప్రదీప్‌కుమార్, కన్నం శంకర్ మాట్లాడుతూ.. కత్రా నుంచి శివుని దర్శనం కోసం శివ్‌ఖోడికి వెళ్తున్న హిందూ యాత్రికులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణారెడ్డి, శ్రీనివాస్, తోట రాజేందర్, కిషన్, రంజిత్, శివ, అఖిల్, అజయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నాగవెల్లి పట్నం

కరీంనగర్‌రూరల్: దుర్శేడ్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరేణుకా ఎల్లమ్మ పటాల్లో భాగంగా బుధవారం బైండ్ల పూజారులు ఆలయంలో పలు రంగులతో ఆకర్షణీయంగా నాగవెల్లి పట్నం వేశారు. ఎల్లమ్మ-జమదగ్ని కల్యాణోత్సవం నిర్వహించి కథను ప్రదర్శించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కరీంనగర్ జిల్లా :
9951602933, 9951602958, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : మొండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : ప్రశాంత్ - 7331119941
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899

క్లుప్తంగా...

మెరుగైన సేవలు అందించాలి

సిరిసిల్ల అర్బన్ బ్యాంకు పాలకవర్గానికి కేటీఆర్ సూచన



సాక్షి, హైదరాబాద్: నిరంతరం వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సిరిసిల్ల అర్బన్ బ్యాంకు పాలకవర్గ సభ్యులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ సూచించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన అర్బన్ బ్యాంకు పాలకవర్గ సభ్యులు బుధవారం హైదరాబాద్‌లోని కేటీఆర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళితో పాటు డైరెక్టర్లు, పాలకవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బ్యాంకు అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని కేటీఆర్ అన్నారు.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జయారెడ్డి



సాక్షి, హైదరాబాద్: యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సంగారెడ్డి జిల్లాకు చెందిన టి.జయారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు యూత్‌కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బి.వి.శ్రీనివాస్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన యూత్ కాంగ్రెస్ నాయకురాలిగా ఆమె చేసిన సేవలను గుర్తించి పదోన్నతి కల్పిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జగ్గారెడ్డి కుమార్తె అయిన జయారెడ్డి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా జయారెడ్డి 'సాక్షి'తో మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా నెరవేరుస్తానని చెప్పారు.

స్థానిక సంస్థల బలోపేతంపై పరస్పర సహకారం

తెలంగాణ, కర్ణాటక నిర్ణయం

సాక్షి, హైదరాబాద్: స్థానిక సంస్థల బలోపేతానికి పరస్పరం సహకరించుకునే విషయంపై దృష్టి సారించామని తెలంగాణ ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కర్ణాటక రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ నారాయణస్వామి వెల్లడించారు. తెలంగాణ స్థానిక సంస్థల పనితీరును పరిశీలించడంతో పాటు వాటి ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడానికి కర్ణాటక ఆర్థిక సంఘం బృందం రాష్ట్రంలో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యాలయంలో బుధవారం రెండు రాష్ట్రాల ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కర్ణాటకలోని స్థానిక సంస్థల పని తీరును వివరించడంతో పాటు ఆర్థిక పరిపుష్టికి తమ రాష్ట్రంలో తీసుకున్న నిర్ణయాలను నారాయణస్వామి వివరించారు. ఇతర రాష్ట్రాలలో పర్యటించి రెండు రాష్ట్రాల స్థానిక సంస్థల పనితీరును మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించారు.

'పత్తి విత్తనాల బ్లాక్ దందాలో మంత్రి హస్తం'



సూర్యాపేట: రాష్ట్రంలో పత్తి విత్తనాల కొరతలో ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందని, పత్తి విత్తనాల బ్లాక్ దందాలో ఓ మంత్రి హస్తం కూడా ఉందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి ఆరోపించారు. ఆధారాలు రాగానే పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడిస్తామన్నారు. జగదీష్ రెడ్డి బుధవారం సూర్యాపేటలో బుధవారం మీడియా తో మాట్లాడారు. ప్రభుత్వం కొలువుదీరి 6నెలలైనా హామీల అమలు మరచి గత ప్రభుత్వాలపై నిందలు వేస్తూ కాంగ్రెస్ పబ్బం గడుపుతోందన్నారు.ప్రభుత్వం చేతగానితనాన్ని కప్పిపుచ్చుకుంటూ కమిషన్ల ఏర్పాటు పేరుతో డ్రామాలు చేస్తోందని ఎద్దేవా చేశారు. ఎన్ని కమిషన్లు వేసినా ఎవరికీ లేదనీ, కానీ కమిషన్ల విచారణ పేరుతో రైతు రుణమాఫీపై దృష్టి మరల్చేందుకే కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోందన్నారు.

తెలంగాణపై చంద్రబాబు, రేవంత్ కుట్రలు

బాల్క సుమన్

సాక్షి, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు కనుసన్నల్లోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన నడిపిస్తున్నారని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన పదేళ్ల తర్వాత రాష్ట్రంపై చంద్రబాబు, రేవంత్ కుట్రలు మొదలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో కలిసి బుధవారం తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్ మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు సూచనల మేరకే నీటి పారుదల శాఖ సలహాదారుగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆదిత్యనాథ్ దాస్‌ను రేవంత్ ప్రభుత్వం నియమించిందన్నారు. ఆదిత్యనాథ్ నియామకాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు చెందిన ఏడు మండలాలను ఆంధ్రాలో కలిపినా రేవంత్ మాట్లాడలేదని నిందించారు.

సివిల్ సప్లైస్ కుంభకోణంలో రేవంత్: పెద్ది సుదర్శన్ రెడ్డి

పౌర సరఫరాల శాఖ కుంభకోణంలో సీఎం రేవంత్ రెడ్డి పాత్ర ఉందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. అందుకే ఆ శాఖలో భారీ కుంభకోణం జరిగినా ప్రభుత్వం స్పందించడం లేదని, అక్రమాలకు పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎంబీబీఎస్‌కు నీలం.. ఆయుర్వేదకు ఆకుపచ్చ!



ప్రైవేటు ఆస్పత్రులకు కలర్ కోడెడ్ బోర్డులు.. నకిలీ ప్రైవేటు డాక్టర్లకు చెక్ పెట్టడమే లక్ష్యం

రాష్ట్రంలోనూ అమలు చేయాలంటున్న తెలంగాణ వైద్యులు..

కర్ణాటకలో అమలు చేస్తున్న విధానంపై చర్చ

సాక్షి, హైదరాబాద్: ఎంబీబీఎస్ సహా ఇతర స్పెషలిస్ట్ ప్రైవేట్ డాక్టర్లు తమ ఆసుపత్రుల ముందు తప్పనిసరిగా నీలం (బ్లూ) రంగు బోర్డులు, ఆయుర్వేద డాక్టర్లు ఆకుపచ్చ బోర్డులు పెట్టే విధానాన్ని తెలంగాణలోనూ అమలు చేయాలని స్థానిక వైద్యులు కోరుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న నేపథ్యంలో రోగులు నిజమైన వైద్యులను గుర్తించేలా, ఏ తరహా వైద్యుడని తెలుసుకునేలా.. కర్ణాటక వైద్య ఆరోగ్యశాఖ ఈ చర్యలు తీసుకుంది. ప్రైవేట్ ఆసుపత్రులు తమ ప్రత్యేకతను తెలిపే రంగు (కలర్ కోడెడ్) బోర్డులు పెట్టాలని ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కర్ణాటక వైద్యులు హర్షం వ్యక్తం చేస్తుండగా.. మరోవైపు ఇది దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. అటువంటి రంగు బోర్డుల వల్ల రోగులు మోసపోరనీ, నకిలీ డాక్టర్లను పట్టుకోవచ్చని అంటున్నారు. తెలంగాణలో ఆర్ఎంపీ, పీఎంపీ ప్రాక్టీస్ చేసేవారు కూడా బోర్డులు పెట్టుకుని డాక్టర్లుగా చెలామణి అవుతున్నారని... అలాంటి వారికి ఇలాంటి నిబంధన చెక్ పెడుతుందని చెబుతున్నారు.

ప్రజలకు సులభంగా కన్పించాలి

కర్ణాటక ప్రైవేట్ మెడికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం కలర్ కోడెడ్ బోర్డుపై తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ నంబర్, ఆసుపత్రి పేరు, యజమాని, ఇతర సంబంధిత వివరాలను చూపాలి. ఆయా బోర్డులపై వారు చేసే వైద్యం, ఆ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న సేవలు ప్రదర్శించాలి. ప్రజలకు సులభంగా కనిపించేలా ఈ సమాచారాన్ని ఆసుపత్రి ఆవరణలోని ప్రముఖ ప్రదేశంలో ఉంచాలని కర్ణాటక ప్రభుత్వం పేర్కొంది. దీనివల్ల అర్హత లేని ప్రాక్టీషనర్లను రోగులే గుర్తించేందుకు వీలు కలుగుతుంది. రంగు కోడెడ్ బోర్డులు పెట్టని ప్రైవేట్ ఆసుపత్రులపై అక్కడి ప్రభుత్వం చర్యలు కూడా చేపట్టనుంది. పెద్దయెత్తున జరిమానాలు విధించేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఈ నిబంధన తెలంగాణలోనూ అమలు చేయాలనే డిమాండ్ పెరుగుతోంది. మోసగాళ్ల నుండి రోగులను రక్షించడానికి ఈ విధానం ఉపయోగపడుతుందని తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ చెప్పారు. తెలంగాణలోనూ దీన్ని అమలు చేయాలని డాక్టర్ అర్షియ కోరారు.

'టైమ్‌బౌండ్' ఒత్తిడే!

▶ మొదటి పేజీ తరువాయి

ఇంజనీర్లను కూడా జస్టిస్ పినాకి చంద్రఘోష్ బుధవారం తన కార్యాలయం విచారించారు. డిజైన్ల తయారీలో ఒక్కొక్కరి పాత్రను అడిగి తెలుసుకున్నారు. డిజైన్ల ప్రకారమే పనులు జరిగాయా? తర్వాత డిజైన్లను ఏమైనా మార్చారా? ఎవరి ఆదేశాలతో మార్పులు చేశారు? షీట్‌ఫైల్స్‌కు బదులు సెకెంట్ పైల్స్‌ను ఎందుకు డిజైన్లలో సిఫారసు చేశారు? వంటి అంశాలపై ప్రశ్నలు గుప్పించినట్టు సమాచారం. ఇక బరాజ్‌ల వద్ద నీటి లభ్యతను నిర్ధారించిన హైడ్రాలజీ విభాగంలో పనిచేస్తున్న చీఫ్ ఇంజనీర్ శంకర్‌నాయక్, మరో ఐదుగురు ఇంజనీర్లను సైతం జస్టిస్ చంద్రఘోష్ ప్రశ్నించారు.

ఆదేశించిన వారినీ పిలిచి విచారిస్తాం: జస్టిస్ చంద్రఘోష్

బ్యారేజీల డిజైన్లు, నిర్మాణం, నిర్వహణలో లోపం ఎక్కడ జరిగింది? ఎవరు చేశారో తేలుస్తామని జస్టిస్ చంద్రఘోష్ వెల్లడించారు. నిర్మాణ సంస్థల ప్రతినిధులను ప్రశ్నించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎవరి ఆదేశాలతో బరాజ్‌ల నిర్మాణ పనులు జరిగాయో రికార్డు రూపంలో సమాచారం అందిన తర్వాత వారిని విచారణకు పిలుస్తామన్నారు. నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, నిర్మాణ సంస్థలు సమర్పించిన అఫిడవిట్లను పరిశీలించాక అవసరమైన వారిని మళ్లీ పిలిపించి విచారిస్తామని తెలిపారు. వాస్తవాలను తెలుసుకోవడానికే అఫిడవిట్లను దాఖలు చేయాలని కోరినట్టు చెప్పారు. బరాజ్‌ల డిజైన్లు, నిర్మాణం, నిర్వహణపై వివరాలు అఫిడవిట్లలో ఉండాలని నిర్మాణ సంస్థలను కోరినట్టు తెలిపారు. ఎలాంటి సమాచారమైనా అఫిడవిట్ రూపంలో దాఖలు చేస్తేనే కమిషన్ స్వీకరిస్తుందన్నారు. తప్పుడు సమాచారంతో అఫిడవిట్లు దాఖలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్, కాగ్ నివేదికలు అందాయని.. వాటిని పరిశీలిస్తున్నామని తెలిపారు. న్యాయ విచారణలో భాగంగా విజిలెన్స్, కాగ్ అధికారులను సైతం ప్రశ్నిస్తామన్నారు.

3 నెలల్లో లక్ష దరఖాస్తులు

▶ మొదటి పేజీ తరువాయి

ఆదేశాలు జారీ చేయనుంది.

ధరణి కమిటీ చొరవతో..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు 2.45 లక్షల ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. కలెక్టర్ల పని ఒత్తిడికి తోడు పోర్టల్‌లోని సాంకేతిక కారణాలతో చాలా దరఖాస్తులు ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉండిపోయాయి. దీంతో ధరణి పోర్టల్‌ను సంస్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ చొరవతో ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి ఈ ఏడాది మార్చి నెల మొదటి వారంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందుకోసం ప్రత్యేక మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. అయితే అదే నెలలో లోక్‌సభ ఎన్నికల కోడ్ రావడంతో స్పెషల్ డ్రైవ్‌ను ప్రభుత్వం నిలిపివేసింది. సాధారణ ప్రక్రియలో భాగంగా అడపాదడపా పరిష్కరించిన కొన్ని దరఖాస్తులు కలిపి మొత్తం 1.5 లక్షల దరఖాస్తులను పరిష్కరించారు. ఇంకా మిగిలిన దాదాపు లక్ష దరఖాస్తులకు తోడు ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి ధరణి పోర్టల్‌కు వచ్చిన మరో లక్ష కలిపి ఇప్పుడు పెండింగ్ దరఖాస్తుల సంఖ్య మొత్తం 2 లక్షలకు చేరింది. ఈ నేపథ్యంలో సీసీఎల్ఏ మిత్తల్ శుక్రవారం ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విడతల వారీగా ఒక్కోసారి ఐదారు జిల్లాల కలెక్టర్లతో గంట పాటు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. ధరణి పోర్టల్‌తో పాటు ప్రజావాణి, గ్రీవెన్స్ కార్యక్రమాల సందర్భంగా వచ్చిన దరఖాస్తులు, సీఎం కార్యాలయానికి నేరుగా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విషయమై కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయనున్నారు.

అక్టోబర్ 21 నుంచి గ్రూప్-1 మెయిన్స్

▶ మొదటి పేజీ తరువాయి

విధానంలో పరీక్షలు నిర్వహించనున్నట్లు కమిషన్ తెలిపింది. ఆరు పరీక్షలను ఎంపిక చేసుకున్న భాషలో రాయాల్సి ఉంటుందని, ఒక్కో పరీక్షను ఒక్కో భాషలో రాసే అవకాశం లేదని పేర్కొంది. అలా రాసినట్టైతే వాటిని పరిగణనలోకి తీసుకోమని కమిషన్ స్పష్టం చేసింది. జనరల్ ఇంగ్లిష్ పరీక్ష పదోతరగతి స్థాయిలో ఉంటుంది. ఈ పరీక్షలో వచ్చిన మార్కులను ర్యాంకింగ్ పరిధిలోకి తీసుకోరు.. కానీ ఈ పరీక్షలో క్వాలిఫై అయితేనే ఇతర పరీక్షల పేపర్లను వాల్యుయేషన్ చేస్తారు. ఇందులో ఫెయిలైతే తక్కిన పేపర్లను పరిగణనలోకి తీసు కోరు. అభ్యర్థి నిర్దేశించిన అన్ని పరీక్షలకు తప్పకుండా హాజరు కావాలి. ఇందులో ఏ ఒక్క పరీక్షకు గైర్హాజరైనా వెంటనే అనర్హతకు గురవుతారు. మెయిన్ పరీక్షలకు సంబంధించిన సిలబస్, విధానం తదితర సమాచారం కమిషన్ వెబ్‌సైట్‌లో ఉందని టీజీపీఎస్సీ కార్యదర్శి ఇ.నవీన్ నికోలస్ తెలిపారు.

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల షెడ్యూల్ ఇదే...

సబ్జెక్టు	సమయం	మార్కులు	తేదీ
జనరల్ ఇంగ్లిష్ (క్వాలిఫయింగ్ టెస్ట్)	3 గంటలు	150	21.10.2024
పేపర్-1, జనరల్ ఎస్సే	3 గంటలు	150	22.10.2024
పేపర్-2, హిస్టరీ, కల్చర్, జియోగ్రఫీ	3 గంటలు	150	23.10.2024
పేపర్-3, ఇండియన్ సొసైటీ, కాన్‌స్టిట్యూషన్ అండ్ గవర్నెన్స్	3 గంటలు	150	24.10.2024
పేపర్-4, ఎకానమీ, అండ్ డెవలప్‌మెంట్	3 గంటలు	150	25.10.2024
పేపర్-5, సైన్స్ అండ్ టెక్నాలజీ, డేటా ఇంటర్‌ప్రిటేషన్	3 గంటలు	150	26.10.2024
పేపర్-6, తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్	3 గంటలు	150	27.10.2024

నేడు గ్రూప్-1 ప్రిలిమినరీ 'కీ'

సాక్షి, హైదరాబాద్: ఈ నెల 9న జరిగిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రాథమిక కీ గురువారం నుంచి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని కమిషన్ కార్యదర్శి ఇ.నవీన్ నికోలస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13 నుంచి 17 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ప్రాథమిక కీపై ఏవైనా అభ్యంతరాలుంటే ఈ నెల 17 సాయంత్రం 5 గంటల్లోపు కమిషన్‌కు తెలపాలన్నారు. అభ్యంతరాలను ఆన్‌లైన్‌లో అభ్యర్థి లాగిన్ ద్వారా ఇంగ్లిష్‌లో మాత్రమే పంపాలని చెప్పారు.

వామ్మో.. రూ.21.47 కోట్ల కరెంట్ బిల్లు..

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ వ్యక్తికి వచ్చిన బిల్లు ఇది..

తర్వాత సరిచేసిన విద్యుత్ అధికారులు

బిజినేపల్లి: గ్రామజ్యోతి పథకం కింద ప్రభుత్వం ఓ వైపు వినియోగదారులకు జీరో బిల్లు ఇస్తుంటే.. మరోవైపు నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ సాధారణ వ్యక్తికి విద్యుత్ సిబ్బంది రూ.కోట్లలో బిల్లు ఇచ్చి షాకిచ్చారు. సాధారణంగా ఓ వినియోగదారునికి కరెంట్ బిల్లు నెలకు రూ.500 వరకు వస్తుంది. ఏసీ, ఫ్రిడ్జ్, గీజర్ వంటి వస్తువులు వాడితే.. రూ.వెయ్యి నుంచి రూ.2 వేల వరకు వస్తుంది. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం ఖానాపూర్‌కు చెందిన వేమారెడ్డికి ప్రతీ నెల రూ.వందల్లో బిల్లు వచ్చేది. ఈ క్రమంలో ఈ నెల 7న విద్యుత్ అధికారులు వేమారెడ్డి ఇంట్లో కరెంట్ మీటర్ స్కాన్ చేసి రూ.21,47,48,569 చెల్లించాల్సిందిగా బిల్లు ఇచ్చి వెళ్లారు. ఆలస్యంగా ఆ బిల్లు చూసుకున్న వేమారెడ్డికి ఒక్కసారి షాక్ కొట్టినట్లు అయింది. తమకు సాధారణంగా రూ.వందల్లో రావాల్సిన బిల్లు రూ.కోట్లలో రావడం ఏమిటని ఆందోళన చెందుతూ ఆయన విద్యుత్ శాఖ అధికారులను ఆశ్రయించారు. దీనిపై ఏఈ మహేశ్‌ను వివరణ కోరగా జీరో బిల్లు చేసే సమయంలో అలా వచ్చిందని.. తిరిగి రీఎంట్రీ చేయడం ద్వారా మళ్లీ సాధారణంగా వచ్చిందని తెలిపారు.



రుణమాఫీపై వారంలో కేబినెట్

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం
- విధివిధానాలు ఖరారు చేయనున్న ప్రభుత్వం
- ఆగస్టు 15లోగా రుణమాఫీకి కసరత్తు



సాక్షి, హైదరాబాద్: రైతు రుణమాఫీ అమలు చేసే దిశగా ప్రభుత్వం కార్యాచరణను ముమ్మరం చేసింది. ఆగస్టు 15వ తేదీలోగా రైతులకు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రుణమాఫీపై చర్చించేందుకు, విధివిధానాలు ఖరారు చేసేందుకు వారం రోజుల్లో రాష్ట్ర కేబినెట్ సమావేశం నిర్వహించాలని సీఎం నిర్ణయించారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసేందుకు అవసరమైన ప్రభుత్వ పరమైన నిర్ణయాలపై ఈ సమావేశంలో చర్చిస్తారని ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం గడువులోగా రుణమాఫీకి సన్నాహాలు చేయాలని ఇటీవల ముఖ్యమంత్రి.. వ్యవసాయ, ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో రుణమాఫీకి ఎన్ని నిధులు అవసరం, దానికి తగ్గట్టుగా నిధుల సమీకరణకు ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలు, అందుబాటులో ఉన్న వనరులను పరిశీలిస్తున్నారు.

కటాఫ్ తేదీ ఏది?

మరోవైపు రుణమాఫీ అమలుకు ఏ తేదీని కటాఫ్‌గా తీసుకోవాలి, అర్హులైన రైతులందరికీ లబ్ధి చేకూరేలా విధివిధానాలు ఎలా ఉండాలనే దానిపై ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. గతంలో జరిగిన రుణమాఫీ అమలు తీరును పరిశీలించటంతో పాటు ఇతర రాష్ట్రాల్లో రుణమాఫీ పథకాలు, వాటి అమలుకు అనుసరించిన పద్ధతిని సంబంధిత శాఖల అధికారులు అధ్యయనం చేస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు, వాటి ప్రయోజనాలు, అనుసరిస్తున్న విధివిధానాలు, నిర్దేశించిన అర్హతలను కూడా పరిశీలిస్తున్నారు.

కేంద్రం మాదిరి ఉద్యోగులు, డాక్టర్లు తదితరులకు మినహాయింపు?

కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) పథకంలో భాగంగా దేశంలో అర్హులైన రైతులందరికీ ప్రతి ఏడాది రూ.6 వేలు ఆర్థిక సాయం అందిస్తోంది. రూ.2 వేల చొప్పున మూడు విడతల్లో అర్హులైన రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, జెడ్పీ చైర్మన్లు, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు, కేంద్ర రాష్ట్ర ఉద్యోగులు, రూ.10 వేలకు మించి పెన్షన్ అందుకునే రిటైర్డ్ ఉద్యోగులు, ఐటీ పన్ను చెల్లించేవారు, డాక్టర్లు, ఇంజనీర్లు, సీఏ, ఆర్కిటెక్టులు లాంటి ప్రొఫెషనల్స్‌ను ఈ పథకం నుంచి మినహాయించింది. పీఎం కిసాన్ పథకానికి కేంద్రం అనుసరించిన మార్గదర్శకాలు అసలైన రైతులకు లబ్ధి చేకూర్చాయనే అభిప్రాయం ఉంది. ఈ మేరకు రుణమాఫీ అమలుకు ఎటువంటి మార్గదర్శకాలు పాటించాలి, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ప్రతి రైతుకు మేలు జరిగేలా ఎలాంటి విధివిధానాలుండాలనేది రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

- 6 గ్యారంటీల్లో 5 అమలు చేశాం
- ఉద్యోగులకు ప్రతినెల 1న వేతనాలు ఇస్తున్నాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- చింతకాని వరకు పల్లెవెలుగులో ప్రయాణించిన భట్టి
- ఉచిత కరెంట్, బస్ ప్రయాణంపై మహిళలతో ముచ్చటించిన డిప్యూటీ సీఎం



బస్సులో మహిళలతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం వన్‌టౌన్: మహిళల ఆర్థిక స్వావలంబనే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్ నుండి బుధవారం ఆయన పల్లెవెలుగు బస్సులో చింతకాని మండలం జగన్నాధపురం వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా సాధారణ ప్రయాణికుడిలానే టికెట్ తీసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత కరెంట్, ఉచిత బస్సు ప్రయాణం లాంటి పథకాల అమలుపై మహిళలతో, జీరో టిక్కెట్ విధానం గురించి కండక్టర్ శైలజను అడిగి తెలుసుకున్నారు. నాగులవంచ గ్రామానికి చెందిన జానమ్మ, అనంతమ్మతో భట్టి మాట్లాడుతూ కరెంట్ మంచిగా వస్తుందా...ఉచిత బస్సు ప్రయాణం ఎలా ఉంది? ఎన్నిసార్లు ఉచితంగా ఆర్టీసీలో ప్రయాణం చేశారని అడిగారు. అందుకు వారు సమాధానమిస్తూ ఉచిత బస్సుల్లో ప్రయాణం వల్ల ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందని తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు రుణాలు ఇప్పించి వారితో బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీలో పెట్టాలనే ఆలోచన చేస్తున్నామని భట్టి తెలిపారు. రాష్ట్రంలో 92% ఉన్న బలహీన వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వంలో ఆర్టీసీ ఉంటుందా, మూసివేస్తారా, అమ్ముతారా అన్న దశ నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించడంతో పాటు సంస్థను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేశామన్నారు. కాగా, గత పాలకులు రూ.7లక్షల కోట్లు అప్పులు చేస్తే ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని నెమ్మదిగా గాడిలో పెడుతున్నామన్నారు. డిప్యూటీ సీఎం భట్టి వెంట వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కలెక్టర్ వీపీ.గౌతమ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వెంకన్న బస్సులో ప్రయాణించారు.

రిటైనింగ్ వాల్ పనుల పరిశీలన

ద్విచక్రవాహనంపైనే తిరుగుతూ పరిశీలించిన మంత్రి పొంగులేటి



మున్నేరు ఆర్‌సీసీ వాల్ నిర్మాణ పనుల పరిశీలనకు బైక్‌పై వెళ్తున్న మంత్రి పొంగులేటి

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల పరిధిలోని మున్నేరు పరీవాహక ప్రాంతంలో నిర్మిస్తున్న ఆర్‌సీసీ రిటైనింగ్ వాల్ పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని దానవాయిగూడెం, ఖమ్మం రూరల్ మండలంలోని పోలేపల్లి ప్రాంతాల్లో ద్విచక్ర వాహనంపై పర్యటించిన ఆయన పనులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. నిర్మాణ పనులను త్వరగా నాణ్యతతో పూర్తి చేయాలని, జాప్యం చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కాగా, మంత్రి పొంగులేటి తన పర్యటనకు సంబంధించిన ఫొటోలను, వీడియోలను ట్విట్టర్ ఖాతాలో షేర్ చేశారు.

హైదరాబాద్‌లో 'ఒలింపస్' ఆర్‌అండ్‌డీ కేంద్రం

- హెచ్‌సీఎల్ టెక్‌తో కలిసి ఏర్పాటు చేయనున్న అమెరికా సంస్థ
- రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం
- మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి



సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్‌లో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్‌షోర్ సెంటర్‌ను నెలకొల్పేందుకు ఒలింపస్ కార్పొరేషన్ సంసిద్ధత వ్యక్తం చేసింది. హెచ్‌సీఎల్ టెక్‌తో కలిసి ఈ మేరకు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి డి. శ్రీధర్‌బాబు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఒలింపస్ కార్పొరేషన్ గ్లోబల్ సీనియర్ ప్రెసిడెంట్ సయ్యద్ నవీద్‌తో సమావేశమయ్యారు. సమావేశంలో ఒలింపస్ కార్పొరేషన్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ ఆండ్రీ రాగస్, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద వైద్య పరికరాల తయారీ కంపెనీలలో ఒకటైన ఒలింపస్ కార్పొరేషన్ భారత్‌లో పెట్టుబడుల కోసం హైదరాబాద్‌ను ఎంచుకొని ఆర్‌అండ్‌డీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం సంతోషకరమన్నారు. మెడికల్ హబ్‌గా పేరున్న హైదరాబాద్‌లో ఒలింపస్ కార్పొరేషన్ తమ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ఈ కేంద్రం హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్‌తో కలిసి సంయుక్తంగా పరిశోధన ప్రాజెక్టులను నిర్వహిస్తుందని తెలిపారు. ఒలింపస్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ ఆండ్రీ రోగస్ మాట్లాడుతూ హెచ్‌సీఎల్ టెక్‌తో కలిసి ఈ ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు.

రాష్ట్రమంతటా విస్తరించిన నైరుతి

- వారం రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న సాధారణ వర్షాలు
- ఈనెల మూడో వారం నుంచి భారీ వర్షాలు

సాక్షి, హైదరాబాద్: నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించాయి. ఈ నెల 3న రాష్ట్రంలోకి ప్రవేశించిన రుతుపవనాలు క్రమంగా వ్యాప్తి చెందుతూ వారం రోజుల వ్యవధిలో రాష్ట్రమంతటా వేగంగా విస్తరించినట్లు వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. రుతుపవనాల వ్యాప్తి సమయంలోనే రాష్ట్రంలో తొలకరి వర్షాలు కురిశాయి. రాష్ట్రంలో గత పదిరోజుల్లో సంతృప్తికర స్థాయిలో వర్షపాతం నమోదైంది. నైరుతి సీజన్లో ఈనెల 12 నాటికి 3.81 సెం.మీ. సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా..6.01 సెం.మీ. నమోదైంది. సాధారణ వర్షపాతం కంటే 55% అధికంగా నమోదైంది. ప్రస్తుతం మోస్తరు వర్షాలే కురవగా..ఈనెల మూడో వారం నుంచి భారీ నుంచి అతిభారీ వర్షాలు సైతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వాతావర ణ శాఖ నిపుణులు అంచనా వేశారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో సంతృప్తికరంగా, 4 జిల్లాల్లో మధ్యస్థంగా, 9 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా... ఆదిలాబాద్, మంచిర్యాల. నిర్మల్, పెదపల్లి, జయశంకర్ భూపాలపల్లి, సిరిసిల్ల జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది.

రెండ్రోజులు పలుచోట్ల మోస్తరు వర్షాలు

రాష్ట్రంలో రానున్న రెండు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఆసిఫాబాద్, కరీంనగర్, వరంగల్, సిద్దిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో కొన్ని చోట్ల తేలికపాటి వర్షాలు, ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వివరించింది. రాష్ట్రానికి పశ్చిమ, వాయవ్య దిశల నుంచి తక్కువ ఎత్తులో బలమైన గాలులు వీస్తున్నట్లు తెలిపింది. ఈక్రమంలో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తగ్గాయి. బుధవారం రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే గరిష్ట ఉష్ణోగ్రత అత్యధికంగా ఖమ్మంలో 37.8 డిగ్రీ సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత మెదక్‌లో అత్యధికంగా 20.0 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది. బుధవారం జనగామ జిల్లా జఫర్‌గడ్‌లో అత్యధికంగా 4.06 సెం.మీ., సూర్యాపేట జిల్లా మునగాల, పెద్దపల్లి జిల్లా జూలపల్లిలో 4 సెం.మీ. వర్షపాతం నమోదైంది.

317 జీవోపై రేపట్నుంచి దరఖాస్తులు

జీవో 317 కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో నిర్ణయం

సాక్షి, హైదరాబాద్: 317 జీవోపై దరఖాస్తు చేసుకునే ఉద్యోగులకు ఈనెల 14 నుంచి 30 వరకు అవకాశం కల్పించారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించి గత ప్రభుత్వం జారీ చేసిన 317 జీవోపై నెలకొన్న వివాదాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. జీవో 317, జీవో 46లను అమలు చేసే విషయంలో స్థానికత, జోన్లకు సంబంధించి ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో అసంతృప్తి నెలకొంది. ఈ అంశాన్ని కొలిక్కి తెచ్చేందుకు రేవంత్ సర్కార్ మార్చి నెలలో నియమించిన కేబినెట్ సబ్ కమిటీ బుధవారం సమావేశమైంది. మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ప్రాథమికంగా కొన్ని నిర్ణయాలను తీసుకున్నారు. జీవో 317, జీవో 46 బాధితులు వారి గ్రీవెన్స్‌ను ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని, రూపొందించిన వెబ్‌సైట్ ద్వారా ఉద్యోగులు తమ ఫిర్యాదులను, అభ్యంతరాలను తెలియజేయవచ్చని పేర్కొన్నారు. వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులకు లోకల్ స్టేటస్ ఆప్షన్ ఇచ్చారు. రాష్ట్రంలోని స్పౌజ్ దరఖాస్తులతో పాటు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల భార్య/భర్తలకు కూడా ఆప్షన్ ఇచ్చారు. మల్టిపుల్ అప్లికేషన్ దరఖాస్తులకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 12,011 దరఖాస్తులను వెబ్‌సైట్ ద్వారా స్వీకరించారు. ఈ దరఖాస్తులను రీవెరిఫికేషన్‌కు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఉద్యోగులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న తర్వాత ఆ దరఖాస్తు స్టేటస్ వారి సెల్‌ఫోన్‌కు మెసేజ్ వస్తుందని చెప్పారు.

స్ఫూర్తి

చిగుళ్ల వ్యాధి వల్ల 35 ఏళ్ల వయసులో పళ్లు కోల్పోయింది అభా శర్మ. 45 ఏళ్ల వయసులో ఆమెకు అవయవాలు కంపించే అరుదైన వ్యాధి వచ్చింది. అయినా నటి కావాలన్న కోరికను ఆమె చంపుకోలేదు. నాటకాల్లో పాత్రలు వేయసాగింది. ఇప్పుడు 'పంచాయత్ 3' వెబ్ సిరీస్‌లో పల్లెటూరి అమ్మగా నటించి దేశం మొత్తానికి అభిమాన నటి అయ్యింది. 75 ఏళ్ల వయసులో విజయాన్ని చూసిన అభా శర్మ పరిచయం.

పెద్ద వయసులో గుర్తింపు


అభా శర్మ

ఉత్తర ప్రదేశ్‌లోని 'ఫుల్వారా' అనే పల్లెటూళ్లో ఒక ముసలామె పంచాయతీ ఆఫీస్‌కు వచ్చి– 'నా కొడుకు నన్ను ఇంట్లోంచి తరిమి కొట్టాడు. నాకో ఇల్లు మంజూరు చేయి నాయనా' అని పంచాయతీ ఆఫీసర్‌ని ప్రాధేయపడుతుంది.

ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన ప్రకారం ఊరికి 11 ఇళ్లు మంజూరై ఉంటాయి. వాటిని ఎవరెవరికి ఇవ్వాలనేది సర్పంచ్, పంచాయతీ ఆఫీసర్ నిర్ణయించాలి. ఈ ముసలామెకు ఇల్లు మంజూరు చేద్దామా అనుకుంటాడు ఆఫీసర్. కాని పల్లెల్లో అదంత సులభం కాదు. 'నిజంగానే ముసలామెను కొడుకు తరిమి కొట్టాడా లేదా' అనే ఎంక్వయిరీ జరుగుతుంది. ఊరి జనం కూడా ముసలామె ఇంటి మీద నిఘా పెడతారు. కొడుకు కాపురం ఒక గదిలో ఉంటే ముసలామె వేరొక గుడిసెలో అవస్థలు పడుతూ ఉంటుంది. ఇదంతా నిజమని భావించిన ఆఫీసర్ ముసలామెకు ఇల్లు మంజూరు చేస్తాడు. కాని ఇదంతా అబద్ధమని తెలుతుంది. 'పేదవాడైన నా కొడుక్కి ఒక ఇల్లు ఇచ్చి వెళితే వాడు సుఖపడతాడని ఈ నాటకం అంతా ఆడాను' అంటుంది ముసలామె. కాని 'ఇంటి కోసమని నా కొడుకు, కోడలు, మనవణ్ణి వదిలి వేరే కుంపటి పెట్టి ఎలా బతకగలను' అని బాధ పడుతుంది.

ఒక వైపు పేదరికపు దీనత్వం, మరోవైపు బాంధవ్యాల దృఢత్వం... ఇవి 'పంచాయత్ 3' సిరీస్‌లోని 'ఘర్' అనే ఎపిసోడ్‌లో కనిపిస్తాయి. ఈ ఎపిసోడ్‌లోని 'అమ్మాజీ'గా నటించిన అభా శర్మ ఇప్పుడు దేశంలో చాలా మందికి అభిమాన నటిగా మారింది.

75 ఏళ్ల వయసులో...

అభా శర్మది లక్నో. ఇప్పుడామె వయసు 75 సంవత్సరాలు. ఈ వయసులో ఆమె ఎర్రటి ఎండల్లో మధ్య ప్రదేశ్‌లో ఔట్‌డోర్‌కు వెళ్లి షూట్ చేయడమే కాదు అద్భుతంగా నటించి అందరినీ ఆకట్టుకుంది. 'నాకు చిన్నప్పటి నుంచి నటించాలనే కోరిక ఉంది. కాని మా అమ్మ పడనివ్వలేదు. నేను టీచర్‌గా పని చేస్తూ ఆ కోరికను మనసులోనే అదిమేశాను. కాని మా అమ్మ చనిపోయాక నా 47వ ఏట నటన మొదలెట్టాను. లక్నోలోని నాటక బృందాలతో నాటకాలు ఆడాను. నాకు



54 ఏళ్ల వయసున్నప్పుడు మొదటిసారి ఒక అడ్వర్‌టైజ్‌మెంట్‌లో నటించే అవకాశం వచ్చింది. ఆ తర్వాత కొన్ని సినిమాల్లో చిన్న చిన్న వేషాలు వేశాను. కాని ఇప్పుడు పంచాయత్ 3లో నేను చేసిన వేషం ప్రపంచమంతా చూసింది. నాకు ఎక్కడెక్కడి నుంచో ఫోన్లు వస్తున్నాయి. ఎంతో ఆనందంగా ఉంది. 75 ఏళ్ల వయసులో నేను ఇంత గుర్తింపు పొందడం చూశాక– ఎవరైనా సరే తమ కలలను చివరి వరకూ నెరవేర్చుకోవడానికి ప్రయత్నించాలని చెప్పాలనిపించింది' అని చెప్పింది అభా శర్మ.

జీవితంలో సవాళ్లు

తండ్రి చనిపోయాక అభా శర్మకు తల్లిని చూసుకునే బాధ్యత వచ్చింది. ఆమె కోసం అభా శర్మ వివాహం చేసుకోలేదు. కాని 35వ ఏట ఆమెకు చిగుళ్ల వ్యాధి వచ్చి పళ్లు ఊడిపోయాయి. అంటే కాలక్రమంలో కృత్రిమ పళ్లు పెట్టడానికి కూడా వీలు కాని స్థితి. సాధారణంగా స్త్రీలు ఇలాంటి స్థితిలో నలుగురి ముందుకు రావడానికి ఇష్టపడరు. కాని అభా ఒక వైపు ఉద్యోగం చేస్తూనే మరో వైపు తల్లిని చూసుకుంది. ఆమె మరణించాక నాటకాల్లోకి వచ్చింది. అయితే ఆమెకు శరీర అవయవాలు కంపించే అరుదైన వ్యాధి కూడా వచ్చింది. దాని వల్ల ఆమె మాట్లాడే విధానం చాలా స్లో అయిపోయింది. ఇన్ని పరిమితులు ఉన్నప్పటికీ నటించాలనే పట్టుదలతో నటించి విజయం సాధించింది అభా శర్మ.

పంచాయత్ అంటే...

టి.వి.ఎఫ్. నిర్మాణ సంస్థ అమేజాన్ కోసం తీసిన కామెడీ వెబ్ సిరీస్ 'పంచాయత్'. ఇప్పటికి రెండు సిరీస్‌లు ఘన విజయం సాధించి ఇప్పుడు మూడో సిరీస్ స్ట్రీమ్ అవుతోంది. భారతదేశంలోని చిన్న ఊళ్లలో మనుషుల అమాయకత్వం, వారి చిన్న చిన్న ఆకాంక్షలు, రాజకీయాలు, ప్రభుత్వ వ్యవస్థల ద్వారా వారికి అందాల్సిన సాయాల్లో వచ్చే ఆటంకాలు... ఇవన్నీ ఈ సిరిస్‌లో సహజంగా చూపించడంతో సూపర్ హిట్ అయ్యింది. రఘువీర్ యాదవ్, నీనా గుప్తా, జితేంద్ర కుమార్ ప్రధాన తారాగణం.

మహిళా శక్తి


జలజ, సూర్య, దేవిక

ఇంట్లో ముగ్గురు ఆడవాళ్లు జలజ, దేవిక, సూర్య హెవీ వెహికిల్ డ్రైవింగ్ నేర్చుకొని, లైసెన్స్ పొందారు. లారీలో ప్లైవుడ్, ఉల్లి, అల్లం లోడ్‌ను తీసుకెళుతూ దేశంలోని 22 రాష్ట్రాలలో ప్రయాణించారు. జలజ, దేవిక తల్లీకూతుళ్లు. జలజ తోడికోడలు సూర్య. ఈ ముగ్గురూ ఆసక్తితో నేర్చుకున్న ట్రక్కు డ్రైవింగ్‌తో తమ ప్రయాణ విశేషాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ దేశవిదేశాల్లో అభిమానులను సంపాదించుకున్నారు. కేరళవాసులైన ఈ ముగ్గురు మహిళలు చేస్తున్న సాహస ప్రయాణం చాలామందిలో కొత్త ఉత్సాహం నింపుతోంది.

లారీలో దేశాన్ని చుట్టేస్తున్నారు!



సూర్య, దేవిక, జలజ

కేరళలోని ఎట్టుమనూరుకు చెందిన రతీష్ పుథెట్ లారీ ట్రాన్స్‌పోర్ట్ యజమాని. అతని ట్రాన్స్‌పోర్ట్ సంస్థలో 30 లారీలు ఉన్నాయి. రతీష్ 19వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా భార్య జలజకు తన ట్రక్కు తాళాలను ఇచ్చాడు. రెండేళ్ల క్రితం ఫిబ్రవరిలో ఆమె రతీష్‌తో కలిసి ట్రక్కులో కాశ్మీర్‌కు బయల్దేరింది. ఆ సమయంలోనే తనకూ డ్రైవింగ్ చేయాలనే ఆసక్తి కలిగింది. 2014లో ఫోర్ వీలర్ లైసెన్స్ తీసుకున్నా ఆ తర్వాత నాలుగేళ్లకు 2018లోనే జలజ హెవీ డ్రైవింగ్ లైసెన్స్ పొందింది. మొదటిసారి పెరుంబవూరు నుండి ప్లైవుడ్ తీసుకొని లారీలో పుణేకి మొదటి ప్రయాణం చేసింది. అక్కడ నుంచి కశ్మీరుకు ఉల్లిపాయల లోడు తీసుకెళ్లింది. 'ఈ ప్రయాణాలు నాలో ధైర్యాన్ని నింపాయి. ఒక మహిళ డ్రైవింగ్ సీట్లో ఉండటంతో ఇతర డ్రైవర్లు, పోలీసు అధికారులు గౌరవంగా చూసేవారు. స్థానికులు కూడా ఆసక్తిగా చూసేవారు. కాశ్మీర్ ప్రయాణానికి ఆరు రోజులు వెళ్లడానికి, మరో ఆరు రోజులు తిరిగి రావడానికి సమయం పట్టింది. మధ్యలో కొండచరియలు విరిగిపడటంతో లారీలు వెళ్లేందుకు వీలు కాలేదు. లారీలన్నింటికీ ఇతర రాష్ట్రాల డ్రైవర్లు ఉన్నారు. ఏ సమస్యా రాలేదు. దేశవ్యాప్తంగా వివిధ రకాల వ్యక్తులు, వారి జీవనశైలి, ఆహారపుటలవాట్లు... ఇలా ప్రతిదానినీ అర్థం చేసుకోవడానికి ఈ ప్రయాణాలు నాకు బాగా తోడ్పడుతున్నాయి. వివిధ రాష్ట్రాల భాష ముఖ్యంగా హిందీ నేర్చుకుంటున్నాను' అని చెబుతోంది జలజ. కాశ్మీర్ వరకు జలజ ట్రక్ డ్రైవింగ్ చేయడంతో ఇంట్లో మరో ఇద్దరు మహిళలు డ్రైవింగ్ పట్ల ఆసక్తి చూపారు. జలజ కూతురు దేవిక డిగ్రీ చదువుతోంది. రతీష్ తమ్ముడి భార్య సూర్య. వీళ్లూ హెవీ డ్రైవింగ్ లైసెన్స్ పొందారు. దీంతో రతీష్ కూడా చాలా ఆనందించాడు. వీరు ముగ్గురూ కలిసి పుథెట్ ట్రాన్స్‌పోర్ట్ వ్లాగ్‌ను ప్రారంభించారు. ముగ్గురు మహిళలూ తాము చేసే లారీ ప్రయాణాల వివరాలను అందులో ఉంచుతున్నారు. దేవిక లడఖ్ ప్రయాణంలో 5,900 కిలోమీటర్లు ట్రక్కును నడిపింది.


జలజ, సూర్య

•••

లారీ డ్రైవింగ్‌తో కేరళ నుంచి కాశ్మీర్ ప్రయాణం చేసిన జలజ ఆ తర్వాత మహారాష్ట్ర, నేపాల్‌కు వెళ్లింది. హరిద్వార్, రిషికేశ్‌లో పర్యటిస్తున్నప్పుడు రతీష్ తల్లి లీలాను వెంట తీసుకెళ్లింది. దేవిక ఎర్నాకులం రాజగిరి కాలేజీలో హెవీ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ఏకైక స్టూడెంట్‌గా పేరొందింది. కోడలు గోపిక లైసెన్స్ కోసం ఎదురుచూస్తోంది. రతీష్, జలజ లది ఉమ్మడి కుటుంబం. పాతికేళ్లక్రితమే ఎట్టుమనూరుకు వలస వచ్చాడు. ఒకే ఇంట్లో ఉంటున్న జలజ, సూర్య, దేవిక కిందటి మే నెలలో లక్నో, షిల్లాంగ్ ట్రిప్పులలో డ్రైవర్లుగా ఉన్నారు. వీరికి తోడుగా సూర్య పిల్లలు గోపిక, మరో ముగ్గురు పిల్లలూ చేరారు. లారీ క్యాబిన్‌లో ఏసీని అమర్చారు. పడుకోవడానికి, కూర్చోవడానికి, రోడ్డు పక్కన వంట చేసుకోవడానికి అవసరమైన వస్తువులను తీసుకెళతారు. 'ఎక్కడా ఇబ్బంది కలగకుండా లారీని ఇల్లులా తయారు చేసుకున్నాం' అని చెబుతారు ఈ ముగ్గురు మహిళలు. ట్రక్కులలో లోడ్లను గమ్యస్థానాలకు తరలించడమే కాదు, కుటుంబం అంతా కలిసి యాత్రలు చేస్తుంటారు. ఈ యాత్రలో జలజ, సూర్యల కుటుంబసభ్యులు ఉంటారు. తమ యాత్ర వీడియోలను, ఫొటోలను సోషల్‌మీడియా ద్వారా పోస్ట్ చేస్తుంటారు. వీరికి దాదాపు మూడున్నర లక్షల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఈ మహిళా లారీ డ్రైవర్లకు ఉన్న అభిమానుల్లో విదేశీయులూ ఉన్నారు.

చైతన్య పథం

ఐక్యరాజ్య సమితి 'గర్ల్ అప్' మూవ్‌మెంట్‌కు ఇండియా కంట్రీ మేనేజర్ అయిన అదితి అరోరా ఆ సంస్థ ద్వారా మహిళల మానసిక ఆరోగ్యం నుంచి ఉపాధి అవకాశాల వరకు ఎన్నో అంశాలపై పని చేస్తోంది. 'స్టోరీ టెల్లింగ్'లో శిక్షణ ఇస్తోంది. మహిళలపై జరిగే హింసకు వ్యతిరేకంగా పోరాడుతోంది. 'పీరియడ్ పావర్టీ'ని దృష్టిలో పెట్టుకొని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మహిళా సాధికారత, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన అంశాలలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న అమెరికాకు చెందిన 'జస్ట్ ఏ గర్ల్ ఇంక్' స్వచ్ఛంద సంస్థతో కలిసి పనిచేస్తోంది....



ప్రపంచవ్యాప్తంగా 130 దేశాలలో ఎంతోమంది మహిళలను నాయకులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించింది 'గర్ల్ అప్'.

'ప్రపంచాన్ని మార్చే అద్భుత శక్తి అమ్మాయిలకు ఉంది' అంటున్న అదితి అరోరా వారి హక్కుల గురించి అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తోంది. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కొత్త అవకాశాల ప్రపంచంలోకి తీసుకు వెళుతోంది.

'గర్ల్ అప్ ఇండియా' ద్వారా దేశవ్యాప్తంగా లింగ సమానత్వం, సామాజిక మార్పుపై ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది అదితి.

యువతలో ఎంతోమందిని చేంజ్‌మేకర్స్‌గా తీర్చిదిద్దింది.

పొలిటికల్ సైన్స్ చదువుకున్న అదితి కాలేజీ రోజుల నుంచి మహిళా హక్కులు, స్త్రీ సాధికారతకు సంబంధించిన అంశాలపై పని చేస్తోంది. జెనీవాలో చదువుతున్నప్పుడు 'జెండర్ అండ్ మైన్ యాక్షన్' ప్రోగ్రాంలో భాగంగా మందుపాతర బాధిత దేశాలలో మహిళల భద్రత కోసం పనిచేసింది.

'గర్ల్ అప్' పనితీరు విషయానికి వస్తే సంస్థలో సిబ్బంది, కన్సల్టెంట్‌ల సంఖ్య చాలా తక్కువగా ఉన్నప్పటికీ దేశవ్యాప్తంగా వేగంగా విస్తరించడానికి అదేమీ అడ్డంకి కాలేదు. 'ఓపెన్ టు ఎవ్రీ వన్' అంటున్న 'గర్ల్ అప్' దేశంలోని వివిధ ప్రాంతాలలోని వాలంటీర్‌లతో కలిసి పనిచేస్తోంది.

తమలోని శక్తిని అమ్మాయిలు గుర్తించేలా కార్యక్రమాలు రూపొందిస్తోంది.

విధాన నిర్ణయాలలో వారి అభిప్రాయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది.

'లింగ సమానత్వం' విషయంలో క్రియాశీలంగా పనిచేస్తోంది గర్ల్ అప్.

'అబ్బాయిలను ఒకరకంగా, అమ్మాయిలను ఒకరకంగా చూసే విధానంలో మార్పు రావాలి. లింగ సమానత్వానికి ఇదే తొలిమెట్టు. అమ్మాయిలు చదువులో తమ ప్రతిభను నిరూపించుకొని శక్తిమంతులు కావాలి. ఎవరికీ తీసిపోము అని నిరూపించాలి. లింగ సమానత్వం విషయంలో పౌర సమాజం, విధాన నిర్ణేతలు, విద్యావేత్తల పాత్ర కీలకం' అంటుంది అదితి.

మనకు తెలియకుండానే పురుషాధిపత్య భావజాలం మనలో లీనమై ఉంటుంది. రకరకాల సందర్భాలలో అది వ్యక్తం అవుతుంటుంది. 'ఇలాంటివి నివారించాలంటే ఏం చేయాలి?' అనేదానిపై కూడా తన అభిప్రాయాలను ప్రకటించింది అదితి.

'శరీరం నుంచి దుస్తుల ఎంపిక వరకు మహిళలు ఏదో ఒక సందర్భంలో కామెంట్స్ రూపంలో హింసను ఎదుర్కొంటున్నారు' అంటున్న అదితి తాను కూడా అలాంటి హింస బాధితురాలే. 'కామెంట్స్ విని బాధపడడం కాకుండా అలాంటి కామెంట్స్ మళ్లీ వినిపించకుండా చేయాలి' అంటుంది అదితి.

'మార్పు సాధ్యపడదు' అనేది నిరాశావాదం.

'తప్పకుండా సాధ్యపడుతుంది' అనేది శాస్త్రీయ ప్రాతిపదికపై ఏర్పడిన ఆశావాదం.

మార్పు రావడానికి కొంత సమయం పడుతుంది. ఆ సమయం త్వరగా రావడానికి 'గర్ల్ అప్'లాంటి సంస్థలు, అదితిలాంటి వ్యక్తులు క్షేత్రస్థాయిలో చేస్తున్న కార్యక్రమాలు కీలకం అవుతాయి.

'నిన్న నువ్వు ఏమిటో తెలుసుకొనే జ్ఞాపకం నీలో ఉన్నట్లే రేపు నువ్వు ఏమిటో నిరూపించుకునే జ్ఞానం, శక్తి నీలో ఉన్నాయి' అంటుంది అదితి అరోరా.



దిశానిర్దేశం

లింగ సమానత్వం, స్త్రీవాదం గురించి మాట్లాడడానికి స్కూల్స్, కాలేజీలకు వెళుతుంటుంది అదితి అరోరా. విద్యార్థుల మనసుల్లో దాగున్న ఎన్నో సందేహాలు ఆ సమయంలో బయటికి వస్తాయి. వాటికి సమాధానం ఇవ్వడమే కాదు దిశానిర్దేశం కూడా చేస్తుంది అదితి అరోరా. ఎన్నో బడులు, కాలేజీలలో గర్ల్ అప్ క్లబ్‌లను ఏర్పాటు చేసింది. ప్రతి క్లబ్‌లో అయిదుగురు సభ్యులతో పాటు ప్రెసిడెంట్, వైస్–ప్రెసిడెంట్, సెక్రెటరీలు ఉంటారు. నిర్దిష్టమైన అంశాలపై ఈ క్లబ్‌ల కోసం వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించింది. అయితే కొన్ని విద్యాసంస్థలు మాత్రం 'ఇలాంటి విషయాలు అమ్మాయిలకు ఎందుకు' అన్నట్లుగానే వ్యవహరించాయి. వారి ధోరణితో ఎప్పుడూ నిరాశపడలేదు అదితి.

'ఆర్థికాంశాలు మహిళలకు అంత త్వరగా అర్థం కావు' అనే దురభిప్రాయం ఒకటి మన సమాజంలో స్థిరపడిపోయింది. ఆర్థిక మంత్రిగా మహిళలు సమర్థంగా బాధ్యతలు నిర్వహించడాన్ని చూస్తూ కూడా తాము పెంచి పోషించుకుంటున్న అపోహను వీడడానికి ఇష్టపడదు సమాజం. చార్టెడ్ అకౌంటెన్సీలో ఎంత మంది మహిళలు ఉన్నప్పటికీ సమాజం మాత్రం తన కళ్లకు కట్టుకున్న గంతలు విప్పడానికి సుముఖంగా ఉండదు. వీటన్నింటినీ పటాపంచలు చేయడానికి కంకణం కట్టుకుంది సాక్షి జైన్. జార్ఖండ్ రాష్ట్రం, రాంచీకి చెందిన సాక్షి సీఏ పూర్తి చేసి ఒక సంస్థలో ఉద్యోగంలో చేరింది. తన జ్ఞానాన్ని తన ఎదుగుదలకే పరిమితం చేసుకోకుండా మహిళాసమాజాన్ని చైతన్యవంతం చేయడానికి ఉపయోగించాలనుకుందామె.

ఆర్థిక అక్షరాస్యత


సాక్షి జైన్

ఫాలోవర్స్ ఫాలోమన్నారు!

''కొత్తతరం విద్యార్థులకు ఆర్థికాంశాల్లో మెళకువలు నేర్పించే క్రమంలో నాలో ఎన్నో కొత్త ఆలోచనలు వచ్చాయి. మనదేశంలో మహిళలకు అక్షరాస్యత ఉంది, కానీ ఆర్థిక అక్షరాస్యత తగినంతగా లేదనిపించింది. అయితే వారిలో ఆర్థికాంశాల పట్ల అనేకానేక సందేహాలున్నాయి. ఆ సందేహాలను నివృత్తి చేయగలిగితే ప్రతి ఇంట్లో ఒక ఆర్థిక వేత్త తయారవుతారనిపించింది. అప్పుడు మొదలు పెట్టిన ప్రయత్నమే @ca.sakchijain ఇన్‌స్టాగామ్‌కి నాలుగు నెలల్లోనే పదిహేడు లక్షల ఫాలోవర్లు వచ్చారు. ఫిన్‌ఫ్లూయెన్సర్ (ఫైనాన్షియల్ ఇన్‌ఫ్లూయెన్సర్)గా సోషల్ మీడియాతో నేను గుర్తింపు పొందాను. నా పరిజ్ఞానంతో వేలాది మహిళలు తమ ఆర్థికాంశాలపై స్వయంగా నిర్ణయాలు తీసుకోగలిగిన స్థితికి చేరారు.

కంటెంట్ క్రియేటర్‌నయ్యాను!

నేను అకౌంటెన్సీలో లోతుగా పాఠాలు చెప్పే ప్రయత్నమేదీ చేయలేదు. తమ దగ్గర ఉన్న కొద్దిపాటి మొత్తాన్ని ఎన్ని రకాలుగా మదుపు చేయవచ్చో వివరించాను. జీవిత బీమా పథకాల గురించి చెప్పాను. ఫైనాన్షియల్ పాలసీలతోపాటు రుణాలు ఎలా తీసుకోవాలి, ఎలాంటి అవసరాలకు తీసుకోవాలి, తీసుకున్న రుణాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి... అనే మెళకువలు నేర్పించాను. భారీ పదజాలాన్ని ఉపయోగిస్తే ఇది మనకు అర్థమయ్యే విషయం కాదని తెలుసుకోవడం మానేస్తారు. అందుకే నేను సామాన్య మహిళ మేధస్థాయికి దిగి అలతి అలతి పదాలతో, వారి దైనందిన జీవితంలో ఎదురయ్యే సంఘటనలతో పోలుస్తూ వివరించాను. మా రాష్ట్రంలోని గ్రామాల్లో చదువుకున్న మహిళలంటే స్కూల్ ఫైనల్ పూర్తి చేసిన మహిళలే. వాళ్లను దృష్టిలో పెట్టుకుని వీడియోలు చేయడం మొదలుపెట్టాను. ఆశ్చర్యకరంగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన మహిళలు కూడా నా వీడియోలను చూస్తూ అనేక సందేహాలను వ్యక్తం చేసేవారు. ఒక విధంగా చెప్పాలంటే నా వీక్షకుల నుంచి వచ్చే కామెంట్స్ నాకు దిశానిర్దేశం చేశాయంటే అతిశయోక్తి కాదు. వీక్షకుల కామెంట్స్ చూసి వారు ఏమి కోరుకుంటున్నారో తెలుసుకుని ఆ వివరాలతో వీడియోలు చేశాను. నా వీక్షకులకు అవసరమైన సమాచారాన్ని ఆర్థిక నియమాల చట్రంలో వివరించడానికి నేను చేసిన ప్రయత్నం నన్ను కంటెంట్ క్రియేటర్‌ని చేసింది. ఇప్పుడిది నా ఫుల్ టైమ్ జాబ్‌గా మారింది. మొదట్లో రోజుకో వీడియో పోస్ట్ చేశాను. కామెంట్ బాక్స్‌లో వస్తున్న రిక్వెస్ట్‌లను చేరాలంటే ఒకటి సరిపోవడం లేదని ఇప్పుడు రోజుకు రెండు వీడియోలు పోస్ట్ చేస్తున్నాను. నేను చెప్తున్న విషయాలు మరీ భారీస్థాయిలో ఉండకూడదని, పెద్ద పెట్టుబడులు పెట్టే వారికి సలహాలనివ్వడానికి ఆర్థిక నిపుణులు ఎందరో ఉన్నారు. మహిళలను చైతన్యవంతం చేయాలంటే వారు సులువుగా అందుకోగలిగిన మెళకువలతో మొదలు పెట్టాను.

ఒక చిన్న ఆసరా లేకపోవడం వల్లనే ఆర్థికాంశాల్లో మహిళలు ఒక అడుగు వెనుకగా ఉండిపోయారు. సందేహాల రూపంలో వాళ్ల ఆసక్తులు, ఆలోచనలు, లక్ష్యాలు పెద్ద వ్యాపారులకు ఏ మాత్రం తీసిపోని స్థాయిలో ఉంటున్నాయి.

లక్ష్యాలు ఉన్నతంగా ఉంటున్నాయి

నేటి రోజుల్లో దాదాపుగా మహిళలందరూ తమకంటూ ఒక ఉపాధిమార్గాన్ని వెతుక్కుంటున్నారు. డబ్బు సంపాదిస్తున్నారు. మరికొందరు గృహిణిగా భర్త సంపాదనతో కుటుంబాన్ని ప్రణాళికబద్ధంగా నిర్వహించగలుగుతున్నారు. సరాసరిన చూస్తే గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉంటున్నారు. వారికి ఆర్థిక అక్షరాస్యత తెలిస్తే డబ్బును ఎలా పొదుపు చేయాలి, ఎలా మదుపు పెట్టాలి అనే విషయాలు అర్థమవుతాయి. దాంతో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోగలుగుతారు. ఆరు నెలల అనుభవంలో నాకు అర్థమైనదేమిటంటే... ఒక చిన్న ఆసరా లేకపోవడం వల్లనే ఆర్థికాంశాల్లో మహిళలు ఒక అడుగు వెనుకగా ఉండిపోయారని! సందేహాల రూపంలో వాళ్ల ఆసక్తులు, ఆలోచనలు, లక్ష్యాలు పెద్ద వ్యాపారులకు ఏ మాత్రం తీసిపోని స్థాయిలో ఉంటున్నాయి. తాము, తమ కుటుంబం ఆర్థికంగా మెరుగుపడాలనే ఆలోచనతోపాటు సమాజంలో మరికొందరికి ఉపయోగపడే పరస్పర సహకార ధోరణి కనిపిస్తోంది. నా ప్రయత్నం మంచి ఫలితాలనిస్తోందని నాకూ సంతోషంగా ఉంది'' అని వివరించారు సాక్షి జైన్.



సెమీఫైనల్లో యూకీ బాంబ్రీ జోడీ

బాస్ ఓపెన్ ఏటీపీ–250 టెన్నిస్ టోర్నీలో యూకీ బాంబ్రీ (భారత్)–అల్బానో ఒలివెట్టి (ఫ్రాన్స్) జోడీ సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. స్టుట్‌గార్ట్‌లోబుధవారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో యూకీ–ఒలివెట్టి ద్వయం 6–3, 6–2తో థియో అరిబెజ్–సాదియో (ఫ్రాన్స్) జంటపై గెలిచింది. 55 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో యూకీ–ఒలివెట్టి జోడీ ఎనిమిది ఏస్‌లు సంధించి, ఐదు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తమ సర్వీస్‌ను ఒక్కసారి కూడా కోల్పోకుండా ప్రత్యర్థి సర్వీస్‌ను మూడుసార్లు బ్రేక్ చేసింది.



స్వర్ణ పతకం నెగ్గిన జ్యోతిక శ్రీ

ఇండియన్ గ్రాండ్‌ప్రి–3 అథ్లెటిక్స్ మీట్‌లో ఆంధ్రప్రదేశ్ అథ్లెట్ దండి జ్యోతిక శ్రీ తన అత్యుత్తమ వ్యక్తిగత ప్రదర్శనను నమోదు చేసింది. బెంగళూరులో బుధవారం జరిగిన ఈ మీట్‌లో జ్యోతిక శ్రీ మహిళల 400 మీటర్ల రేసులో విజేతగా నిలిచింది. జ్యోతిక శ్రీ 400 మీటర్లను అందరికంటే వేగంగా 51.53 సెకన్లలో ముగించి అగ్రస్థానాన్ని దక్కించుకుంది. శుభా వెంకటేశ్ (తమిళనాడు: 52.34 సెకన్లు) రెండో స్థానంలో, పూవమ్మ రాజు (కర్ణాటక: 52.62 సెకన్లు) మూడో స్థానంలో నిలిచారు.

శ్రీలంక అవుట్!

నేపాల్‌తో మ్యాచ్ వర్షార్పణం



లాడెర్‌హిల్ (ఫ్లోరిడా): మాజీ చాంపియన్ శ్రీలంక జట్టు టి20 ప్రపంచకప్ నుంచి లీగ్ దశలోనే నిష్క్రమించడం దాదాపు ఖాయమైంది. శ్రీలంక, నేపాల్ జట్ల మధ్య బుధవారం జరగాల్సిన గ్రూప్ 'డి' లీగ్ మ్యాచ్ భారీ వర్షం కారణంగా ఒక్క బంతి కూడా పడకుండానే రద్దు అయింది. దాంతో ఇరు జట్లకు ఒక్కోపాయింట్ కేటాయించారు. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓడిన శ్రీలంక ప్రస్తుతం ఒక్క పాయింట్‌తో గ్రూప్ 'డి'లో చివరిదైన ఐదో స్థానంలో ఉంది. గ్రూప్ 'డి' నుంచి ఇప్పటికే దక్షిణాఫ్రికా 'సూపర్–8' దశకు అర్హత సాధించింది. రెండో బెర్త్ కోసం బంగ్లాదేశ్, నెదర్లాండ్స్, నేపాల్ జట్లు రేసులో ఉన్నాయి. ఈనెల 17న తమ చివరి లీగ్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో శ్రీలంక తలపడుతుంది. నేడు కింగ్స్‌టౌన్‌లో బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ జట్ల మధ్య జరిగే మ్యాచ్‌లో ఫలితం వస్తే మాత్రం శ్రీలంక అధికారికంగా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది.

టి20 ప్రపంచకప్‌లో నేడు

వెస్టిండీస్ X న్యూజిలాండ్
వేదిక: ట్రినిడాడ్, ఉదయం గం. 6 నుంచి

బంగ్లాదేశ్ X నెదర్లాండ్స్
వేదిక: కింగ్స్‌టౌన్, రాత్రి గం. 8 నుంచి

ఇంగ్లండ్ X ఒమన్
వేదిక: నార్త్‌సౌండ్, అర్ధరాత్రి గం. 12:30 నుంచి

స్టార్ స్పోర్ట్స్, హాట్ స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

ఆధిక్యంలో దివ్య దేశ్‌ముఖ్



గాంధీనగర్: ప్రపంచ జూనియర్ మహిళల చెస్ చాంపియన్‌షిప్‌లో భారత క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్ టైటిల్‌కు చేరువైంది. బుధవారం పదో రౌండ్ ముగిశాక 18 ఏళ్ల దివ్య తొమ్మిది పాయింట్లతో ఒంటరిగా ఆధిక్యంలో ఉంది. 8.5 పాయింట్లతో క్రచ్యన్ మరియం (అర్మేనియా) రెండో స్థానంలో ఉంది.

'సూపర్–8'కు భారత్

- 7 వికెట్లతో అమెరికాపై గెలుపు
- రాణించిన అర్ష్‌దీప్, సూర్యకుమార్
- శనివారం కెనడాతో టీమిండియా 'ఢీ'

బ్యాటింగ్‌కు బద్ధ విరోధిలా నిలిచిన న్యూయార్క్ పిచ్‌పై భారత్ మరోసారి తమ స్థాయి ఆటను చూపించింది. వరుసగా మూడో విజయంతో టి20 ప్రపంచకప్‌లో 'సూపర్–8' దశకు చేరి తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. పట్టుదలగా పోరాడి అమెరికా కొంత ఇబ్బంది పెట్టినా... చివరకు టీమిండియా ముందు తలవంచక తప్పలేదు. అర్ష్‌దీప్‌తో పాటు ఇతర బౌలర్ల పదును ముందు యూఎస్ అతి కష్టమ్మీద 100 పరుగులు దాటింది. ఛేదనలో భారత బ్యాటింగ్ కాస్త తడబడి ఉత్కంఠను పెంచినా... సూర్యకుమార్, శివమ్ దూబే జోడీ మరో 10 బంతులు మిగిలి ఉండగా జట్టును గెలుపు తీరం చేర్చింది.


అర్ష్‌దీప్

న్యూయార్క్: టి20 వరల్డ్ కప్ వేటలో 'హ్యాట్రిక్' విజయాన్ని అందుకున్న భారత్ సూపర్–8లోకి అడుగు పెట్టింది. బుధవారం జరిగిన గ్రూప్ 'ఎ' మ్యాచ్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో యూఎస్‌ఏపై ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన యూఎస్ఏ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 110 పరుగులు చేసింది. నితీశ్ కుమార్ (23 బంతుల్లో 27; 2 ఫోర్లు, 1 సిక్స్), స్టీవెన్ టేలర్ (30 బంతుల్లో 24; 2 సిక్స్‌లు) ఫర్వాలేదనిపించారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అర్ష్‌దీప్ (4/9) ప్రత్యర్థిని దెబ్బ తీయగా... హార్దిక్ పాండ్యాకు 2 వికెట్లు దక్కాయి. అనంతరం భారత్ 18.2 ఓవర్లలో 3 వికెట్లకు 111 పరుగులు చేసి గెలిచింది. సూర్యకుమార్ యాదవ్ (49 బంతుల్లో 50 నాటౌట్; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), శివమ్ దూబే (35 బంతుల్లో 31 నాటౌట్; 1 ఫోర్, 1 సిక్స్) నాలుగో వికెట్‌కు 65 బంతుల్లో అభేద్యంగా 67 పరుగులు జోడించారు. భారత్ తమ చివరి లీగ్ మ్యాచ్‌లో శనివారం లాడర్‌హిల్‌లో కెనడాతో తలపడుతుంది.

తలా ఓ చేయి..

గత రెండు మ్యాచ్‌లలో ఆకట్టుకున్న అమెరికాకు ఈసారి సరైన ఆరంభం లభించలేదు. అర్ష్‌దీప్ వేసిన ఓవర్లో మొదటి బంతికే జహంగీర్ (0) వికెట్ల ముందు దొరికిపోగా, చివరి బంతికి గూస్ (2) అవుటయ్యాడు. పవర్‌ప్లేలో యూఎస్ 18 పరుగులు చేసింది. ఆ తర్వాత కూడా ఇన్నింగ్స్ తడబడుతూనే సాగినా... చిన్న చిన్న భాగస్వామ్యాలు ఇన్నింగ్స్‌ను నడిపించాయి. ఫామ్‌లో ఉన్న జోన్స్ (11)ను పాండ్యా వెనక్కి పంపించగా, దూకుడుగా ఆడబోయిన టేలర్‌ను అక్షర్ బౌల్డ్ చేశాడు. పాండ్యా ఓవర్లో సిక్స్, ఫోర్‌తో కొంత ధాటిని ప్రదర్శించిన నితీశ్ ఇన్నింగ్స్ బౌండరీ వద్ద సిరాజ్ అద్భుత క్యాచ్‌తో ముగిసింది. ఆ తర్వాత ఐదు బంతుల వ్యవధిలో అండర్సన్ (15), హర్మీత్ (10) వెనుదిరిగారు. 18వ ఓవర్ ఐదో బంతికి యూఎస్ స్కోరు వంద పరుగులకు చేరింది.

కోహ్లి మళ్లీ విఫలం...

లెఫ్టార్మ్ పేసర్ సౌరభ్ నేత్రావల్కర్ పదునైన బౌలింగ్‌తో భారత్‌ను ఇబ్బంది పెట్టాడు. గత రెండు మ్యాచ్‌లలో 1, 4 పరుగులే చేసిన కోహ్లి (0) ఈసారి తొలి బంతికే వెనుదిరిగి టి20 వరల్డ్ కప్‌లో తొలిసారి డకౌట్ నమోదు చేశాడు. ఆ తర్వాత నేత్రావల్కర్ బౌలింగ్‌లోనే రోహిత్ శర్మ (3) కూడా అవుట్ కాగా, కుదురుకుంటున్నట్లు అనిపించిన రిషభ్ పంత్ (18; 1 ఫోర్, 1 సిక్స్)ను చక్కటి బంతితో అలీఖాన్ క్లీన్ బౌల్డ్ చేశాడు. ఈ దశలో సూర్య, దూబే కలిసి జట్టును ఆదుకున్నారు. మరీ ధాటిగా ఆడకపోయినా పిచ్‌ను బట్టి సింగిల్స్‌తో పరుగులు రాబట్టారు. 22 పరుగుల వద్ద సూర్య ఇచ్చిన క్యాచ్‌ను నేత్రావల్కర్ వదిలేయడం కూడా కలిసొచ్చింది. ఆ తర్వాత మరో అవకాశం ఇవ్వకుండా భారత ద్వయం ఆటను ముగించింది.


నేత్రావల్కర్

అమెరికాకు పెనాల్టీ...

తొలి వరల్డ్ కప్ ఆడుతున్న అమెరికా ఓవర్‌రేట్ నిబంధనల అమలు విషయంలో ఇంకా పరిణతి చెందలేదు. అనూహ్య రీతిలో మ్యాచ్‌లో ఆ జట్టుకు అంపైర్లు 5 పరుగులు పెనాల్టీగా విధించారు. ఓవర్ల మధ్యలో ఆ జట్టు ఒక నిమిషంకంటే ఎక్కువ సమయం తీసుకోవడం మూడుసార్లు జరిగింది. దాంతో కేవలం హెచ్చరికతో వదిలి పెట్టకుండా శిక్ష వేయడంతో భారత్‌కు 5 అదనపు పరుగులు వచ్చాయి.

స్కోరు వివరాలు

అమెరికా ఇన్నింగ్స్: జహంగీర్ (ఎల్బీ) (బి) అర్ష్‌దీప్ 0; టేలర్ (బి) అక్షర్ 24; గూస్ (సి) పాండ్యా (బి) అర్ష్‌దీప్ 2; జోన్స్ (సి) సిరాజ్ (బి) 11; నితీశ్ (సి) సిరాజ్ (బి) అర్ష్‌దీప్ 27; అండర్సన్ (సి) పంత్ (బి) పాండ్యా 15; హర్మీత్ (సి) పంత్ (బి) అర్ష్‌దీప్ 10; షాడ్లీ (నాటౌట్) 11; జస్‌దీప్ (రనౌట్) 2; ఎక్స్‌ట్రాలు 8; మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 110. వికెట్ల పతనం: 1–0, 2–3, 3–25, 4–56, 5–81, 6–96, 7–98, 8–110. బౌలింగ్: అర్ష్‌దీప్ 4–0–9–4, సిరాజ్ 4–0–25–0, బుమ్రా 4–0–25–0, పాండ్యా 4–1–14–2, దూబే 1–0–11–0, అక్షర్ 3–0–25–1.

భారత్ ఇన్నింగ్స్: రోహిత్ (సి) హర్మీత్ (బి) నేత్రావల్కర్ 3; కోహ్లి (సి) గూస్ (బి) నేత్రావల్కర్ 0; పంత్ (బి) ఖాన్ 18; సూర్యకుమార్ (నాటౌట్) 50; దూబే (నాటౌట్) 31; ఎక్స్‌ట్రాలు 9; మొత్తం (18.2 ఓవర్లలో 3 వికెట్లకు) 111. వికెట్ల పతనం: 1–1, 2–10, 3–39. బౌలింగ్: సౌరభ్ నేత్రావల్కర్ 4–0–18–2, అలీ ఖాన్ 3.2–0–21–1, జస్‌దీప్ సింగ్ 4–0–24–0, షాడ్లీ 4–0–25–0, అండర్సన్ 3–0–17–0.

ఆస్ట్రేలియా 'హ్యాట్రిక్' గెలుపు

నమీబియాపై 9 వికెట్లతో విజయం ● 'సూపర్–8'దశకు అర్హత


ఆడమ్ జంపా

నార్త్ సౌండ్ (ఆంటిగ్వా): ఆద్యంతం పూర్తి ఆధిపత్యం కనబరిచిన ఆస్ట్రేలియా జట్టు టి20 ప్రపంచకప్‌లో 'సూపర్–8' దశకు అర్హత సాధించింది. నమీబియా జట్టుతో బుధవారం జరిగిన గ్రూప్ 'బి' లీగ్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా తొమ్మిది వికెట్ల తేడాతో నెగ్గింది. నమీబియా నిర్దేశించిన 73 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 34 బంతుల్లోనే ఛేదించింది. వరుసగా మూడో విజయంతో ఆస్ట్రేలియా ఆరు పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ ఫీల్డింగ్ ఎంచుకోగా... మొదట బ్యాటింగ్‌కు దిగిన నమీబియా 17 ఓవర్లలో 72 పరుగులకే కుప్పకూలింది. ఆసీస్ లెగ్ స్పిన్నర్ ఆడమ్ జంపా 4 ఓవర్లలో 12 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టగా... పేసర్లు హాజిల్‌వుడ్, స్టొయినిస్ రెండు వికెట్ల చొప్పున తీశారు. కమిన్స్, ఎలిస్‌లకు ఒక్కో వికెట్ దక్కింది. నమీబియా జట్టులో కెప్టెన్ గెరార్డ్ ఎరాస్మస్ (43 బంతుల్లో 36; 4 ఫోర్లు, 1 సిక్స్), మైకేల్ వాన్ లింగెన్ (10 బంతుల్లో 10; 2 ఫోర్లు) మినహా ఇతర బ్యాటర్లు రెండంకెల స్కోరు దాటలేకపోయారు. అనంతరం ఆస్ట్రేలియా జట్టు 5.4 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 74 పరుగులు చేసి గెలిచింది. డేవిడ్ వార్నర్ (8 బంతుల్లో 20; 3 ఫోర్లు, 1 సిక్స్) అవుటవ్వగా... ట్రావిస్ హెడ్ (17 బంతుల్లో 34 నాటౌట్; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), మార్ష్ (9 బంతుల్లో 18 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడారు. జంపాకు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది. ఈనెల 16న జరిగే తమ చివరి లీగ్ మ్యాచ్‌లో స్కాట్లాండ్‌తో ఆస్ట్రేలియా తలపడుతుంది.

సిక్కి–సుమీత్ జోడీ శుభారంభం



సిడ్నీ: ఆస్ట్రేలియన్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్–500 బ్యాడ్మింటన్ టోర్నీ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో సిక్కి రెడ్డి–సుమీత్ రెడ్డి (భారత్) జోడీ శుభారంభం చేసింది. బుధవారం జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో తెలంగాణకు చెందిన సిక్కి–సుమీత్ ద్వయం 21–17, 21–19తో వోంగ్ టియెన్ సి–లిమ్ చియెవ్ సియెన్ (మలేసియా) జంటపై గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరింది. మరో తొలి రౌండ్ మ్యాచ్‌లో శ్రీకృష్ణప్రియ–కోన తరుణ్ (భారత్) జంట 6–21, 11–21తో హూ పాంగ్ రోన్–చెంగ్ సు యెన్ (మలేసియా) ద్వయం చేతిలో ఓడిపోయింది.

ప్రణయ్, సమీర్ ముందంజ

పురుషుల సింగిల్స్ విభాగంలో భారత ప్లేయర్లు హెచ్‌ఎస్ ప్రణయ్, సమీర్ వర్మ, కిరణ్ జార్జి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు. తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో ప్రణయ్ 21–10, 23–21తో యోగర్ కోల్హో (బ్రెజిల్)పై, సమీర్ వర్మ 21–10, 21–10తో రికీ టాంగ్ (ఆస్ట్రేలియా)పై, కిరణ్ 21–17, 21–10తో జియోడాంగ్ షాంగ్ (కెనడా)పై గెలిచారు. ఇతర తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో మిథున్ మంజునాథ్ (భారత్) 17–21, 17–21తో అల్వి ఫర్హాన్ (ఇండోనేసియా) చేతిలో, శంకర్ ముత్తుస్వామి (భారత్) 16–21, 21–18, 10–21తో లీ జి జియా (మలేసియా) చేతిలో, అభిషేక్ (భారత్) 9–21, 15–21తో మిషా జిల్బెర్‌మన్ (ఇజ్రాయెల్) చేతిలో ఓడిపోయారు.

పోరాడి ఓడిన సామియా

మహిళల సింగిల్స్ విభాగంలో భారత ప్లేయర్లు ఆకర్షి కశ్యప్, మాళవిక, అనుపమ ఉపాధ్యాయ్ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి చేరారు. హైదరాబాద్ అమ్మాయి సామియా ఫారూఖీ తొలి రౌండ్‌లో 23–21, 13–21, 22–24తో టాప్ సీడ్ పాయ్ యు పో (చైనీస్ తైపీ) చేతిలో పోరాడి ఓడిపోయింది. ఆకర్షి 21–14, 21–11తో పొలీనా బురోవా (ఉక్రెయిన్)పై, మాళవిక 21–10, 21–8తో మోపాటి కెయురాపై, అనుపమ 21–14, 23–21తో వోంగ్ లింగ్ చింగ్ (మలేసియా)పై గెలిచారు.

సినిమా


● గోపీచంద్

స్టైలిష్ యాక్షన్

గోపీచంద్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'విశ్వం'. బుధవారం (మే 12) గోపీచంద్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుంచి ఆయన స్పెషల్ పోస్టర్‌ని విడుదల చేశారు. శ్రీను వైట్ల దర్శకత్వంలో 'విశ్వం' తెరకెక్కుతోంది. దోనేపూడి చక్రపాణి సమర్పణలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయం స్టూడియోస్‌పై టీజీ విశ్వప్రసాద్, వేణు దోనేపూడి ఈ సినిమా నిర్మిస్తున్నారు. ''హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోన్న చిత్రం 'విశ్వం'. తన హీరోలను స్టైలిష్‌గా చూపించడంలో దర్శకుడు శ్రీను వైట్ల దిట్ట. ఈ మూవీలో గోపీచంద్‌ని కూడా అలాగే చూపించనున్నారాయన. ప్రస్తుతం 'విశ్వం' షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ సినిమాలో హీరోయిన్, ఇతర నటీనటుల వివరాలు త్వరలో తెలియజేస్తాం'' అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: కేవీ గుహన్, సంగీతం: చేతన్ భరద్వాజ్.

బంగారం లాంటి అవకాశం

– ఆస్కార్ గోల్డ్ రైజింగ్ ప్రోగ్రామ్‌కి నేత్ర



నేత్ర గురురాజ్ పేరు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా పాపులర్ అయింది. బెంగళూరుకు చెందిన ఆమెకు అరుదైన అవకాశం దక్కింది. డైరెక్టర్‌గా, రైటర్‌గా, ఆర్టిస్ట్‌గా, సినిమాటోగ్రాఫర్‌గా... ఇలా పలు విభాగాల్లో తన ప్రతిభను నిరూపించుకోవడానికి 'చాప్టర్ 1, ఆల్ఫా 27, అస్ట్రాలజర్స్ లక్కీ డే, జాస్మిన్ ఫ్లవర్స్' వంటి నాలుగు షార్ట్ ఫిలింస్‌కి పని చేశారు నేత్ర. 'జాస్మిన్ ఫ్లవర్స్'కి కథ అందించడంతో పాటు ఛాయాగ్రాహకురాలిగా చేశారు. 'చాప్టర్ 1'లో విద్యార్థినిగా నటించారు. 'ఆల్ఫా 27'కి కెమెరా, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్‌లో పని చేశారు. 'అస్ట్రాలజర్స్ లక్కీ డే'కి దర్శకత్వం వహించడంతో పాటు ఛాయాగ్రాహకురాలిగానూ వ్యవహరించారు. ఈ చిత్రానికి మంచి పేరు తెచ్చుకున్నారు. అలాగే 'జాస్మిన్ ఫ్లవర్స్'కి పలు చలన చిత్రోత్సవాల్లో అవార్డులు దక్కాయి. ఇలా ఒక్కో మెట్టు ఎక్కుతూ నిరూపించుకుంటున్న నేత్ర గురురాజ్ తాజాగా ఆస్కార్ అకాడమీ తరఫున గోల్డ్ రైజింగ్ ప్రోగ్రామ్‌కి ఎంపిక య్యారు. ఈ ప్రోగ్రామ్‌కి అవకాశం దక్కడం చిన్న విషయం కాదు. ప్రపంచ దేశాల్లో సినిమా రంగానికి చెందిన ప్రతిభ గల యువ ఛాయాగ్రాహకులను ఎంపిక చేసి, రెండు నెలల పాటు అకాడమీ ఆధ్వర్యంలో నిపుణుల దగ్గర మెళకువలు నేర్చుకునే అవకాశం కల్పిస్తారు. కొన్ని నెలల క్రితం సినిమాటోగ్రఫీలో మాస్టర్స్ చేయడానికి లాస్ ఏంజిల్స్ వెళ్లిన నేత్ర 'జాస్మిన్ ఫ్లవర్స్'తో తన కెమెరా పనితనాన్ని చాటుకున్నారు. అదే ఆమెకు ఆస్కార్ అకాడమీ గోల్డ్ రైజింగ్ ప్రోగ్రామ్‌కి అవకాశం దక్కేలా చేసింది. బంగారంలాంటి ఈ అవకాశం దక్కించుకున్న నేత్రకు పలువురు సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

నమ్మకం ఉంది కాబట్టే ముందే షో వేశారు

– హీరో అడివి శేష్



● సుబ్రహ్మణ్యం, విశ్వక్ సేన్, సుధీర్‌బాబు, అడివి శేష్, జ్ఞాన శేఖర్, సుమంత్ జి. నాయుడు

''హరోం హర' ట్రైలర్ చాలా నచ్చింది. సుధీర్‌బాబు మంచి సినిమా చేశాడని తెలిసి, ఈ వేడుకకి వచ్చాను. ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉంది. సినిమా విడుదలకు నాలుగైదు రోజుల ముందే డిస్ట్రిబ్యూటర్స్‌ని పిలిచి షో వేశారంటే సినిమాపై యూనిట్‌కి ఎంత నమ్మకం ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమా తప్పకుండా ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇస్తుంది'' అని హీరో అడివి శేష్ అన్నారు. సుధీర్‌బాబు హీరోగా జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించిన చిత్రం 'హరోం హర'. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్‌పై సుమంత్ జి. నాయుడు నిర్మించిన ఈ చిత్రం రేపు విడుదల కానుంది. ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి హీరోలు అడివి శేష్, విశ్వక్ సేన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విశ్వక్ సేన్ మాట్లాడుతూ– ''ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి కంటెంట్ (టీజర్, ట్రైలర్, పాటలు...) ప్రామిసింగ్‌గా ఉంది. సుబ్రహ్మణ్యం, సుమంత్ లాంటి ప్యాషన్ ఉన్న నిర్మాతలు ఇండస్ట్రీకి కావాలి. ఈ సినిమాని థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి'' అన్నారు. సుధీర్‌బాబు మాట్లాడుతూ– ''ఇప్పటివరకూ తెలుగు ఇండస్ట్రీలో 'హరోం హర' లాంటి నేపథ్యంలో సినిమా రాలేదు. నాతో ఇంత మంచి సినిమా తీసిన జ్ఞాన సాగర్‌కి థ్యాంక్స్. ఈ సినిమా చూశాక ఫ్యాన్స్ కాలర్ ఎగరేస్తారు'' అన్నారు. ''ఈ సినిమా కోసం రెండేళ్లు కష్టపడ్డాం'' అన్నారు నిర్మాత సుమంత్. ''హరోం హర'లోని తండ్రీ కొడుకుల ఎమోషన్ నాకు చాలా కనెక్ట్ అయ్యింది'' అన్నారు సుబ్రహ్మణ్యం. ఈ వేడుకలో నిర్మాతలు దామోదర్ ప్రసాద్, బెక్కం వేణుగోపాల్, డైరెక్టర్ మారుతి, డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి తదితరులు మాట్లాడారు.

అతిథి పాత్రకు సై?

అందం, అభినయం పరంగా తెలుగు ప్రేక్షకుల్లోనూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న మలయాళ బ్యూటీ నిత్యా మీనన్ తెలుగు సినిమా అంగీకరించి దాదాపు రెండేళ్లయింది. ప్రస్తుతం తమిళంలో 'కాదలిక్క నేరమిల్లయ్, డియర్ ఎక్సెస్' సినిమాలు చేస్తున్నారు. ఇవి తెలుగులోనూ విడుదలయ్యే అవకాశం ఉంది. మరి... నిత్యా మీనన్ స్ట్రయిట్ తెలుగు సినిమా సంగతి ఏంటి? అంటే... ఆమె ఓ తెలుగు సినిమా అంగీకరించారనే ప్రచారం జరుగుతోంది. నితిన్ హీరోగా వేణు శ్రీరామ్ దర్శకత్వంలో రూపొందుతున్న 'తమ్ముడు' సినిమాలో అతిథి పాత్రకు సై అన్నారట నిత్య. గతంలో నితిన్, నిత్యా మీనన్ జంటగా నటించిన 'ఇష్క్, గుండెజారి గల్లంతయ్యిందే' చిత్రాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. అలా హిట్ పెయిర్ అనిపించుకున్నారు. తాజాగా నితిన్ హీరోగా రూపొందుతున్న 'తమ్ముడు'లో సప్తమీ గౌడ కథానాయికగా నటిస్తున్నారు. నటి లయ ఓ కీలక పాత్ర చేస్తున్నారు. ఇందులో ఉన్న కీలకమైన అతిథి పాత్రకు నిత్యా మీనన్‌ని తీసుకున్నారని సమాచారం.


● నిత్యా మీనన్

ప్రణయ గోదారి

ప్రముఖ నటుడు అలీ సోదరుడు బాబా కుమారుడు సదన్ హీరోగా నటించిన చిత్రం 'ప్రణయ గోదారి'. పీఎల్ విఘ్నేష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా నటించారు. పీఎల్‌వీ క్రియేషన్స్‌పై పారమళ్ల లింగయ్య నిర్మించిన ఈ మూవీ టైటిల్ ఫస్ట్ లుక్‌ను అంబర్‌పేట్ శంకర్ రిలీజ్ చేశారు. ''ప్రణయ గోదారి' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. త్వరలోనే ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తాం. మా మూవీని ప్రేక్షకులు ఆదరించాలి'' అన్నారు చిత్ర నిర్మాత పారమళ్ల లింగయ్య. సాయి కుమార్, 'జబర్దస్త్' రాజమౌళి, సునీల్ రావినూతల నటించిన ఈ చిత్రానికి సంగీతం: మార్కండేయ, కెమెరా: ఈదర ప్రసాద్.


● ప్రియాంక



''మహారాజ' నా కెరీర్‌లో 50వ సినిమా. ఈ యాభై చిత్రాల ప్రయాణంలో దాదాపు 500 వందలకు పైగా కథలు విన్నాను. ఎంతోమందిని కలిశాను. హిట్స్, ఫ్లాప్స్ చూశాను. ఫలితం ఏదైనా అది గొప్ప అనుభవాన్ని ఇచ్చింది. నేనిప్పటివరకూ చాలా పాత్రలు చేశాను. అయితే 'మహారాజ'లో నా పాత్ర నా గత సినిమాలకి వైవిధ్యంగా ఉంటుంది. ఈ స్టోరీ, స్క్రీన్ ప్లే చాలా స్పెషల్‌గా ఉంటాయి'' అని హీరో విజయ్ సేతుపతి అన్నారు. నితిలన్ సామినాథన్ దర్శకత్వం వహించిన చిత్రం 'మహారాజ'. మమతా మోహన్‌దాస్,

స్నేహం కోసమే ఆ పాత్రలు చేశాను

– విజయ్ సేతుపతి

అనురాగ్ కశ్యప్, అభిరామి ఇతర లీడ్ రోల్స్‌లో నటించారు. సుధన్ సుందరం, జగదీష్ పళనిసామి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 14న విడుదలవుతోంది. ఈ మూవీని ఏపీ, తెలంగాణలో ఎన్వీఆర్ సినిమా విడుదల చేస్తోంది. ఈ సందర్భంగా హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ– ''మహారాజ' కథ చాలా ఆసక్తిగా ఉంటుంది. అందుకే నా 50వ సినిమాగా ఈ కథ బాగుంటుందని చేశాను. నితిలన్ ఈ సినిమాని తీర్చిదిద్దిన విధానం చాలా బాగుంది. 'కాంతార'కు సంగీతం అందించిన అజనీష్ లోకనాథ్ మా మూవీకి అద్భుతమైన మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇచ్చారు. 'మహారాజ'ని ఎన్వీఆర్ సినిమా వాళ్లు తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. నేను క్యారెక్టర్ రోల్స్ తక్కువే చేశాను. అది కూడా ఫ్రెండ్స్ కోసం చేశాను. 'ఉప్పెన'లో చాలా బలమైన పాత్ర నాది. దర్శకుడు రంజిత్ కోసమే 'మైఖేల్'లో ఓ క్యారెక్టర్ చేశాను. చిరంజీవిగారిపై ఉన్న ఇష్టంతో 'సైరా' చేశాను. అలాగే రజనీకాంత్ సార్, విజయ్, షారుక్ ఖాన్‌గార్లపై నాకున్న ఇష్టంతో వారి సినిమాల్లో చేశాను. మంచి కథ కుదిరితే తప్పకుండా దర్శకత్వం వహిస్తాను. తెలుగులో స్ట్రయిట్ సినిమాకి కథలు వింటున్నాను. ప్రస్తుతం తమిళ్‌లో మూడు సినిమాలు, హిందీలో ఓ చిత్రం చేస్తున్నాను'' అన్నారు.

ప్రేమ మాక్‌టైల్ రెడీ


● రచల్ డేవిడ్

డార్లింగ్ కృష్ణ హీరోగా నటించి, స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'లవ్ మాక్‌టైల్ 2'. మిలిన నాగరాజ్, అమృతా అయ్యంగార్, రచల్ డేవిడ్, నకుల్ అభయాన్కర్ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. కన్నడలో ఘన విజయం సాధించిన ఈ చిత్రాన్ని కంచి కామాక్షి కోల్‌కతా కాళీ క్రియేషన్స్ పతాకంపై ఎంవీఆర్ కృష్ణ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. ఈ నెల 14న ఈ చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఎంవీఆర్ కృష్ణ మాట్లాడుతూ– ''కన్నడలో బ్లాక్ బస్టర్‌గా నిలిచిన 'లవ్ మాక్‌టైల్ 2' సినిమాని తెలుగులో అనువదించి విడుదల చేస్తున్నాం. డిస్ట్రిబ్యూటర్లు ఈ సినిమాని చూశారు. వారికి బాగా నచ్చడంతో రిలీజ్ చేయడానికి సంతోషంతో ముందుకొచ్చారు. తెలుగు ప్రేక్షకులు కూడా ఈ సినిమాని ఆదరించాలని కోరుకుంటున్నాను'' అన్నారు.

రాయలసీమ నేపథ్యంలో...


● శశికా టిక్కో

ప్రవీణ్ రాజ్‌కుమార్, శశికా టిక్కో, అషు రెడ్డి లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం 'పద్మవ్యూహంలో చక్రధారి'. సంజయ్‌రెడ్డి బంగారపు దర్శకత్వంలో వీసీ క్రియేషన్స్‌పై కేఓ రామరాజు నిర్మించారు. ఈ నెల 21న విడుదల కానున్న ఈ సినిమా ట్రైలర్‌ని హీరో విశ్వక్ సేన్ విడుదల చేసి, ''యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ సినిమా మంచి విజయం సాధించాలి'' అన్నారు. ''రాయలసీమ నేపథ్యంలో వస్తున్న ఈ లవ్ ఎంటర్‌టైనర్ మూవీ మంచి విజయం సాధిస్తుంది అనే నమ్మకం ఉంది'' అన్నారు మేకర్స్. ఈ చిత్రానికి సంగీతం: వినోద్ యాజమాన్య, కెమెరా: జి. అమర్.

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▲	నిఫ్టీ ▲
150	58
76,607	23,323

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

సూచీ			
నాస్‌డాక్	17,637	▲	294
డోజోన్స్	38,710	▼	37
ఎఫ్‌టీఎస్‌ఈ 100	8,215	▲	68
డాక్స్	18,631	▲	261
షాంఘై	3,037	▲	9
నికాయ్	38,877	▼	258

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ (రూ.లలో)

ముంబై

బంగారం (99.9 స్వచ్ఛత)	71,580	▲	135
బంగారం (99.5 స్వచ్ఛత)	71,293	▲	134
వెండి (కేజీ)	88,192	▲	484

ఫారెక్స్ రేట్లు (రూ.లలో)

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	భారతీయ	83.10	84.12
£	బ్రిటన్ పౌండ్	భారతీయ	105.27	107.83
€	యూరో	భారతీయ	88.64	90.99
¥	జపాన్ ఎన్ (100)	భారతీయ	52.61	53.77
AUS	ఆస్ట్రేలియా డాలర్	భారతీయ	54.36	56.29
S$	సింగపూర్ డాలర్	భారతీయ	61.09	62.54
SAR	సౌదీ రియాల్	భారతీయ	21.38	22.94
UAE D	యూఏఈ దిర్హామ్	భారతీయ	21.86	23.64
¥	చైనా యువాన్	భారతీయ	10.40	12.47

ఎన్ఎస్ఈ నిఫ్టీ.. భళా

- సరికొత్త గరిష్టం వద్ద ముగింపు
- 58 పాయింట్లు అప్
- 23,323కు చేరిక
- సెన్సెక్స్150 పాయింట్లు ప్లస్
- తొలుత 594 పాయింట్లు దూకుడు
- బీఎస్ఈ మార్కెట్ విలువ రికార్డ్



మరోసారి దేశీ స్టాక్ మార్కెట్లు దూకుడు ప్రదర్శించాయి. ఎన్ఎస్ఈ ప్రధాన ఇండెక్స్ నిఫ్టీ 58 పాయింట్లు బలపడి 23,323 వద్ద నిలిచింది. ఇది చరిత్రాత్మక గరిష్టంకాగా.. ఇంట్రాడేలోనూ 177 పాయింట్లు పురోగమించి 23,442 వద్ద సరికొత్త రికార్డును సాధించింది. ఇక ఇన్వెస్టర్ల కొనుగోళ్లతో తొలి సెషన్‌లో సెన్సెక్స్ 594 పాయింట్లు జంప్ చేసింది. ఇంట్రాడే రికార్డ్ 77,079కు చేరువగా 77,050ను అధిగమించింది. చివరికి 150 పాయింట్లు జమ చేసుకుని 76,607 వద్ద ముగిసింది.

ముంబై: ఎంపిక చేసిన బ్లూచిప్ షేర్లకు డిమాండ్ నెలకొనడంతో స్టాక్ మార్కెట్లు మళ్లీ జోరందుకున్నాయి. రోజంతా ఇన్వెస్టర్లు పెట్టుబడులకే ఆసక్తి చూపడంతో లాభాలమధ్యే కదిలాయి. ఫలితంగా బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాప్(విలువ) మరోసారి కొత్త రికార్డును లిఖించింది. రూ. 429.32 లక్షల కోట్లను(5.14 ట్రిలియన్ డాలర్లు) అధిగమించింది. కాగా.. ఎన్ఎస్ఈలో మీడియా, పీఎస్‌యూ బ్యాంక్స్, హెల్త్‌కేర్ రంగాలు 2–1 శాతం మధ్య పుంజుకున్నాయి.

చిన్న షేర్లు జూమ్

బీఎస్ఈలో మిడ్, స్మాల్ క్యాప్స్ 1 శాతానికిపైగా బలపడ్డాయి. ట్రేడైన షేర్లలో 2,518 లాభపడితే.. 1,376 మాత్రమే డీలాపడ్డాయి. నగదు విభాగంలో ఎఫ్‌పీఐలు రూ. 427 కోట్లు, దేశీ ఫండ్స్ రూ. 234 కోట్లు చొప్పున ఇన్వెస్ట్ చేశాయి.

ఫెడ్‌పై దృష్టి

దేశీయంగా జీడీపీ పురోగతిపై ఆర్‌బీఐ ఆశావహ అంచనాలు సెంటిమెంటుకు బలాన్నిచ్చినట్లు విశ్లేషకులు పేర్కొన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకురానున్న తుది బడ్జెట్ వృద్ధికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు అభిప్రాయపడ్డారు. ఇవికాకుండా యూఎస్ ద్రవ్యోల్బణ గణాంకాలు, ఫెడరల్ రిజర్వ్ పాలసీ సమీక్షపై ఇన్వెస్టర్లు దృష్టిపెట్టనున్నట్లు తెలియజేశారు. ఫెడ్ వడ్డీ రేట్ల కోత అంచనాలు బలహీనపడినట్లు తెలియజేశారు. విదేశీ మార్కెట్లో బ్రెంట్ చమురు బ్యారల్ 83 డాలర్లకు చేరగా, డాలరుతో మారకంలో రూపాయి నామమాత్రంగా 3 పైసలు బలపడి 83.56(ప్రొవిజినల్) వద్ద ముగిసింది.

ఇక్సిగో ఐపీవో బంపర్ సక్సెస్

ట్రావెల్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ ఇక్సిగో మాతృ సంస్థలే ట్రావెన్యూస్ టెక్నాలజీ చేపట్టిన పబ్లిక్ ఇష్యూ సూపర్ సక్సెస్‌ను సాధించింది. షేరుకి రూ. 88–93 ధరలో బుధవారం ముగిసిన ఇష్యూ 98 రెట్లు అధిక సబ్‌స్క్రిప్షన్‌ను అందుకుంది. ఇష్యూ ద్వారా కంపెనీ రూ. 740 కోట్లు సమీకరించింది.

డీ డెవలప్‌మెంట్ @ రూ. 193-203

పైపింగ్ సొల్యూషన్స్ కంపెనీ డీ డెవలప్‌మెంట్ ఇంజనీర్స్ పబ్లిక్ ఇష్యూకి రూ. 193–203 ధరల శ్రేణి ప్రకటించింది. ఐపీవో ఈ నెల 19న ప్రారంభమై 21న ముగియనుంది. ఇష్యూ ద్వారా కంపెనీ మొత్తం రూ. 418 కోట్లు సమీకరించాలని భావిస్తోంది. రుణ చెల్లింపులు, వర్కింగ్ క్యాపిటల్, సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఈ నిధులను వినియోగించుకోవాలన్నది సంస్థ ప్రణాళిక.

సంస్కరణలు కొనసాగుతాయ్: సీతారామన్



ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న సీతారామన్

న్యూఢిల్లీ: గత పదేళ్లుగా చేపట్టిన సంస్కరణలు ఇకపైనా కొనసాగుతాయని మరోసారి కేంద్ర ఆర్థిక మంత్రిగా బుధవారం బాధ్యతలు చేపట్టిన నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. వికసిత్ భారత్ లక్ష్యసాధనను వేగవంతం చేసే దిశగా చర్యలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు, జీవనాన్ని సులభతరం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి చెప్పారు. ఇందుకోసం తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అంతర్జాతీయంగా సవాళ్లతో కూడుకున్న పరిస్థితులు ఉన్నప్పటికీ భారత్ ప్రశంసించతగ్గ స్థాయిలో వృద్ధి సాధించగలిగిందన్నారు. నిర్మలా సీతారామన్ ఆర్థిక మంత్రిగా బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఫైనాన్స్ సెక్రటరీ టీవీ సోమనాథన్ తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తి బడ్జెట్‌ను నిర్మలా సీతారామన్ వచ్చే నెల ప్రవేశపెట్టే అవకాశం ఉంది. దీనితో ఆరు పూర్తి స్థాయి బడ్జెట్‌లను, వరుసగా ఏడో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత ఆమెకు దక్కనుంది.

ఇంజీనస్‌తో రెడ్డీస్ లైసెన్సింగ్ ఒప్పందం



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: యూఎస్ కంపెనీ ఇంజీనస్ ఫార్మాస్యూటికల్స్‌తో లైసెన్సింగ్ ఒప్పందం చేసుకున్నట్టు డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ తెలిపింది. ఇందులో భాగంగా క్యాన్సర్ చికిత్సలో వాడే సైక్లోఫాస్ఫామైడ్ ఇంజెక్షన్‌ను యూఎస్ మార్కెట్లో రెడ్డీస్ విక్రయించనుంది. అమ్మకాల ద్వారా వచ్చే లాభాల్లో 50% ఇంజీనస్‌కు చెల్లిస్తుంది. ఇక్వియా గణాంకాల ప్రకారం 2024 మార్చితో ముగిసిన 12 నెలల్లో ఇంజీనస్ తయారీ సైక్లోఫాస్ఫామైడ్ ఇంజెక్షన్ అమ్మకాల విలువ యూఎస్‌లో 51.8 మిలియన్ డాలర్లు నమోదైంది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

13-6-2024

విశాఖ	530–00
చిత్తూరు	593–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	525–00
విజయవాడ	530–00
రిటైల్ ధర (డజను)	72.00
హైదరాబాద్	530–00
వరంగల్	532–00
రిటైల్ ధర	5.90

ఆహార ధరలు దారుణం పరిశ్రమ పేలవం..

- రిటైల్ ద్రవ్యోల్బణం మేలో 4.75 %
- ఆహార ధరల తీవ్రత ఏకంగా 8.69%
- ఏప్రిల్ పారిశ్రామిక ఉత్పత్తి పురోగతి 5%
- మూడు నెలల కనిష్టం





న్యూఢిల్లీ: భారత తాజా కీలక ఆర్థిక గణాంకాలు కొంత ఆందోళన కలిగిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ద్రవ్య, పరపతి విధానానికి ప్రాతిపదిక అయిన రిటైల్ ద్రవ్యోల్బణం మేలో 4.75 శాతంగా నమోదయ్యింది. ఇది ఏడాది కనిష్టం అయినప్పటికీ, ఆర్‌బీఐ లక్ష్యం కన్నా 75 బేసిస్ పాయింట్లు అధికం. 2024 ఏప్రిల్‌లో ఈ రేటు 4.83 శాతంకాగా, 2023 మేనెల్లో ఈ రేటు 4.31 శాతంగా ఉంది. రిటైల్ ద్రవ్యోల్బణం ప్లస్ 2 లేదా మైనస్ 2తో 4 శాతంగా ఉండాలి. దీని ప్రకారం 6 శాతం వరకూ రిటైల్ ద్రవ్యోల్బణం ఉండవచ్చు. అయితే తమ లక్ష్యం ఎప్పుడూ 4 శాతం వద్ద రిటైల్ ద్రవ్యోల్బణం కట్టడి అని ఆర్‌బీఐ స్పష్టం చేస్తున్న సంగతి తెలిసిందే. జాతీయ గణాంకాల కార్యాలయం విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం.. రిటైల్ ద్రవ్యోల్బణంలో కీలక విభాగం– ఆహార ద్రవ్యోల్బణం మాత్రం మేలో తీవ్ర స్థాయిలో 8.69 శాతంగా నమోదైంది. ఏప్రిల్‌లో సైతం ఈ రేటు 8.70 శాతంగా ఉంది. ద్రవ్యోల్బణం తీవ్రత అటు సామాన్యులకు, ఇటు వృద్ధి పురోగతికి అడ్డంకి కలిగించే అంశం. సమీక్షా నెల్లో పట్టణ ప్రాంతాల్లో 4.15% ద్రవ్యోల్బణం ఉంటే, గ్రామీణ ప్రాంతాల్లో ఇది సగటు 4.75 శాతం కన్నా అధికంగా 5.28 శాతంగా నమోదయ్యింది.

పరిశ్రమ పేలవం

మరోవైపు పరిశ్రమల పురోగతికి సంబంధించి పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) పెరుగుదల ఏప్రిల్‌లో 5 శాతంగా నమోదయ్యింది. గత 3 నెలల్లో ఇంత తక్కువ స్థాయి ఇదే తొలిసారి. సూచీలో దాదాపు 70% వాటా కలిగిన తయారీ రంగం సమీక్షా నెల్లో పేలవ పనితనాన్ని ప్రదర్శించింది. ఎకానమీలో వ్యవసాయ రంగం వాటా దాదాపు 18.4%. పారిశ్రామిక రంగం వాటా 28.3 %. సేవల రంగం వాటా 53.3%. పారిశ్రామిక రంగంలో ఒక్క తయారీ రంగం వాటా దాదాపు 70%.

రంగాల వారీగా..(శాతాల్లో)

విభాగం	2024 ఏప్రిల్	2024 మార్చి	2023 ఏప్రిల్
తయారీ	3.9	5.2	5.5
మైనింగ్	6.7	1.2	5.1
విద్యుత్ ఉత్పత్తి	10.2	8.6	-1.1
క్యాపిటల్ గూడ్స్	3.1	6.1	4.4
కన్జూమర్ డ్యూరబుల్స్	9.8	9.5	-2.3
కన్జూమర్ నాన్ డ్యూరబుల్స్	-2.4	4.9	11.4
ఇన్‌ఫ్రా/నిర్మాణం	8.0	6.9	13.4
ప్రైమరీ గూడ్స్	7.0	2.5	1.9
ఇంటర్మీడియట్ గూడ్స్	3.2	5.1	1.7

డిపాజిట్ రేట్లు తగ్గుతాయ్

ఎస్‌బీఐ చీఫ్ దినేష్ కుమార్ ఖారా



న్యూఢిల్లీ: డిపాజిట్ రేట్లు గరిష్ట స్థాయికి చేరుకున్నాయని, మధ్య కాలికంగా తగ్గే అవకాశం ఉందని ఎస్‌బీఐ చైర్మన్ దినేష్ కుమార్ ఖారా విశ్లేషించారు. ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తే... ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికం నుంచి ఆర్‌బీఐ కూడా తన వడ్డీ రేట్ల వ్యవస్థను వెనక్కు మళ్లించడం ప్రారంభించవచ్చని ఖారా అంచనావేశారు. స్విట్జర్లాండ్, స్వీడన్, కెనడా, యూరో ఏరియా వంటి అభివృద్ధి చెందిన దేశాల సెంట్రల్ బ్యాంకులు 2024లో తమ రేటు సడలింపు ప్రక్రియను ప్రారంభించాయి. అయితే, ద్రవ్యోల్బణం నిలకడ నేపథ్యంలో అమెరికా సెంట్రల్ బ్యాంక్ –ఫెడ్ ఫండ్ రేటు తగ్గింపు ప్రణాళికలను వెనక్కి తీసుకునే అవకాశం ఉందన్న విశ్లేషణలు ఉన్నాయి.

కాగా, బుధవారం ఫెడ్ తన యథాతథ వడ్డీ రేటును (5.25%–5.5%) కొనసాగిస్తూ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

ఇంధన డిమాండ్‌కు భారత్ దన్ను

న్యూఢిల్లీ: ఈ దశాబ్దం ద్వితీయార్థంలో అంతర్జాతీయంగా ముడిచమురు డిమాండ్‌కు భారత్ చోదకంగా ఉండగలదని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఈఏ)నివేదిక తెలిపింది. 2023–2030 మధ్య కాలంలో భారత్‌లో చమురు వినియోగం చైనాను మినహాయించి మిగతా అన్ని దేశాలకన్నా అధికంగా ఉంటుందని పేర్కొంది. ఇది ఏకంగా రోజుకు 13 లక్షల బ్యారెళ్ల (బీపీడీ) మేర పెరిగే అవకాశం ఉందని ఆయిల్ 2024 రిపోర్టులో పేర్కొంది. 2023లో రోజుకు 54 లక్షల బ్యారెళ్లుగా (బీపీడీ) ఉన్న చమురు డిమాండ్ 2030 నాటికి 3.2 శాతం పెరిగి (రోజుకు 13 లక్షల బ్యారెళ్లు) 67 లక్షల బీపీడీకి చేరగలదని అంచనా వేస్తున్నట్లు ఐఈఏ వివరించింది. 2025–2030 మధ్య కాలంలో భారత్‌లో చమురుకు డిమాండ్ 9,00,000 బీపీడీ మేర పెరగనుండగా, చైనాలో ఇది 5,70,000 బీపీడీగా ఉండనుంది. అంతర్జాతీయంగా చూస్తే 2029 నాటికి ఆయిల్ డిమాండ్ తారస్థాయికి చేరుకోగలదని ఐఈఏ తెలిపింది.



భవిత

పోటీ పరీక్షల ప్రత్యేకం: తెలంగాణ జాగ్రఫీ కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన ఈ- మెయిల్ sakshieducation@gmail.com

విద్య, ఉద్యోగ సమాచారం

తెలంగాణ డీఈఈసెట్-2024

తెలంగాణ స్టేట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్.. 2024–26 విద్యా సంవత్సరానికి సంబంధించి రెండేళ్ల డీఈఎల్ఈడీ, డీపీఎస్ఈ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (డీఈఈసెట్)–2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. డీఈఈసెట్ ర్యాంక్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ డైట్‌లు/ప్రైవేట్ అన్ ఎయిడెడ్ ఎలిమెంటరీ టీచర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్(మైనారిటీ, నాన్ మైనారిటీతో సహా)లో ప్రవేశాలు కల్పిస్తారు.

కోర్సులు

- డీఈఎల్ఈడీ (డిప్లొమా ఇన్ఎలిమెంటరీ ఎడ్యుకేషన్).
- డీపీఎస్ఈ (డిప్లొమా ఇన్ ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్).
- **అర్హత:** కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హత ఉండాలి.
- **వయసు:** కనిష్టంగా 01.09.2024 నాటికి 17 ఏళ్లు నిండి ఉండాలి. గరిష్ట వయో పరిమితి లేదు.
- **ఎంపిక విధానం:** డీఈఈసెట్‌లో సాధించిన ర్యాంక్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా సీటు కేటాయిస్తారు.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభ తేది:** 08.06.2024
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** 30.06.2024
- **దరఖాస్తు సవరణ తేదీలు:** 29.06.2024 నుంచి 30.06.2024 వరకు;
- **హాల్ టికెట్ల జారీ తేది:** 03.07.2024.
- **ప్రవేశ పరీక్ష తేది:** 10.07.2024.
- **వెబ్‌సైట్:** https://deecet.cdse.telangana.gov.in

ఆర్‌సీఎఫ్ఎల్, ముంబైలో 158 మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టులు

ముంబైలోని రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఆర్‌సీఎఫ్ఎల్).. వివిధ విభాగాల్లో మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 158
- **విభాగాలు:** కెమికల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, సివిల్, ఫైర్, సీసీ ల్యాబ్, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, మార్కెటింగ్, హ్యూమన్ రిసోర్సెస్, అడ్మినిస్ట్రేషన్, కార్పొరేట్ కమ్యూనికేషన్.
- **అర్హత:** సంబంధిత విభాగంలో డిప్లొమా, డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులవ్వాలి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ పరీక్ష కేంద్రాలు:** భోపాల్, ఢిల్లీ, లక్నో, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, గువాహటి, కోల్‌కతా, నవీ ముంబై/థాణే/ఎంఎంఆర్ రీజియన్, నాగ్‌పూర్.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 01.07.2024.
- **వెబ్‌సైట్:** https://www.rcfltd.com

టీజీటీడబ్ల్యూఆర్‌జేసీ స్పోర్ట్స్ స్కూళ్లలో ఐదో తరగతిలో ప్రవేశాలు

తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ.. 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి రెండు క్రీడా పాఠశాలల్లో ఐదో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం సీట్ల సంఖ్య:** 160

స్పోర్ట్స్ స్కూల్స్-సీట్లు

- టీజీటీడబ్ల్యూఆర్‌జేసీ(బాలురు), ఏటూరునాగారం స్పోర్ట్స్ స్కూల్, ములుగు జిల్లా–80 సీట్లు.
- టీజీటీడబ్ల్యూఆర్‌జేసీ(బాలికలు), చేగుంట స్పోర్ట్స్ స్కూల్, మెదక్ జిల్లా–80 సీట్లు.
- **అర్హత:** టీజీటీడబ్ల్యూఆర్ఈఐఎస్ సంస్థలు, మోడల్ స్కూల్‌లు, ఆశ్రమ, ప్రభుత్వ, జెడ్‌పీ, ఎయిడెడ్ పాఠశాలలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో నాలుగో తరగతి చదివిన విద్యార్థులు అర్హులు. విద్యార్థి శారీరకంగా, దృఢంగా, ఆరోగ్యంగా ఉండాలి. 2023–24 ఆర్థిక సంవత్సరానికి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతంలో రూ.2 లక్షలు, గ్రామీణ ప్రాంతంలో రూ.1.5 లక్షలకు మించకూడదు.
- **ఎంపిక విధానం:** బ్యాటరీ టెస్ట్, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్ ఆధారంగా ఎంపికచేస్తారు.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** 01.07.2024
- **హాల్ టిక్కెట్ డౌన్‌లోడ్ తేది:** 08.07.2024.
- **బ్యాటరీ టెస్ట్, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్ తేదీలు:** 18.07.2024 నుంచి 19.07.2024 వరకు
- **ఫలితాల వెల్లడి తేది:** 30.07.2024.
- **అడ్మిషన్ తేది:** 01.08.2024.
- **వెబ్‌సైట్:** www.tgtwgurukulam.telangana.gov.in

కళ తప్పిన క్యాంపస్ డ్రైవ్స్!

- ఐఐటీల్లో భారీగా తగ్గిన క్యాంపస్ ఆఫర్లు
- మొత్తం ఐఐటీల్లో 38 శాతం మేర తగ్గుదల
- కార్పొరేట్ సంస్థల కోసం ఐఐటీల ఎదురు చూపు
- అంతర్జాతీయ పరిణామాలు, నూతన సాంకేతికతలే కారణం!

ఐఐటీలు.. దేశంలో ఇంజనీరింగ్ విద్యకు ప్రతిష్టాత్మక ఇన్‌స్టిట్యూట్స్‌గా గుర్తింపు! ఐఐటీల్లో కోర్సు పూర్తి చేసుకుంటే.. లక్షల వేతనాలతో దేశ విదేశీ ఆఫర్లు స్వాగతం పలుకుతాయనే నమ్మకం!! కాని నాణేనికి మరోవైపు కూడా ఉంది. ప్రస్తుతం పలు ఐఐటీల్లో విద్యార్థులు క్యాంపస్ కొలువుల కోసం నిరీక్షిస్తున్నారు. ఈ ఏడాది దాదాపు 38 శాతం మందికి ఇంకా ఆఫర్లు అందలేదు. ఈ నేపథ్యంలో.. ఐఐటీ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్.. తాజా ట్రెండ్స్.. ఆఫర్లు తగ్గడానికి కారణాలు.. ఇంజనీరింగ్ విద్యార్థులు మెరుగుపరచుకోవాల్సిన నైపుణ్యాలపై ప్రత్యేక కథనం..



ప్లేస్‌మెంట్ ట్రెండ్స్

ఐఐటీల్లో 2023–24లో బయటకు వచ్చే బ్యాచ్‌కు సంబంధించి ప్లేస్‌మెంట్స్ సీజన్ ముగిసిన తర్వాత కూడా దాదాపు 38 శాతం మంది విద్యార్థులు క్యాంపస్ ఆఫర్ల కోసం ఎదురు చూస్తున్నారు. దేశంలోని 23 ఐఐటీల్లో ఈ ఏడాది మొత్తం 21,500 మంది క్యాంపస్ డ్రైవ్స్‌కు దరఖాస్తు చేసుకోగా.. వీరిలో 13,410 మందికి మాత్రమే ఇప్పటి వరకు ఆఫర్లు లభించాయి. ప్రస్తుతం అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులు, మారుతున్న టెక్నాలజీ కారణంగా.. సంస్థలు ఆఫర్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాయని, ఈ పరిస్థితి ఈ ఏడాదికే పరిమితమని ప్లేస్‌మెంట్స్ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఫస్ట్ జనరేషన్ ఐఐటీల్లో సైతం

ఐఐటీ బాంబే, మద్రాస్, ఢిల్లీ తదితరాలను ఫస్ట్ జనరేషన్ ఐఐటీలుగా పేర్కొంటారు. కంపెనీలు ఈ ఇన్‌స్టిట్యూట్స్‌కు అధిక ప్రాధాన్యమిస్తాయనే అభిప్రాయం నెలకొన్న సంగతి తెలిసిందే. కాని 2023–24 బ్యాచ్‌కు సంబంధించి ఐఐటీ ఢిల్లీ, ఐఐటీ బాంబే వంటి ప్రముఖ ఇన్‌స్టిట్యూట్స్‌లోనూ ఈ ఏడాది ఇంకా ఎంతో మంది విద్యార్థులకు ఆఫర్లు లభించలేదు. ఇదే పరిస్థితి ఇతర ఐఐటీల్లోనూ కనిపిస్తోంది. ఐఐటీల్లో క్యాంపస్ ఆఫర్ల తగ్గుదల అనేది గత కొన్నేళ్లుగా పెరుగుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. రెండేళ్ల క్రితం 3,500 మందికి పైగా విద్యార్థులు ఆఫర్లు రాకుండానే ఐఐటీల నుంచి బయటకు రాగా.. ప్రస్తుత బ్యాచ్‌లో ఆ సంఖ్య ఎనిమిది వేలకు చేరడం గమనార్హం.

అంతర్జాతీయ పరిస్థితులు

ఐఐటీల్లో క్యాంపస్ డ్రైవ్స్‌లో తగ్గుదలకు అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులు కూడా కారణమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ఆయా దేశాల్లో ఆర్థిక మందగమన పరిస్థితులు.. అమెరికా, యూకేల్లో ఎన్నికలు.. కొత్త ప్రభుత్వాల విధానాలు ఎలా ఉంటాయి.. పరిస్థితులు ఎప్పుడు గాడిన పడతాయి వంటి సందేహాలతో సంస్థలు నియామకాల పరంగా వేచి చూసే ధోరణిని అవలంబిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రభావం ఐఐటీల్లో ఇంటర్నేషనల్ ఆఫర్స్‌పై ఎక్కువగానే ఉన్నట్లు సమాచారం.

కన్సల్టింగ్ లేకపోవడం

ఐఐటీలు, ఐఐఎంల క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో.. కన్సల్టింగ్ సంస్థల సంఖ్య 30 శాతం మేరకు ఉంటుంది. బోస్టన్, బెయిన్ అండ్ కో, ఏటీ కెర్నీ వంటి సంస్థలు నియామకాలు చేస్తుంటాయి. ఈ ఏడాది అంతర్జాతీయ అనిశ్చితి పరిస్థితుల నేపథ్యంలో ఈ రంగ సంస్థలు నియామకాల సంఖ్యను తగ్గించాయి. దీంతో.. ఇది మొత్తం ప్లేస్‌మెంట్స్ ఆఫర్స్‌పై ప్రభావం చూపినట్లు అంచనా వేస్తున్నారు.

చాట్ జీపీటీ ఎఫెక్ట్

ఐఐటీల్లో క్యాంపస్ డ్రైవ్స్‌లో తగ్గుదలకు మరో కారణం..లేటెస్ట్ టెక్నాలజీ అనే వాదన వినిపిస్తోంది. ప్రధానంగా చాట్ జీపీటీ ప్రభావం క్యాంపస్ ఆఫర్లపై ప్రతికూలంగా ఉన్నట్లు చెబుతున్నారు. చాట్ జీపీటీ, ఏఐ టూల్స్, జెన్ ఏఐ వంటి సాంకేతికతల కారణంగా.. ముగ్గురు చేసే పని ఇద్దరికి పరిమితమైందని, దీంతో నియామకాల్లో 20 నుంచి 30 శాతం మేరకు కోత పడినట్లు నిపుణులు పేర్కొంటున్నారు.

స్టార్టప్స్‌కు సైతం స్వాగతం

స్టార్టప్ సంస్థలకు క్యాంపస్ డ్రైవ్స్‌కు అనుమతించడంలో ఆచితూచి వ్యవహరించే ఐఐటీలు.. ఇకపై నిబంధనలను సడలించి సదరు స్టార్టప్‌లను కూడా స్వాగతం పలకనున్నాయి. తద్వారా తమ క్యాంపస్‌లో 100 శాతం ఆఫర్స్ నమోదయ్యేలా చూడాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా యూనికార్న్‌లకు పెద్ద పీట వేయాలని ఆలోచిస్తున్నాయి. మిగిలిన స్టార్టప్స్ విషయంలో వాటి వ్యాపార ప్రణాళికలు, ఇప్పటి వరకు అవి సాధించిన ఫలితాలు, పొందిన పెట్టుబడులు వంటి వాటిని కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం.

పే ప్యాకేజ్‌లు

ఐఐటీ క్యాంపస్‌లు ఆయా బ్రాంచ్‌ల వారీగా ముందుగానే పే ప్యాకేజ్‌లను నిర్ధారించి.. అందుకు అంగీకరించిన సంస్థలకే డ్రైవ్స్‌లో పాల్గొనే అవకాశం కల్పిస్తుంటాయి. ఐఐటీ బ్రాండ్ ఇమేజ్ తగ్గకుండా ఉండేందుకు సగటు వార్షిక వేతనం 15 లక్షలుగా పలు క్యాంపస్‌లు నిర్ధారిస్తున్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో అనిశ్చితి కారణంగా పలు కంపెనీలు సదరు నిర్ధారిత ప్యాకేజ్‌లు ఇచ్చేందుకు సిద్ధంగా లేవు. అందుకే అవి క్యాంపస్ డ్రైవ్స్‌కు రావడంలేదని.. ఈ ప్రభావం ఆఫర్లపై పడిందని చెబుతున్నారు.

పూర్వ విద్యార్థుల సహకారం

ఐఐటీ క్యాంపస్ డ్రైవ్స్‌లో అనిశ్చితి నెలకొనడంతో.. సదరు క్యాంపస్ ప్లేస్‌మెంట్ సెల్ వర్గాలు పూర్వ విద్యార్థుల సహకారం కోసం ప్రయత్నిస్తున్నాయి. ఇప్పటికే ఢిల్లీ, ముంబై, ఖరగ్‌పూర్, కాన్పూర్ ప్లేస్‌మెంట్ సెల్ వర్గాలు తమ అలూమ్నీని సంప్రదిస్తున్నాయి. వారు పని చేస్తున్న సంస్థలు, ఇతర కంపెనీలు..ఐఐటీల్లో క్యాంపస్ డ్రైవ్స్ నిర్వహించేలా చర్యలు చేపడుతున్నాయి. మరోవైపు ఇండస్ట్రీ వర్గాలతోనూ సంప్రదింపులు సాగిస్తున్నారు.

ఉన్నత విద్యవైపు

ఇటీవల కాలంలో ఉన్నత విద్యలో చేరే ఐఐటీయన్ల సంఖ్య పెరుగుతోందనే వాదన వినిపిస్తోంది. బీటెక్ విద్యార్థులు ఎంటెక్ వైపు, ఎంటెక్ విద్యార్థులు పీహెచ్‌డీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో.. క్యాంపస్ ఆఫర్లు అనుమతించే విద్యార్థుల సంఖ్య తగ్గుతోందంటున్నారు. అంతేకాకుండా పే ప్యాకేజ్‌లు భారీ స్థాయిలో ఉంటేనే కొలువులో చేరుతున్నారు. లేకుంటే ఉన్నత విద్యవైపు మొగ్గు చూపుతున్నారని చెబుతున్నారు.

నూతన నైపుణ్యాలు

ప్రస్తుతం నియామకాల్లో అనిశ్చితి నెలకొన్న పరిస్థితుల్లో.. ఇంజనీరింగ్ కోర్సుల విద్యార్థులు నూతన నైపుణ్యాల సాధన దిశగా అడుగులు వేయాలని నిపుణులు సూచిస్తున్నారు. లేటెస్ట్ టెక్నాలజీ, వాటి అప్లికేషన్స్, రూపకల్పన వంటి అంశాల్లో మరింత మెరుగైన సామర్థ్యం పొందేందుకు కృషి చేయాలంటున్నారు. ఉన్నత విద్య కోర్సుల్లో చేరిన వారు తమ కోర్, డొమైన్ అంశాల్లో లోతైన అవగాహన పొందేందుకు ప్రయత్నించాలని సలహా ఇస్తున్నారు. ఏఐ, ఐఓటీ, ఆటోమేషన్, రోబోటిక్స్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ అంశాలపై పట్టు సాధించాలని సూచిస్తున్నారు.

2025 బ్యాచ్‌కు పూర్వ పరిస్థితి!

మొత్తంగా ఈ ఏడాది క్యాంపస్ డ్రైవ్స్‌లో ఐఐటీలు కొంత ఇబ్బంది ఎదుర్కొన్నా.. 2025లో పట్టా అందుకునే వారికి మాత్రం ఢోకా ఉండదని ఆయా క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ వర్గాలు పేర్కొంటున్నాయి. అప్పటికి ఇండస్ట్రీ వర్గాలకు నియామకాలపై స్పష్టత లభిస్తుందని.. అంతర్జాతీయ పరిస్థితులు సైతం సాధారణ స్థితికి చేరుకుంటాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ముఖ్యాంశాలు

- 2023–24 బ్యాచ్‌లో భారీగా తగ్గిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్.
- దాదాపు ఎనిమిది వేల మందికి అందని ఆఫర్లు.
- అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో వేచి చూసే ధోరణిలో సంస్థలు.
- స్టార్టప్స్‌కు సైతం స్వాగతం అంటున్న ఐఐటీలు.
- చాట్ జీపీటీ, ఏఐ, జెన్ ఏఐలు కారణమనే అభిప్రాయాలు.

ఐఐటీల ప్లేస్‌మెంట్స్.. గత మూడేళ్ల గణాంకాలు

- 2022లో 17,900 మందికి గాను 14,490 మందికి ఆఫర్లు.
- 2023లో 20,000 మందిలో 15,839 మందికి ఆఫర్లు.
- 2024లో 21,500కు గాను 13,410 మందికి ఆఫర్లు.

క్లుప్తంగా...

రేపు టీఎస్ఐసెట్ ఫలితాలు

కేయూ క్యాంపస్: ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ఈ విద్యాసంవత్సరం 2024–2025లో ప్రవేశాలకు ఈనెల 5, 6 తేదీల్లో నిర్వహించిన టీఎస్ ఐసెట్ పరీక్ష ఫలితాలను హైదరాబాద్‌లో ఈనెల 14న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్.లింబాద్రి, కేయూ ఇన్‌చార్జ్ వీసీ వాకాటి కరుణ, రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డి పాల్గొంటారని టీఎస్ ఐసెట్ కన్వీనర్, కాకతీయ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రొఫెసర్ ఎస్.నర్సింహాచారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితాలను సంబంధిత టీఎస్ఐసెట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామన్నారు. తెలంగాణ, ఏపీలో 116 కేంద్రాల్లో నిర్వహించిన టీఎస్ ఐసెట్‌కు 77,942 మంది అభ్యర్థులు (90.47 శాతం) హాజరయ్యారని నర్సింహాచారి వెల్లడించారు.

జూలై 14న జెన్‌కో ఏఈ, కెమిస్ట్ పరీక్షలు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ విద్యుదుత్పత్తి సంస్థ (జెన్‌కో)లో అసిస్టెంట్ ఇంజనీర్లు, కెమిస్ట్ ఉద్యోగాల భర్తీకి జూలై 14న కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) నిర్వహించనున్నట్టు సంస్థ సీఎండీ ఎస్ఏఎం రిజ్వీ ప్రకటించారు. మూడు షిఫ్టుల్లో పరీక్షలు జరగనున్నాయి. అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను జూలై 3 నుంచి సంస్థ వెబ్‌సైట్ http:// www.tggenco.com నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని రిజ్వీ సూచించారు. జెన్‌కోలో ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్ విభాగాల్లో ఏఈ పోస్టులతో పాటు కెమిస్ట్ పోస్టుల భర్తీకి గతేడాది అక్టోబర్ 4న ప్రకటన జారీ అయింది. మార్చి 31న ఈ పరీక్షలు జరగాల్సి ఉండగా, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వాయిదా పడిన విషయం తెలిసిందే.

నేడు లాసెట్ ఫలితాలు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ లాసెట్ ఫలితాలు గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు విడుదల కానున్నాయి. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి, ఓయూ వీసీ దానకిశోర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని మండలి ఒక ప్రకటనలో తెలిపింది. ఈనెల 3న రాష్ట్రవ్యాప్తంగా లాసెట్ జరిగింది. 40,268 మంది ఈ పరీక్షకు హాజరయ్యారు.

ఎస్టీ అభ్యర్థులకు సివిల్స్ ఉచిత శిక్షణ



సాక్షి, హైదరాబాద్: సివిల్స్–2025 పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ ఇవ్వనున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ సంచాలకుడు ఇ.వి.నర్సింహారెడ్డి తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 13 నుంచి 30వ తేదీ మధ్య http:// studycircle. cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా లాగిన్ అయి దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ఆన్‌లైన్ పద్ధతిలో మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తామని స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు పరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా కోర్సులో ప్రవేశం కల్పించనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థి కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించొద్దని, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, నిర్దేశించిన కోటా ప్రకారం ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు 6281766534 ఫోన్ నంబర్‌లో లేదా ప్రభుత్వ పనిదినాల్లో రాజేంద్రనగర్‌లోని ఎస్టీ ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో సంప్రదించాలన్నారు.

ముగిసిన పీజీఈసెట్


సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని ఎంటెక్, ఎంఫార్మసీ, ఎం ఆర్క్ కోర్సుల్లో ప్రవేశానికి జేఎన్టీయూహెచ్ బుధవారం నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీజీ పీజీఈసెట్) ప్రశాంతంగా ముగిసినట్లు సెట్ కన్వీనర్ అరుణ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం సెషన్‌కు 195, సాయంత్రం సెషన్‌కు 314 మంది హాజరైనట్లు వెల్లడించారు.

ఇంకా సీఎం కేసీఆరే!

- స్కూలు పుస్తకాల్లో మారని సీఎం, మంత్రుల పేర్లు

జన్నారం టౌన్, దండేపల్లి: ప్రభుత్వం మారి ఆరునెలలు దాటినా పాఠ్యపుస్తకాల్లో తాజా సీఎం, మంత్రుల పేర్లు మార్చకుండా మాజీల పేర్లనే ప్రచురించి.. రాష్ట్రమంతటా పంపిణీ చేసిన విద్యాశాఖ నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2024–25 విద్యాసంవత్సరం ప్రారంభం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం ఆరంభించారు. ఈ పుస్తకాల్లోని ముందుమాటలో సీఎం, విద్యాశాఖ మంత్రి పేరు రేవంత్‌రెడ్డి అని ముద్రించాల్సి ఉండగా, '' ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, విద్యాశాఖ పూర్వపు మంత్రులు జగదీశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, ప్రస్తుత విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి, పూర్వపు, ప్రస్తుత సంచాలకులకు ధన్యవాదాలు'' అంటూ ముద్రించారు. ఎట్టకేలకు తప్పిదాన్ని గుర్తించిన విద్యాశాఖ అధికారులు హడావుడిగా వాట్సాప్ ద్వారా ఉపాధ్యాయులకు.. పుస్తకంలోని ముందుమాట పేజీని తొలగించి పంపిణీ చేయాలని సూచించారు.

ఆకాశంలో శాటిలైట్ల లెక్క తెలుసా?



ఇంటర్నెట్ నుంచి జీపీఎస్ దాకా.. వాతావరణ అంచనాల నుంచి భూమ్మీద వనరుల అన్వేషణ దాకా.. రోజువారీ జీవితం నుంచి శాస్త్ర పరిశోధనల దాకా అన్నింటికీ శాటిలైట్లే కీలకం. ఇందుకే చాలా దేశాలు ఏటేటా మరిన్ని శాటిలైట్లను అంతరిక్షంలోకి పంపుతూనే ఉన్నాయి. మరి మన భూమి చుట్టూ తిరుగుతున్న శాటిలైట్లు ఎన్ని?.. అవి ఎక్కడెక్కడ తిరుగుతున్నాయో ఓసారి తెలుసుకుందామా..

మూడు కక్ష్యల్లో..

ఐక్యరాజ్యసమితి ఆఫీస్ ఫర్ ఔటర్ స్పేస్ అఫైర్స్ గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది జూన్ 11వ తేదీ నాటికి భూమి చుట్టూ 11,870 శాటిలైట్లు తిరుగుతున్నాయి. అవి కూడా భూమి చుట్టూ మూడు కక్ష్యలలో తిరుగుతున్నాయి. అవి జియో స్టేషనరీ ఆర్బిట్ (జీఈఓ), మీడియం ఎర్త్ ఆర్బిట్ (ఎంఈఓ), లో ఎర్త్ ఆర్బిట్ (ఎల్ఈఓ). ఇందులో జీఈఓ కక్ష్యలోకి శాటిలైట్లను ప్రయోగించడానికి భారీ రాకెట్లు కావాలి. ఖర్చు చాలా ఎక్కువ. అందుకే అక్కడ శాటిలైట్లు బాగా తక్కువ.

జీఈఓ

భూమికి సుమారు 35,786 కిలోమీటర్ల ఎత్తులో ఉండే కక్ష్య ఇది. పక్కాగా భూమి భ్రమణ వేగానికి సరిపడే వేగంతో శాటిలైట్లు ప్రయాణించేందుకు అనువైన ప్రాంతమిది. అంటే జీఈఓలో తిరిగే శాటిలైట్లు ఎప్పుడూ భూమ్మీద ఒకే ప్రాంతంపైనే ఫోకస్ చేస్తూ స్థిరంగా ఉంటాయి. కమ్యూనికేషన్, వాతావరణ శాటిలైట్లను ఈ కక్ష్యలోనే ఉంచుతారు.

ఎంఈఓ

భూమికి పైన 2 వేల కిలోమీటర్ల నుంచి 30 వేల కిలోమీటర్ల మధ్య ఉండే ప్రాంతం ఇది. జీపీఎస్, గ్లోనాస్ వంటి నావిగేషన్ శాటిలైట్లు, రక్షణ రంగ శాటిలైట్లు వంటి వాటిని ఈ కక్ష్యల్లో తిరిగేలా చేస్తారు.

ఎల్ఈఓ

భూమికిపైన కేవలం 150 కిలోమీటర్ల నుంచి 450 కి.మీ. మధ్య ఉండే స్పేస్ ఇది. ఇంటర్నెట్, ఫోన్ సిగ్నల్ సంబంధిత శాటిలైట్లు ఈ కక్ష్యల్లో ఉంటాయి.

సాక్షి సెంట్రల్‌డెస్క్

స్టార్ లింక్ శాటిలైట్లతో..

ప్రస్తుతమున్న శాటిలైట్లలో అత్యధికం 'స్టార్ లింక్'శాటిలైట్ ఇంటర్నెట్ సంస్థకు చెందినవే. ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ సంస్థ ఆధ్వర్యంలోని స్టార్ లింక్ కోసం 6,050 శాటిలైట్లను ప్రయోగించింది. ఇవన్నీ కూడా గత ఐదేళ్లలో స్పేస్‌లోకి పంపినవే కావడం గమనార్హం. త్వరలోనే మరో 6వేల శాటిలైట్ల ప్రయోగానికి స్పేస్ ఎక్స్ సంస్థ ఏర్పాట్లు చేస్తోంది.

ప్రభుత్వ స్కూళ్లన్నీ ఇంగ్లిష్ మీడియంలోకి..

ప్రభుత్వం తీవ్రంగా ఆలోచన చేస్తోందన్న డిప్యూటీ సీఎం భట్టి

- దేశానికే మోడల్‌గా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు
- పదేళ్లయినా సీతారామతో చుక్క నీరు రాలేదు.. ఖమ్మంలో విద్య, నీటిపారుదల శాఖలపై భట్టి సమీక్ష
- హాజరైన మంత్రులు పొంగులేటి, తుమ్మల



ఖమ్మంలోని ఎన్నెస్పీ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యూనిఫామ్ నాణ్యతను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సాక్షి ప్రతినిధి, ఖమ్మం

ప్రభుత్వ పాఠశాలలను ఇంగ్లిష్ మీడియంలోకి మార్చాలని ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. విద్య కోసం ఎన్ని నిధులైనా కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు. దేశానికే మోడల్‌గా నిలిచేలా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం చేపట్టడమే కాకుండా అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించేందుకు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో నిధులు కేటాయించామని చెప్పారు. ఖమ్మంలోని ఎన్నెస్పీ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఆయన విద్యార్థులకు యూనిఫామ్ అందజేశారు. అనంతరం కలెక్టరేట్‌లో విద్య, నీటి పారుదలశాఖలపై మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి సమీక్ష నిర్వహించారు ఆ తర్వాత మీడియాతో భట్టి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన తొలిరోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందించడం రాష్ట్ర చరిత్రలోనే ఇది మొదటిసారన్నారు. ఏడాదిలోగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల ద్వారా అందిస్తున్న ఓవర్సీస్ స్కాలర్‌షిప్ సంఖ్య మరో వంద పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు భట్టి వెల్లడించారు.

రూ.8 వేల కోట్లు ఖర్చు పెట్టినా..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి పదేళ్లయినా.. రూ.8 వేల కోట్లు ఖర్చు పెట్టినా ఇప్పటివరకు చుక్క నీరు కూడా గత పాలకులు అందించలేకపోయారని భట్టి విమర్శించారు. సీతారామ ప్రాజెక్టులో గత ప్రభుత్వం ఎక్కడా రిజర్వాయర్ డిజైన్ చేయలేదని, కేవలం లిఫ్ట్ ఇరిగేషన్ మాత్రమే చేసిందని భట్టి పేర్కొన్నారు. ఈ మేరకు తమ ప్రభుత్వం నీటిని స్టోరేజ్ చేసేలా 10 టీఎంసీల కెపాసిటీతో రిజర్వాయర్ డిజైన్ చేయనున్నట్లు వెల్లడించారు. సమీక్షలో కలెక్టర్ వీపీ.గౌతమ్, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి పాల్గొన్నారు.

రండి..రండి.. వేంచేయండి



రాయపర్తి(వర్ధన్నపేట): వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తిరిగి ప్రారంభం అయిన నేపథ్యంలో మొదటిరోజు విద్యార్థులు, ఉపాధ్యాయులకు గ్రామస్తులు వినూత్నంగా స్వాగతం పలికారు. బ్యాండ్‌మేళం, పూలజల్లులతో 'రండి.. రండి.. వేంచేయండి'అంటూ ఆహ్వానం పలికారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో బుధవారం జరిగిన ఈ వినూత్న కార్యక్రమం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. వేసవి సెలవుల అనంతరం తొలిరోజు పాఠశాలకు వస్తున్న సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఊరి ప్రజలు రంగవల్లులు దిద్ది, డప్పుచప్పుళ్లతో.. పూలజల్లు కురిపిస్తూ ఆహ్వానించారు. మాజీ సర్పంచ్‌లు పెంచాల కుమారస్వామి, తూళ్ల కుమారస్వామి, రాయారపు కుమారస్వామి, కార్యదర్శి రామారావు, గ్రామ ప్రముఖులు ఎద్దు సత్యనారాయణ, నాంపెల్లి యాకయ్య, ఏరుకొండ వేణుగోపాల్, పిట్టల రాజు, ప్రేమ్‌ప్రసాద్, పోశాల సురేష్, గోపి, చంద్రమౌళి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు, టీచర్లలో ఉత్సాహాన్ని నింపేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు.

బడిబాటకు భారీ స్పందన



ఆసిఫాబాద్ మండలంలోని వాడిగూడలో విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న సీతక్క

సాక్షి, హైదరాబాద్: చదువు మానేసిన పిల్లలతో పాటు, వివిధవర్గాల విద్యార్థులను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన వస్తోంది. అమ్మ ఆదర్శ పాఠశాలతో పాటు, స్థానిక ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొంటున్నారు. ప్రభుత్వ స్కూళ్లలో ఉండే సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. ప్రైవేట్ మోజు నుంచి బయటపడేలా పిల్లల తల్లిదండ్రుల్లో మార్పు తెస్తున్నారు. 1 నుంచి 12 తరగతి వరకు ప్రభుత్వ స్కూళ్లలో చేరిన 21,19,439 మంది విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలను ప్రభుత్వమే పంపిణీ చేయ నుంది. అన్ని ప్రభుత్వ, జెడ్పీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ, మైనారిటీ సొసైటీ, కేజీబీవీ, అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లు, ట్రైబల్ వెల్ఫేర్ స్కూళ్లలో చదివే విద్యార్థులకు ఈ యూని ఫాం అందజేస్తారు. యూనిఫాం కుట్టే బాధ్యతలను ఈసారి ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అప్పగించింది. దీంతో దాదాపు 30 వేల మహిళా సంఘాలకు ఉపాధి లభించింది. పాఠశాలలు పునః ప్రారంభమైన బుధవారం రోజున 21,19,439 మంది విద్యార్థులకు ఒక జత యూనిఫాం అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ నెలాఖరులోగా రెండో జత కూడా పంపిణీ చేస్తారు. 6–12 తరగతుల విద్యార్థుల కోసం 1,11,97,976 నోట్‌బుక్స్‌కు ఇండెంట్ పెట్టగా, తొలిరోజున 11,65,995 విద్యార్థులకు ఈ నోట్‌బుక్స్ పంపిణీకి అందుబాటులో ఉంచారు. 2024–25 సంవత్సరానికి 25,80,291 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉంది. మొత్తం 1,50,17,812 పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తారు.

సీఎం రేవంత్‌ను కలిసిన ఉస్మానియా, కాకతీయ విద్యార్థి నాయకులు

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తానన్న సీఎం ప్రకటన పట్ల కృతజ్ఞతలు




సీఎం రేవంత్‌ను కలసిన ఉస్మానియా విద్యార్థి నాయకులు

సాక్షి, హైదరాబాద్: ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థి నాయకులు బుధవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తానని రేవంత్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జూబ్లీహిల్స్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ ప్రభుత్వ పాఠశాలల పునరుత్తేజానికి చర్యలు ప్రారంభమయ్యాయని ఈ సందర్భంగా విద్యార్థి నేతలు వెల్లడించారు. ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని, జూనియర్, డిగ్రీ కళాశాలలను కూడా బలోపేతం చేయాలని వారు సీఎం రేవంత్‌ను కోరారు. సీఎంను కలిసిన వారిలో టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్, నిరుద్యోగ జే ఏసీ చైర్మన్ కోటూరి మానవతారాయ్, విద్యార్థి నేతలు ఉన్నారు.

పైనొక రైలు.. కిందొక రైలు

పగిడిపల్లిలో రైల్ ఓవర్ రైల్ బ్రిడ్జి ● సికింద్రాబాద్-కాజీపేట మార్గంలో రూ.180 కోట్లతో నిర్మాణం

- క్రాసింగ్ కోసం రైళ్లు నిలపాల్సిన అవసరం లేకుండా ఏర్పాటు



సాక్షి, హైదరాబాద్: పైన రైలు.. కింద రైలు.. అలాంటి వంతెనలు మన దేశంలో తక్కువ. ఒక రైలు మార్గాన్ని మరో మార్గం క్రాస్ చేసే సందర్భాల్లో వీటి అవసరమున్నా.. ఆర్థిక భారం, ఇతర కారణాలతో నిర్మించడం లేదు. అయితే క్రాసింగ్ సమయంలో ఇతర రైళ్లను ఆపేయాల్సిన పరిస్థితి ఉండటాన్ని ఈ మధ్య సీరియస్‌గా తీసుకున్న రైల్వేశాఖ.. 'రైల్ ఓవర్ రైల్ బ్రిడ్జి'ల నిర్మాణంపై దృష్టి సారించింది. గత ఏడాది దక్షిణ మధ్య రైల్వే జోన్‌లోని విజయవాడ సెక్షన్ పరిధిలో గూడూరు–మనుబోలు మధ్య 2.2 కిలోమీటర్ల నిడివితో ఇలాంటి వంతెనను నిర్మించారు. తాజాగా సికింద్రాబాద్–కాజీపేట మార్గంలో పగిడిపల్లి స్టేషన్ సమీపంలో ఈ తరహా బ్రిడ్జి నిర్మించాలని నిర్ణయించారు. సికింద్రాబాద్ నుంచి నడికుడి మీదుగా గుంటూరు వైపు వెళ్లే రైళ్లు.. కాజీపేట మార్గాన్ని క్రాస్ చేసేచోట నిర్మించనున్నారు. వంతెన ఒక్కటే కాకుండా దానికి అనుసంధానంగా కొంత మేర అదనపు ట్రాక్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు. మొత్తంగా రూ.180 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు.

రెండు మూడు మార్గాల సమస్య తీరేలా..

ప్రస్తుతం సికింద్రాబాద్–కాజీపేట మధ్య, నడికుడి మీదుగా సికింద్రాబాద్–గుంటూరు మధ్య నిత్యం 450 వరకు రైళ్ల రాకపోకలు సాగిస్తున్నాయి. అందులో 150కిపైగా గూడ్స్ రైళ్లు ఉంటున్నాయి. సికింద్రాబాద్ నుంచి గుంటూరు వైపు వెళ్లే రైళ్లు పగిడిపల్లి స్టేషన్ దాటిన తర్వాత కాజీపేట మార్గాన్ని క్రాస్ చేసి మళ్లాల్సి ఉంటుంది. దీంతో ఏదైనా రైలు నడికుడి వైపు క్రాస్ చేయాలంటే.. సికింద్రాబాద్–కాజీపేట మార్గంలోని రైళ్లను ఎక్కడో ఓ స్టేషన్‌లో కాసేపు నిలిపేయాల్సి వస్తోంది. ఇక భవిష్యత్తులో సికింద్రాబాద్–గుంటూరు మార్గాన్ని రెండు లైన్లకు విస్తరించనున్నారు. ఆ మార్గంలో ప్రయాణికులు, గూడ్స్ రైళ్ల సంఖ్య పెరగనుంది. మరోవైపు విష్ణుపురం–మోటుమర్రి మధ్య 89కిలోమీటర్ల మేర సరుకు రవాణా రైలు మార్గం ఉంది. ఇది సికింద్రాబాద్–కాజీపేట, సికింద్రాబాద్–గుంటూరు లైన్లను అనుసంధానించే మార్గం కావటం విశేషం. ప్రస్తుతం సరుకు రవాణా రైళ్లకే పరిమితమైన ఈ మార్గంలో భవిష్యత్తులో ప్యాసింజర్ రైళ్లను తిప్పాలనే ప్రతిపాదన ఉంది. అప్పుడు పగిడిపల్లి వై జంక్షన్ వద్ద రైల్వే ట్రాఫిక్ బాగా పెరగనుంది. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని.. క్రాసింగ్ వద్ద రైళ్లు జామ్ కాకుండా రైల్ ఓవర్ రైల్ బ్రిడ్జి (ఆర్ఓఆర్‌బీ)కి ప్లాన్ చేశారు. అది పూర్తయితే రైళ్లు నిరీక్షించే ఇబ్బంది తప్పుతుంది. ప్రయాణ సమయం కొంత తగ్గుతుంది.

1,400 మీటర్ల ఎలివేటెడ్ మార్గం

ప్రస్తుతం ప్రతిపాదించిన రైల్ ఓవర్ రైలు బ్రిడ్జికి సంబంధించిన మార్గం మొత్తం ఐదున్నర కిలోమీటర్లు ఉంటుంది. ఇది సికింద్రాబాద్–కాజీపేట మార్గంలో బీబీనగర్ స్టేషన్ దాటిన తర్వాత.. పగిడిపల్లి స్టేషన్‌కు 600 మీటర్ల ముందు మొదలవుతుంది. ప్రస్తుత లైన్‌కు అదనంగా మరో లైన్ అక్కడ మొదలవుతుంది. అది పగిడిపల్లి స్టేషన్ దాటిన తర్వాత గుంటూరు వైపు మళ్లుతుంది. సికింద్రాబాద్–గుంటూరు లైన్‌లోని బొమ్మాయిపల్లి స్టేషన్ సమీపంలో ప్రధాన లైన్‌కు కలుస్తుంది. ఈ ఐదున్నర కిలోమీటర్ల లైన్‌లో 1,400 మీటర్ల మేర ఎలివేటెడ్ మార్గం ఉంటుంది. దీనికి ఇప్పటికే భూసేకరణ ప్రక్రియ మొదలైంది. భూసేకరణ ముగిసేలోపు వంతెన భాగాన్ని నిర్మించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

పేపర్-1 67% | పేపర్-2 34%

టెట్‌లో పెరిగిన ఉత్తీర్ణత | **కోడ్ వల్లే టెట్ ఫీజు తగ్గించలేదు**

ఫెయిల్ అయిన వారు మళ్లీ రాస్తే ఫ్రీ ● టెట్ ఉత్తీర్ణులకు డీఎస్సీ దరఖాస్తు ఉచితం
టెట్ ఫలితాల విడుదల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం విడుదల చేశారు. డీఎడ్ అర్హతతో నిర్వహించే పేపర్–1లో 57,725 మంది (67.13%), బీఈడీ అర్హతతో రాసే పేపర్–2లో 21,842 మంది (34.18%) అర్హత సాధించారు. 2023తో పోలిస్తే ఈ సంవత్సరం పేపర్–1లో 30.24 శాతం, పేపర్–2లో 18.88 శాతం ఉత్తీర్ణత పెరిగింది. మే 20వ తేదీ నుంచి జూన్ 2 వరకూ రాష్ట్రవ్యాప్తంగా టెట్ నిర్వహించారు. ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేపట్టేందుకు గత ఏడాది నుంచి సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో రెండేళ్లుగా టెట్ రాసేవారి సంఖ్య పెరుగుతోంది. టెట్ సర్టిఫికెట్ జీవితకాలం చెల్లుబాటు ఉండేలా సవరణ చేశారు.

ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాల్లో టెట్‌కు వెయిటేజ్ ఇస్తారు. ఈసారి ఇన్‌సర్వీస్ టీచర్లు కూడా ఈ పరీక్ష రాశారు. ప్రతీ పేపర్‌లోనూ దాదాపు 5 వేల మందికిపైగా హాజరయ్యారు. వాస్తవానికి 80 వేల మంది టీచర్లు టెట్ అర్హత పొందాల్సి ఉంది. కానీ 2010కి ముందు నియమించిన టీచర్లకు పదోన్నతుల్లో టెట్ నుంచి మినహాయింపు ఇవ్వడంతో టెట్ రాసే ఇన్ సర్వీస్ టీచర్ల సంఖ్య తగ్గింది. మొత్తం 7 భాషల్లో పరీక్ష నిర్వహించినా, తెలుగు మీడియం నుంచే ఎక్కువమంది హాజరయ్యారు.

మళ్లీ రాస్తే ఫీజు ఉండదు: రేవంత్‌రెడ్డి

టెట్ ఫీజు పెంపుపై పరీక్ష సమయంలో పెద్దఎత్తున విమర్శలొచ్చాయి. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పోటీ పరీక్షల ఫీజులు తగ్గిస్తామని చెప్పింది. కంప్యూటర్ బేస్డ్‌గా టెట్ నిర్వహించడంతో ఫీజు పెంచారు. దీనిపై సీఎం రేవంత్ స్పందించారు. ఎన్నికల కోడ్ అడ్డంకిగా ఉండటం వల్లే టెట్ ఫీజు తగ్గించలేకపోయామన్నారు. టెట్‌లో ఫెయిల్ అయిన వారికి మరోసారి రాసేప్పుడు ఫీజు నుంచి ఉపశమనం ఇస్తామన్నారు. 2024 టెట్ ఉత్తీర్ణులకు ఉపాధ్యాయ నియామక పరీక్ష (డీఎస్సీ)లో ఉచితంగా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఇస్తామని చెప్పారు.

విభాగం	పేపర్–1	పేపర్–2
మొత్తం దరఖాస్తులు	99,961	1,86,428
పరీక్ష రాసిన వారు	85,996	1,50,491
అర్హత పొందిన వారు	57,725	51,443
ఇన్ సర్వీస్ టీచర్లు	5,113	5,128

2011 నుంచి టెట్ అర్హత ఇలా.. (శాతాల్లో)

సంవత్సరం	పేపర్–1	పేపర్–2
2011	44.20	49.68
2012	44.43	47.02
2014	61.86	28.56
2016	54.45	25.04
2017	57.37	19.51
2022	32.68	49.64
2023	36.89	15.30
2024	67.12	34.18

మైనింగ్ విద్యార్థులకు సువర్ణావకాశం

సింగరేణి పోస్టులకు బీటెక్ చివరి సంవత్సరం వారూ అర్హులే

సింగరేణి (కొత్తగూడెం): సింగరేణి యాజమాన్యం ఉద్యోగాల భర్తీకి ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్లలో ఎంజీటీ (ట్రెయినీ మేనేజ్‌మెంట్ – ఎగ్జిక్యూటివ్) పోస్టులకు బీటెక్ మైనింగ్ చివరి సంవత్సరం చదువుతున్న వారు కూడా దరఖాస్తు చేసుకునే వీలు కల్పించినట్లు జీఎం పర్సనల్ బి.ఆర్.దీక్షితులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు అర్హులు గురువారం నుంచి ఈనెల 19వ తేదీ వరకు సింగరేణి వెబ్‌సైట్ (https://scclmines. com) ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని, ఇతర వివరాలకు నోటిఫికేషన్‌ను పరిశీలించాలని సూచించారు. ఇదిలా ఉండగా ఇదే నోటిఫికేషన్‌లో పేర్కొన్న పది కేడర్లకు సంబంధించి 272 పోస్టులకు గాను 15 వేల దరఖాస్తులు రాగా, స్క్రూటినీ అనంతరం పోస్టుల వారీగా పరీక్ష నిర్వహణ తేదీలను ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

ఒకే బిల్లు.. చెల్లింపులు రెండు!

- ట్రెజరీస్ అండ్ అకౌంట్స్‌లో మాయాజాలం
- ఎస్టీఓలకు తెలియకుండానే చెల్లింపులు
- ఐఎఫ్ఎంఎస్‌పై పోలీసులకు ఫిర్యాదు



రెండుసార్లు చేసిన చెల్లింపు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ఖజానాకు నిధుల కటకట ఉండగా, ప్రతీ పనికి ప్రభుత్వం ఒక వైపు ఆచితూచి ఖర్చు పెడుతుంటే.. మరోవైపు రాష్ట్ర ట్రెజరీ విభాగం మాత్రం ఒకే చెక్కుకు రెండేసి చొప్పున చెల్లింపులు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ట్రెజరీ అండ్ అకౌంట్స్ శాఖ ఒక ప్రైవేటు కంపెనీతో ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐఎఫ్ఎంఎస్) అమలు చేయిస్తోంది. దీనిపై ఐదేళ్లుగా ఉద్యోగులు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. తాజాగా యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ఎస్టీఓ పరిధిలో ఒకే మొత్తానికి సంబంధించి ఒక చెక్‌ను స్థానిక అధికారులు క్లియర్ చేయగా, అదే చెక్‌ను స్థానిక అధికారుల ప్రమేయం లేకుండానే ఆన్‌లైన్ పద్ధతిలో ఈ–కుబేర్ నుంచి చెల్లించేశారు. వివరాల్లోకి వెళితే వలిగొండ మార్కెట్ కమిటీ నుంచి గత నవంబర్ 22న వచ్చిన రూ.30,65,987 (టోకెన్ నంబర్ : 2438538332) మొత్తాన్ని ఖజానాలో సరిపోను నగదు లేని కారణంగా ఈ ఏడాది మార్చి 31న రిజెక్ట్ చేశారు. అదే మొత్తం కోసం తిరిగి ఈ ఏడాది ఏప్రిల్ 25న చెక్‌ను మళ్లీ సబ్మిట్ చేస్తే.. రామన్నపేట ఎస్టీఓ అనుమతితో మే 30న రూ.30,65,987 మొత్తాన్ని సంబంధిత అకౌంట్‌కు బదిలీ చేశారు. మళ్లీ అదే మొత్తానికి సంబంధించి మరో చెక్ (నం. 251940047) ఎస్టీఓ ప్రమేయం లేకుండానే మరో రూ.30,65,987 మొత్తాన్ని అదే అకౌంట్‌కు బదిలీ చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన రామన్నపేట సబ్‌ట్రెజరీ అధికారి (ఎస్టీఓ).. ఉన్నతాధికారులకు నివేదించి, ఆపై రామన్నపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ ఐడీ, పాస్‌వర్డ్‌లను వాడుకుని ఖాతాల నుంచి చెల్లింపులు చేస్తున్న అంశాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించాలని రాష్ట్ర ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ ఎంప్లాయీస్ గెజిటెడ్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

Published and Printed by V. Murali, on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 300/E, Timmapur Village&Mandal, Karimnagar Dist–505527, T.G., and Printed at Jagati Publications Limited Survey No 300/E, Timmapur Village&Mandal, Karimnagar Dist–505527 T.G.,
Editor: V. Murali(Responsible for selection of News under the PRB Act), Phone No. 0878 - 2223017, Fax No. 0878 – 2223019. RNI Regn No. TELTEL/2008/23800.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.